
# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





## వర్క్‌ఫ్రమ్ హోంపై కార్యాచరణ

- విధివిధానాలు రూపొందించాలన్న సీఎం
- మంత్రివర్గ సమావేశంలో కీలక చర్చ
- రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం

2



## రాయలసీమ.. ఇకపై రక్షణసీమ!





- భారీగా నెలకొంటున్న డిఫెన్స్ ప్రాజెక్టులు
- రూ.15,803 వేల కోట్లతో ఏఎంసీఏ
- పుట్టపర్తిలో ప్రాజెక్టుకు శంకుస్థాపన
- డిఫెన్స్, డ్రోన్‌రంగాల్లో మరో 12 ప్రాజెక్టులకూ భూమి పూజ
- నేడు రక్షణమంత్రితో భూమి పూజ చేయనున్న సీఎం చంద్రబాబు

3

### ఖనిజాలకు విలువ జోడింపుతో

## అదనపు ఆదాయం



- పన్ను ఎగవేతలను అరికట్టేందుకు ఏఐ టెక్నాలజీ టూల్స్
- 2026-27 ఏడాదికి రూ.1,27,506 కోట్ల ఆదాయ లక్ష్యం
- ఆదాయార్జన శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

2

## మాటిచ్చాడు.. నిలబెట్టుకున్నాడు!




- తలసేమియా చిన్నారుల కళ్లలో వెలుగు నింపిన మంత్రి లోకేష్
- ఆర్డీటీ చిన్నారుల చిరునవ్వుల వెనక లోకేష్ పట్టుదల
- బత్తలపల్లిలో ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి
- లోకేష్ చొరవతో ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతులు
- సేవలు కొనసాగేలా చూస్తానని యువగళం పాదయాత్రలో హామీ
- మంత్రి హోదాలో తొలిసారి వచ్చిన నేతకు ఘనస్వాగతం
- వ్యవస్థాపకుడు విన్సెంట్ సమాధి వద్ద నివాళి
- తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు చిర్నవ్వు పరామర్శ

4

### ప్రజల చెంతకు

## వేగంగా న్యాయసేవలు



- కొత్త కోర్టులు త్వరగా పనిచేసేలా చూడండి
- న్యాయ శాఖ సమీక్షలో మంత్రి ఎన్ఎండీ ఫరూక్

11

### సీఎం మార్గనిర్దేశంలో

## పొదుపు చర్యలకు శ్రీకారం



నా దేశం- నా బాధ్యతలో భాగస్వాములు కావాలి
ప్రజా ప్రతినిధులు, అధికారులు మోడల్‌గా నిలవాలి
ఇంధన పొదుపునకు తక్షణమే చర్యలు
అవసరమైన విభాగాల్లో వర్క్ ఫ్రం హోంపై సమాలోచన: మంత్రి కొలుసు పార్థసారథి

10

### సీబీఎన్ బ్రాండ్‌తో

## రాష్ట్రానికి పెట్టుబడులు



- ఓర్వకల్లుకు రూ.3600 కోట్లు తీసుకొచ్చాం
- అభివృద్ధి చూచలేక జోకర్ బైరెడ్డి ఆరోపణలు
- ఆయనపై పరువు నష్టం దావా: మంత్రి టీజీ భరత్

10



## ఆర్టీటీ.. మనందరి సంస్థ

- నా వంతు సాయం చేయగలగడం అదృష్టంగా భావిస్తున్నా
- ప్రాంతాలు, రాజకీయాలకు అతీతంగా మద్దతివ్వాలి
- ఆర్డీటీ సేవలు రాష్ట్రమంతా విస్తరించాలి
- బత్తలపల్లిలో ఆర్డీటీ ఆసుపత్రి సందర్శించి మీడియాతో లోకేష్
- అండగా ఉన్నందుకు లోకేష్‌కు మాంచో ఫెర్రర్ కృతజ్ఞతలు


- వివరాలు 5 లో..



## గోబెల్స్ ప్రచారంలో జగన్ సిద్ధహస్తుడు

- ఆక్వా రైతుల పేరుతో డ్రామాలు
- వైసీపీ పాలనలో ఆక్వా రంగం కుదేలైంది
- ఫీడ్ ధరలు పెరిగితే గంటల్లోనే స్పందించాం
- తయారీ కంపెనీలు పెంచబోమని చెప్పారు
- రెచ్చగొట్టే రాజకీయం చేయాలనుకున్నారు
- వారి ప్రయోజనాలకు భంగం కలిగిస్తే ఉక్కుపాదం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజం

- వివరాలు 12 లో..



# వర్క్‌ఫ్రమ్ హోంపై స్టడీ



- **కార్యాచరణ రూపొందించాలన్న సీఎం చంద్రబాబు**
- **మంత్రివర్గ సమావేశంలో కీలక చర్చ**
- **రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం**

అమరావతి (చైతన్యరథం): దేశాన్ని కాపాడేందుకు పొదుపు చర్యలు పాటిద్దామని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ పొదుపు పిలుపు చర్యలపై మంత్రివర్గం ప్రత్యేకంగా చర్చించింది. 'నా దేశం- నా బాధ్యత' పేరుతో పొదుపుపై ప్రచారం చేయాలని నిర్ణయించారు. గురువారం సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని.. ఇతర మార్గాలూ అన్వేషించాలన్నారు. జిల్లా పర్యటనల్లో ఖర్చులతోపాటు విదేశ పర్యటనలూ తగ్గించుకోవాలని సూచించారు. వర్చువల్ విధానానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిద్దామన్నారు. ప్రభుత్వ శాఖలన్నీ పొదుపు చర్యలపై దృష్టిసారించాలని.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీలను 24-26 మధ్య నడపాలని సీఎం ఆదేశించారు. వర్క్ ఫ్రైమ్ హోంపై స్టడీ చేసి కార్యాచరణ రూపొందించాలన్నారు. సౌరశక్తిని పెద్ద ఎత్తున అందిపుచ్చుకోవాలని సూచించారు. దేశం మనకెంతో ఇచ్చిందని.. దానికి కృతజ్ఞతలు చెప్పే సమయం వచ్చిందన్నారు. ప్రజలు బంగారం కొనుగోలు తగ్గించాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. పొదుపు చర్యలను దశలవారీగా చేపడదామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించగా.. సీఎం సానుకూలంగా స్పందించారు. ప్రతి నిర్ణయానికీ ప్రజలను సన్నద్ధం చేసిన తర్వాత ప్రకటన చేద్దామన్నారు.

### అగ్రిగోల్డ్ బాధితులకు 6 నెలల్లో న్యాయం చేయాలి

అగ్రిగోల్డ్ బాధితులకు 6 నెలల్లో న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధితులకు న్యాయం చేసేందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఏపీలోనే 11.5 లక్షలకు పైగా బాధితులు ఉన్నారని పేర్కొన్నారు. మరో 8 రాష్ట్రాల్లో సుమారు 20లక్షలమంది బాధితులున్నారని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వంలో సీఐడీ అధికారులు కూడా అగ్రిగోల్డ్ సొమ్ము తిన్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రూ.2లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 40కి పైగా అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.2లక్షల కోట్ల పెట్టుబడులుపెట్టే 25 ప్రాజెక్టులతోపాటు ఉద్యోగాల కల్పనపై కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్, బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. శుద్ధ ఇంధనరంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా క్యాబినెట్ చర్యలు తీసుకుంది. ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ ప్రణాళికకు ఆమోదం తెలిపింది. డేటా సెంటర్లు, ఆటోమొబైల్, సిమెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడుల ఆమోదంపై చర్చించింది. కర్నూలు విమానాశ్రయం పీపీపీ మోడల్లో అభివృద్ధి ప్రతిపాదన చర్చకు వచ్చింది. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపై క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఎంఎస్ఎంఈలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక ఏర్పాటుపై చర్చించింది. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది.

## ఖనిజాలకు విలువ జోడింపుతో

# అదనపు ఆదాయం



- **పన్ను ఎగవేతలను అరికట్టేందుకు ఏఐ టెక్నాలజీ టూల్స్**
- **2026-27 ఏడాదికి రూ.1,27,506 కోట్ల ఆదాయ లక్ష్యం**
- **ఆదాయార్జన శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**

అమరావతి(చైతన్యరథం): కేంద్రంనుంచి రావాల్సిన నిధులను రాబట్టే ప్రయత్నాలను ముమ్మరం చేయడంతోపాటు... రాష్ట్రానికి వచ్చే సొంత ఆదాయాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని... వీటిద్వారా మరింత ఆదాయం పెంచుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. గురువారం సచివాలయంలో ఆదాయార్జనశాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. శాఖల వారీగా ప్రభుత్వానికి సమకూరుతోన్న ఆదాయాలపై చర్చించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వివిధ శాఖల అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సొంత ఆదాయాలు 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,04,345 కోట్లుగా ఉంటే...2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,10,643 కోట్లుగా నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ నుంచి రూ. 33,679 కోట్లు, గనులు శాఖ నుంచి రూ.10,300 కోట్లు, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రూ.11,047కోట్ల మేర ఆదాయం వచ్చినట్టు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఓన్ రెవెన్యూలో 6 శాతం మేర వృద్ధి నమోదైనట్టు చెప్పారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,27,506 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని దానికి అనుగుణంగా పనిచేస్తున్నామని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గనులు, ఎక్సైజ్, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, రవాణా తదితర శాఖలు లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయి సద్వినియోగం కావాలి. పొరుగు రాష్ట్రాల ఆదాయాలను విశ్లేషించి మన రాష్ట్రంలోనూ సొంత ఆదాయం పెంపునకు కృషి చేయాలి. ప్రతీ ఆదాయార్జన శాఖ పూర్తిసామర్థ్యంతో పనిచేయాలి. ఆదాయాన్ని కోల్పోయే పరిస్థితి ఎక్కడా ఉండకూడదు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. పెట్టుబడులు వస్తున్నప్పుడు టాక్స్ రెవెన్యూ పెరగాలి. స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో లావాదేవీలు పెరుగుతున్నాయి. ఆదాయ లక్ష్యాలను చేరుకోవాలి. ఈవీ వాహనాల వినియోగం పెంచేలా చర్యలు చేపట్టాలి. సంప్రదాయ వాహనాల స్థానే ఈవీలను ప్రోత్సహించాలి. రిజిస్ట్రేషన్‌శాఖలో ఎక్కడా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆదాయం పెరిగే మార్గాలను అన్వేషించాలి. 22ఏ లాంటి భూ వివాదాలు పరిష్కారం అయితే రిజిస్ట్రేషన్ ఆదాయాలు పెరిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుత 2026-27 ఆర్థిక సంవత్సరంలో 42రోజుల్లో 38 శాతం మేర ఆదాయంలో గ్రోత్ ఉంది. ఇది శుభ పరిణామం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### గ్రోత్ సెంటర్లుగా జిల్లాలు...

"పెట్టుబడులన్నీ సాకారమైతే ఆదాయాలు పెరుగుతాయి. కేంద్ర సహకారంతోపాటు సొంత ఆదాయాలను పెంచుకునేలా సామర్థ్యాలను పెంచుకోవాలి. ప్రస్తుత పెట్టుబడులకు అనుగుణంగా జీవీఏ, ఆదాయాలు పెరగాలి. ప్రాజెక్టులు గ్రౌండ్ అవుతున్నాయి. మొత్తంగా 30 శాతం ఆదాయం వృద్ధి నమోదయ్యే అవకాశం ఉంది. వ్యవస్థల్లో వినూత్నమైన విధానాలను అమలు చేయటం ద్వారా ఆదాయాలను పెంచుకోవచ్చు. జిల్లా యూనిట్‌గా గ్రోత్ రేట్ లక్ష్యాలను సాధిస్తే రాష్ట్రవ్యాప్తంగా లక్ష్యాలను సులువుగా సాధించే అవకాశం ఉంటుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో లక్ష్యాలను మనం అంతా కలిసి సాధిద్దాం. పెట్టుబడులకు అనుగుణంగా జీఎస్టీ లక్ష్యాలను ఎలా చేరుకోగలమో విశ్లేషించాలి. లీకేజీలు అరికట్టటంలో ఏఐ టూల్స్ వినియోగించాలి. ఏఐ డ్రివెన్ జీఎస్టీ రిటర్న్ స్క్రూటినీ చేయాలి. పన్ను ఎగవేతలు లేకుండా పన్ను వసూళ్లు చేసేలా టెక్నాలజీ వినియోగించాలి. పన్ను చెల్లింపుదారులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించండి. వేధింపులు లేకుండా పన్ను వసూళ్లు జరగాలి. టెక్నాలజీ వినియోగం ద్వారా పన్ను ఎగవేతలు.. నిబంధనల ఉల్లంఘనలను నివారించాలి. ప్రతీ ప్రభుత్వశాఖ 360 డిగ్రీల్లో అంశాలను విశ్లేషించి ఆదాయ లక్ష్యాలను సాధించాలి. ఎక్సైజ్, గనులు, రవాణా శాఖలు ఏఐ టూల్స్ వినియోగించి ఎగవేతలను అరికట్టాలి. ఆదాయార్జన విషయంలో పూర్తి పారదర్శకంగా ఉండాల్సిందే. పొరుగు రాష్ట్రాల్లో వాహనాలు కొనుగోలు చేసి... ఇక్కడ రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు.. ఇక్కడే వాహనాలు కొనుగోలు చేసేలా మోటివేట్ చేయాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### అంతర్జాతీయ మార్కెట్‌కు ఎర్రచందనం ఉత్పత్తులు

"ఎర్ర చందనం అంతర్జాతీయ మార్కెట్లలో విక్రయించేలా వాల్యూ అడిషన్ చేసి ఉత్పత్తులను తయారు చేయండి. ప్రపంచంలోనే అరుదైన వనరు మనకు ఆదాయం తెచ్చిపెట్టాలి. ప్రొఫెషనల్ టాక్స్‌ను వసూలు చేసే విషయంలో చట్టసవరణ అంశాన్ని పరిశీలించాలి. ఇక్కడ పనులు చేసుకుంటూ పొరుగు రాష్ట్రాలకు ఆదాయం పోకుండా ఉండేలా చర్యలు చేపట్టాలి. యువతకు ఉపాధి, ఎంఎస్ఎంఈలు, ప్రొడెక్టు పర్ఫెక్షన్ వంటి అంశాలతో జీఎస్డీపీ, జీవీఏ సాధ్యం అవుతాయి. ఎకనమిక్ యాక్టివిటీ, జీవీఏ లక్ష్యాన్ని సాధించేలా ప్రతీశాఖ సామర్థ్యం పెంచుకోవాలి. ఖనిజాల వాల్యూ అడిషన్ జరిగితే మరింత ఆదాయం సమకూర్చుకోగలుగుతాం. రేర్ ఎర్త్ మినరల్స్ ద్వారా గనుల ఆదాయం బాగా పెరిగేలా చూడాలి. ఏశాఖలోనూ ఆదాయం తగ్గకుండా చర్యలు తీసుకోవాలి. 24 గంటల్లో వాహనాల రిజిస్ట్రేషన్ జరిగిపోవాలి. పురపాలకశాఖలో పన్నులు స్టాండర్డైజేషన్, రేషనలైజేషన్ కావాలి. పన్నుల్లో వ్యత్యాసాలను తగ్గిస్తే చెల్లించేందుకు ప్రజలు ముందుకు వస్తారు. జీఐఎస్, డ్రోన్ సర్వేలతో పాటు ఉపగ్రహ చిత్రాలను వినియోగించి అనుమతు లు, నిర్మాణాలు, అక్రమ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. ప్రతీ నెలా మున్సిపాల్టీలు, కార్పోరేషన్ల పరిధిలోని ఆస్తులను గుర్తించి పన్ను అసెస్‌మెంట్లను నిర్ధారించాలి. పంచాయితీరాజ్ శాఖలో అన్నీ ఆన్‌లైన్ వసూళ్లు జరుగుతున్నాయి. గ్రామాల్లో ఇంటింటికీ కుళాయి పథకాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయండి. ఏపీలోని వివిధ పంచాయితీలకు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు వచ్చాయి. ప్రస్తుతం ఉన్న స్వచ్ఛాంధ్ర నిధులను త్వరితగతిన ఖర్చు చేస్తే..మరిన్ని నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. అర్బన్, రూరల్ స్థానిక సంస్థల్లో నిధులు ఖర్చు చేసి స్వచ్ఛ భారత్ లక్ష్యాలను సాధించాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, రవాణా, ఎక్సైజ్, గనులు, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, అటవీ, పురపాలక శాఖల అధికారులు హాజరయ్యారు.




# రాయలసీమ.. ఇకపై రక్షణసీమ!

- భారీగా నెలకొంటున్న డిఫెన్స్ ప్రాజెక్టులు
- రూ.15,803 వేల కోట్లతో ఏఎంసీఏ
- పుట్టపర్తిలో ప్రాజెక్టుకు శంకుస్థాపన
- డిఫెన్స్, డ్రోన్‌రంగాల్లో మరో 12 ప్రాజెక్టులకూ భూమి పూజ
- నేడు రక్షణమంత్రితో భూమి పూజ చేయనున్న సీఎం చంద్రబాబు









అమరావతి (చైతన్య రథం): రాయలసీమ రతనాల సీమ...ఇది చరిత్ర. ఉద్యాన సీమ... ఇది వర్తమానం. రక్షణ సీమ... ఇది భవిష్యత్. ఇరిగేషన్, హార్టికల్చర్, స్పేస్, డ్రోన్, సోలార్, విండ్ ఎనర్జీవంటి రంగాల్లో దూసుకెళ్తున్న రాయలసీమ డెవలప్‌మెంట్ జర్నీలో మరో కీలకరంగం జత కానుంది. ఇకపై రాయలసీమ దేశరక్షణ రంగంలోనూ తన ముద్రను వేయబోతోంది. ప్రత్యేకతను చాటుకోనుంది. శుక్రవారం సత్యసాయి జిల్లాలో దేశం గర్వించే అత్యంత ప్రతిష్టాత్మకమైన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) డిఫెన్స్ ప్రాజెక్టును ఏరో నాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ- డీఆర్డీఏ సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేయనున్నాయి. పుట్టపర్తిలో జరగనున్న కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి సీఎం నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ నిర్వహించనున్నారు. కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టు సుమారు రూ.15,803 కోట్ల భారీ వ్యయంతో, 650 ఎకరాల్లో రూపుదిద్దుకోనుంది. ఇది భారతదేశపు మొట్టమొదటి ఫిఫ్త్ జనరేషన్ స్టెల్త్ మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్ట్. ఇందులో స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్ సూపర్ క్రూయిజ్ సామర్థ్యం, అత్యాధునిక ఏవియానిక్స్‌వంటి హంగులతో యుద్ధ విమానాలను అభివృద్ధి చేయనున్నారు. యుద్ధ విమానాలను పుట్టపర్తిలోనే అభివృద్ధి చేయడంతోపాటు... టెస్టింగ్ కూడా చేపట్టేలా ప్రాజెక్టును రూపొందించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. అలాగే, ఈ ప్రధాన ప్రాజెక్టుకు అనుబంధంగా వచ్చే ఇతర యూనిట్ల ద్వారా మరో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 400ఎకరాలు కేటాయించింది. వీటితోపాటు కర్నూలు జిల్లాలో నిర్మిస్తున్న 'డ్రోన్ సిటీ' ద్వారా భారతదేశంలోనే అత్యుత్తమ డ్రోన్ ఎకోసిస్టమ్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఆ మేరకు పెట్టుబడులు భారీఎత్తున రానున్నాయి. మొత్తంగా రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలో డిఫెన్స్, డ్రోన్‌రంగాల్లో పెద్దఎత్తున పెట్టుడులు వచ్చేందుకు ప్రభుత్వం గ్రౌండ్ ప్రిపేర్ చేస్తోంది. దీంట్లో భాగంగా డ్రోన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. ఏఎంసీఏ ప్రాజెక్టుతోపాటే డిఫెన్స్ రంగానికి చెందిన 4 ప్రాజెక్టులు, 8 డ్రోన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన జరగనుంది. ఈ 12 ప్రాజెక్టుల ద్వారా రూ.4145 కోట్ల పెట్టుబడులు, 6071 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. వీటిల్లో మడకశిరలో రెండు ప్రాజెక్టులు, దొనకొండ, నెల్లూరుల్లో ఒక్కో ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. మిగిలిన 8 డ్రోన్ ప్రాజెక్టులు కర్నూలు జిల్లా డ్రోన్ సిటీలో నిర్మాణాలు చేపట్టనున్నాయి.

### సీఎం చంద్రబాబు పర్యటన షెడ్యూల్...

ముఖ్యమంత్రి పర్యటన ఉదయం 8:15 గంటలకు క్యాంప్ కార్యాలయంనుంచి బయలుదేరి 9:45 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడనుంచి రోడ్డు మార్గం ద్వారా ఉదయం 10:15 గంటలకు పుట్టపర్తి ఎయిర్‌పోర్ట్ వెనుక ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమ వేదికకు చేరుకుంటారు. ఉదయం 10:15 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలోని ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ -ఫ్లైట్ టెస్ట్ సెంటర్ శంకుస్థాపనతో పాటు, ఇతర రక్షణ, డ్రోన్ రంగ పరిశ్రమల భూమి పూజ కార్యక్రమాల్లో రక్షణమంత్రి రాజ్ నాథ్‌సింగ్‌తో కలిసి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2:20 గంటలకు తిరిగి అమరావతిలోని తన నివాసానికి చేరుకుంటారు.

### మరో 12 ప్రాజెక్టులకు శంకుస్థాపన...

| | | |
|---|---|---|
| ◆ కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ | - రూ.1430 కోట్ల పెట్టుబడి. | - 565మందికి ఉపాధి |
| ◆ భారత్ డైనమిక్స్ లిమిటెడ్. | - రూ.489 కోట్ల పెట్టుబడి. | - 500మందికి ఉపాధి |
| ◆ హెచ్ఎఫ్‌సీఎల్. | - రూ.1040 కోట్ల పెట్టుబడి. | - 870మందికి ఉపాధి |
| ◆ ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్. | - రూ.500 కోట్ల పెట్టుబడి. | - 2050మందికి ఉపాధి |
| ◆ అల్గోబాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్. | - రూ.34 కోట్ల పెట్టుబడి. | - 52మందికి ఉపాధి |
| ◆ డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్. | - రూ.255 కోట్ల పెట్టుబడి. | - 850మందికి ఉపాధి |
| ◆ డ్రోన్ ల్యాబ్ టెక్నాలజీస్. | - రూ.5 కోట్ల పెట్టుబడి. | - 14మందికి ఉపాధి |
| ◆ హెచ్ సి రోబోటిక్స్. | - రూ.100 కోట్ల పెట్టుబడి. | - 500మందికి ఉపాధి |
| ◆ సెన్స్ ఇమేజ్ టెక్నాలజీస్. | - రూ.68 కోట్ల పెట్టుబడి. | - 45మందికి ఉపాధి |
| ◆ ఎయిర్ పేస్ ఇండస్ట్రీస్. | - రూ.100 కోట్ల పెట్టుబడి. | - 150మందికి ఉపాధి |
| ◆ జేడీకే ఫ్లై డ్రోన్ వరల్డ్. | - రూ.114 కోట్ల పెట్టుబడి. | - 350మందికి ఉపాధి |
| ◆ లాట్రిక్ ఎయిరో స్పేస్. | - రూ.10 కోట్ల పెట్టుబడి. | - 125మందికి ఉపాధి |



# మాటిచ్చాడు.. నిలబెట్టుకున్నాడు!



- తలసేమియా చిన్నారుల కళ్లలో వెలుగు నింపిన మంత్రి లోకేష్
- ఆర్డీటీ చిన్నారుల చిరునవ్వుల వెనక లోకేష్ పట్టుదల
- బత్తలపల్లిలో ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి
- లోకేష్ చొరవతో ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ అనుమతులు
- సేవలు కొనసాగేలా చూస్తానని యువగళం పాదయాత్రలో హామీ
- మంత్రి హోదాలో తొలిసారి వచ్చిన నేతకు ఘనస్వాగతం
- వ్యవస్థాపకుడు విన్సెంట్ సమాధి వద్ద నివాళి
- తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు చిర్నవ్వు పరామర్శ



బత్తలపల్లి (చైతన్య రథం): శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలోని ఆర్డీటీ(రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్) ఆసుపత్రిని గురువారం సాయంత్రం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. అనంతపురం కేంద్రంగా సేవలందిస్తున్న ఆర్డీటీకి 2021లో ఎఫ్ సీఆర్‌ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యువల్‌ను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో విదేశీ నిధులు ఆగిపోవడంతో సేవా కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడింది. ప్రజల జీవితాల్లో భాగమైన ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా అందేలా చూస్తానని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం రాగానే మంత్రి లోకేష్ ఆర్డీటీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి లోకేష్ చొరవతో కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్ సీఆర్‌ఏ అనుమతులు మంజూరుచేసింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మంత్రి హోదాలో తొలిసారి ఆర్డీటీకి వచ్చిన నారా లోకేష్ కు ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, ఆర్డీటీ హాస్పిటల్ హెడ్ ఆఫ్ డిపార్ట్ మెంట్ డాక్టర్ పి.లలితా దేవి, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక స్థానిక ప్రజానీకం ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆర్డీటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ సమాధిని సందర్శించిన మంత్రి లోకేష్.. ఆయన సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. మాంచో ఫెర్రర్ మాతృమూర్తి అన్నే ఫెర్రర్, సోదరి యమున, సోదరి భర్త సంజీవ్ తో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ఈ సందర్భంగా మాంచో ఫెర్రర్ మంత్రి లోకేష్ కు వివరించారు. అనంతరం ఆసుపత్రిలోని చిన్న పిల్లల వార్డులోకి వెళ్లిన మంత్రి లోకేష్.. అక్కడ తలసేమియాతో బాధపడుతూ చికిత్స పొందుతున్న పలువురు చిన్నారులను పరామర్శించారు. సింధూరా, గురు లోకేష్, పార్ధసారథి, చైత్రశ్రీ, విక్రమాదిత్యా రెడ్డితో లోకేష్ సరదాగా సంభాషించారు. బాగా చదవాలని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలంటూ వారిలో ఉత్సాహం నింపారు. చిన్నారుల తల్లిదండ్రులను పలకరించారు. ఆర్డీటీ గురించి ఎలా తెలుసుకున్నారని వారిని ప్రశ్నించారు. చిన్నారులకు అందుతున్న చికిత్స వివరాలను ఈ సందర్భంగా వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో కలిసి ఫోటోలు దిగారు. కార్యక్రమంలో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, ఆర్డీటీ హాస్పిటల్ హెడ్ ఆఫ్ డిపార్ట్ మెంట్ డాక్టర్ పి.లలితా దేవితో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, ఎంఎస్ రాజు, కాలవ శ్రీనివాసులు, బండారు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.


















# ఆర్డీటీ.. మనందరి సంస్థ

- నా వంతు సాయం చేయగలగడం అదృష్టంగా భావిస్తున్నా
- ప్రాంతాలు, రాజకీయాలకు అతీతంగా మద్దతివ్వాలి
- ఆర్డీటీ సేవలు రాష్టమంతా విస్తరించాలి
- బత్తలపల్లిలో ఆర్డీటీ ఆసుపత్రి సందర్శించి మీడియాతో లోకేష్
- అండగా ఉన్నందుకు లోకేష్‌కు మాంచో ఫెర్రర్ కృతజ్ఞతలు

బత్తలపల్లి (చైతన్య రథం): ఆర్డీటీ సంస్థకు నా వంతు సహాయం చేయగలగడం అదృష్టంగా భావిస్తున్నా. ఆర్డీటీ మనందరి సంస్థ. ప్రాంతాలు, రాజకీయాలకు అతీతంగా ఆర్డీటీకి ప్రజలందరూ మద్దతుగా నిలవాలి. ఆర్డీటీ సేవలు ఆంధ్ర రాష్టం మొత్తం విస్తరించాలని, తాము అండగా నిలబడతామని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలో ఆర్డీటీ (రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) ఆసుపత్రి సందర్శన అనంతరం అక్కడ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. 'నా పాదయాత్రకు ముందు ఆర్డీటీ గురించి విన్నాను. కానీ పాదయాత్రలో ఆర్డీటీ చేస్తున్న అద్భుతమైన కార్యక్రమాలు కళ్లారా చూశా. ఇంట్లో వికలాంగులుగా పిల్లలు పుట్టినప్పుడు కొంతమంది తల్లిదండ్రులు.. బాధ, ఆవేదనతో వారిని వదిలేస్తారు. అలాంటి పిల్లలను సొంత బిడ్డలకంటే అద్భుతంగా చూసుకునే ఒక ఆర్డీటీ పాఠశాలకు వెళ్లా. అక్కడున్న ఉపాధ్యాయులు వారిని ప్రేమతో చూస్తున్నారు. అనంతపురంలో యువగళం పాదయాత్ర సమయంలో మొదటిసారి మాంచో ఫెర్రర్‌ను కలిశాను. ఆర్డీటీ ఒక సంస్థ మాత్రమే కాదు.. అదో మూవ్‌మెంట్. ఆర్డీటీని ఇక్కడ స్థాపించి 57 ఏళ్లు పూర్తయ్యాయి. ఓవైపు పాఠశాలలు, ఆసుపత్రులు, క్రీడలు, నిరుపేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణంవంటి అద్భుతమైన సేవా కార్యక్రమాలు ఆ కుటుంబ చేస్తోంది. నన్నే కదిలించారు. పాదయాత్ర ఇతర జిల్లాలకు వెళ్లినా నా స్పీచ్‌లో అనేకసార్లు ఆర్డీటీ సంస్థ గురించి మాట్లాడటం జరిగింది" అని మంత్రి లోకేష్ గుర్తు చేసుకున్నారు.



## ఆర్డీటీకి అండగా నిలబడతాం

"నేను బలంగా నమ్మేది సమాజానికి అద్భుతమైన సేవ చేస్తున్న ఏ వ్యక్తికైనా సమాజం, ప్రభుత్వం అండగా నిలబడాల్సిన బాధ్యత ఉంది. గతంలో ఆర్డీటీ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంది. ప్రత్యేకంగా మాంచోతో నేను పర్సనల్‌గా ఫాలోఅప్ చేసుకుని కొన్ని అపోహలుంటే వాటిని తొలగించి, వారికి రావాల్సిన లైసెన్స్ ఎన్డీయే ప్రభుత్వం అందించడం జరిగింది. ఆర్డీటీ అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తోంది కాబట్టే మేం పట్టుదలతో చేశాం. వెనుకబడిన జిల్లాను దత్తత తీసుకుని, ఇక్కడ ప్రజలను ప్రేమతో సొంత కుటుంబ సభ్యుల్లా చూస్తున్నారు. అందుకే ఈ వ్యవస్థకు అండగా నిలబడ్డాం. మున్ముందు కూడా నిలబడతాం. ఈ రోజు మాంచో మాతృమూర్తిని కూడా కలవడం జరిగింది. మొదటిసారి మాంచోను కలిసినప్పుడు ఆయన మాట్లాడే తెలుగును చూసి నేనే ఆశ్చర్యపోయా. తాను పుట్టిపెరిగింది ఇక్కడేనని చెప్పారు. 13 ఏళ్ల వయసు వచ్చే వరకు తనకు ఇంగ్లీష్ తెలియదని చెప్పారు.

## ఆర్డీటీకి సహాయం చేయగలగడం నా అదృష్టం

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు నేరుగా తెలుసుకునేందుకే నేను పాదయాత్ర చేశా. ఇలాంటి అద్భుతమైన సంస్థలను నేరుగా కలవాలి. వారు చేస్తున్న పవిత్రమైన కార్యక్రమాలు మేం తెలుసుకోవాలి. జీవితాంతం ఇలాంటి అద్భుతమైన సంస్థలకు అండగా నిలబడాలనే లక్ష్యంతో ఆనాడు పాదయాత్ర ప్రారంభించాం. ఆర్డీటీ సంస్థకు నా వంతు 0.001 శాతం సహాయం చేయగలగడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఒక భారతీయుడిగా, తెలుగువాడిగా, ఆంధ్రుడిగా ఆర్డీటీ అనేది మనందరి సంస్థ. ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ సంస్థకు ప్రజలందరూ, సమాజం మొత్తం మద్దతుగా నిలవాలని నేను పిలుపునిస్తున్నా. నేనిప్పుడే పీడియాట్రిక్ వార్డుకు వెళ్లా. ఒక తండ్రి వారి పాపను చూపించారు. పాప ఈ ఆసుపత్రిలోనే జన్మించిందని, హార్ట్ ప్రాబ్లమ్ ఉందంటే వేరే ఆసుపత్రిలో రూ.3 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారని, ఆర్డీటీ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేశారని వివరించారు. అదీ ఆర్డీటీ చేసిన సేవ అని ఆయన చెప్పారు. అది విన్న తర్వాత నాపై బాధ్యత మరింత పెరిగింది. మేం మరింత సేవ చేయాలి. నావంతు నేను సహాయం చేయాలనే ఆలోచనతో మీ ముందు నిలబడ్డా" అని స్పష్టం చేశారు.



## ఆర్డీటీ సేవలు ఆంధ్ర మొత్తం విస్తరించాలి

"మాంచోకి ధన్యవాదాలు. కష్టకాలంలో కూడా ఓర్పు, సహనంతో ప్రజలకు ఎప్పుడూ సేవ అందిస్తూ వచ్చారు. ముఖ్యమంత్రి కూడా ఇది నా బాధ్యత అన్నారు. అనంతపురం, ఆంధ్ర ప్రజలే కాదు.. తెలుగుజాతి మొత్తం ఆర్డీటీకి అండగా నిలబడాలి. కేవలం రాయలసీమలోనే కాదు.. మీ సేవలు ఆంధ్ర రాష్ట్రానికి చాలా అవసరం.. ఇంకా సేవలు అందించండి.. మీకు మేం అండగా నిలబడతాం అని మాంచోని కోరుతున్నా. భారతదేశం మొత్తం ఆర్డీటీకి అండగా నిలబడుతుంది" అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### ఆర్డీటీకి అండగా నిలబడినందుకు కృతజ్ఞతలు: మాంచో ఫెర్రర్

ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ మాట్లాడుతూ.. "మొట్టమొదట లోకేష్‌కు నా అభినందనలు. మొదటిసారి ఆర్డీటీ ఆసుపత్రికి వచ్చారు. లోకేష్‌ని చూసి ఇక్కడున్న పేషంట్స్, సిబ్బంది చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఏడాదిపాటు ఎన్నో కష్టాల్లో ఉన్నప్పుడు లోకేష్ చాలా సహకరించారు. మొదట కలిసినప్పటి నుంచి ఆర్డీటీకి ఎంతో సహకరించారు. లోకేష్‌కి, మీ అందరికీ నా కృతజ్ఞతలు" అన్నారు.







# కేడర్‌ను గుండెల్లో పెట్టుకోవాల్సింది ఎమ్మెల్యేనే!

- వాళ్లు లేకపోతే మనంలేము, మన పదవులు కూడా లేవు!
- కూటమి మధ్య చిచ్చుపెట్టేందుకు గొడ్డలి పార్టీ కుట్రలు
- 11సీట్లకు పరిమితం చేసినా వైసీపీ బుద్ధి మారలేదు
- పనిచేసిన కార్యకర్తలను శాస్త్రీయంగా గుర్తిస్తాం, పదవులిస్తాం
- అనంతపురం కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్



అనంతపురం (చైతన్య రథం): "అనంతపురం ఎమ్మెల్యేకి ఒకటి చెబుతున్నా. కార్యకర్తలు ఐదేళ్లు ఎన్నో కష్టాలు పడ్డారు. పాదయాత్రలో నాకు అండగా నిలబడింది ప్రాణసమానమైన కార్యకర్తలే. వారందరినీ గుండెల్లో పెట్టుకుని కాపాడాల్సిన బాధ్యత మీపై ఉంది" అని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ అన్నారు. అనంతపురంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... "కార్యకర్తలు లేకపోతే మీరు, నేను లేము. పదవుల్లో ఎవరూ శాశ్వతం కాదు. పనితీరు సరిగా లేకపోతే చంద్రబాబు పీకి పడేస్తారు. క్షేత్రస్థాయి ఫీడ్‌బ్యాక్ తీసుకుని కరెక్టు చేసుకుని ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే చాలావరకు కార్పొరేషన్ ఛైర్మన్ పదవులిచ్చాం. ఇంకా ఇవ్వాల్సినవి ఉన్నాయి. పద్ధతి ప్రకారం న్యాయం చేస్తూ ముందుకెళ్తున్నాం. మనమధ్య సోషల్ మీడియాలో చిచ్చుపెట్టేందుకు గొడ్డలి పార్టీ ఫేక్ వాళ్లు ప్రయత్నిస్తారు. పార్టీ కేడర్ అప్రమత్తంగా ఉండాలి. కడపలో హిందూ, ముస్లింల మధ్య చిచ్చుపెట్టేందుకు వైసీపీ సైకోలు కుట్రపన్నారు. వారి చరిత్ర తెలుసుకనుకనే ఎవరూ స్పందించలేదు. సొంత బాబాయిని లేపేసి నారాసుర రక్తచరిత్ర అని సాక్షిలో రాశారు. దానివల్ల మనం తీవ్రంగా నష్టపోయాం. ట్రైనింగ్‌కు వచ్చినపుడు మీలో చాలామందిని నేను కలిశాను. కాఫీ కబుర్లలో క్షేత్రస్థాయి సమస్యలు తెలుసుకుని సరిచేసుకుంటూ వెళ్తున్నా. ఇంకా సమస్యలున్నాయి. సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకెళ్తున్నాం" అన్నారు.

## కార్యకర్తల కష్టంవల్లే మనకు అధికారం

"మేం మంత్రిపదవుల్లో కూర్చోవడం వెనుక కార్యకర్తల కష్టం, త్యాగం ఉన్నాయి. 2019-24 నడుమ వేలాదిమంది కార్యకర్తలపై కేసులు పెట్టారు, ఇబ్బంది పెట్టారు. ఏకంగా చంద్రబాబు ఇంటి గేటుకు తాళ్లుకట్టారు. ఎంత వేధింపులకు గురిచేసినా ఎత్తిన పసుపుజెండా దించకుండా పోరాడింది కార్యకర్తలే. పౌరుషాలగడ్డ అనంతపురం జిల్లా. ఈరోజు ధర్మవరంలో ఆర్‌డిటి ఆసుపత్రికి వెళ్లా. అక్కడ పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. వాళ్లను చూశాక మళ్లీ పాదయాత్ర రోజులు గుర్తుకు వచ్చాయి. మీలో చాలామంది నాతో పాదయాత్ర చేశారు. ఆనాడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మీతో చర్చించా. అధికారంతో సంబంధం లేకుండా మీరు మా కుటుంబంపై ఎప్పుడూ ప్రేమ, అభిమానం చూపుతానే ఉన్నారు. ఎన్టీఆర్‌ను మూడుసార్లు గెలిపించింది, మా మామ హరికృష్ణను శాసనసభకు పంపింది, మరో మామ బాలయ్యను మూడుసార్లు శాసనసభకు పంపిన గడ్డ అనంతపురం. అందుకే ఎంతచేసిన మీ రుణం తీరదు. మీకోసం అహర్నిశలు కష్టపడతా. అనంతపురం జిల్లాను నెం.1 చేసే బాధ్యత తీసుకుంటా. అనంతపురం ప్రజలు కష్టాన్ని నమ్ముకునేవారు, చంద్రబాబు హార్టికల్చర్ కు మారమంటే వెంటనే మారారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే నేను బాధ్యత తీసుకుంటా" అని స్పష్టం చేశారు.

## సామాన్యులను సైతం పొలిట్ బ్యూరోకి తెచ్చాం

"మొన్న జరిగిన మహానాడులో ఆరు శాసనాలు తీసుకున్నా. అందులో నా హృదయానికి దగ్గరైంది కార్యకర్తే అధినేత. వైకాపా మూకలు బెదిరిస్తున్నా మీసాలు మెలిపెట్టి నామినేషన్ వేసిన అంజిరెడ్డి తాత, జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు విడిచిన తోట చంద్రయ్య ధైర్యం మనందరికీ ఆదర్శం నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టే కార్యకర్తలే మన బలం. గతపాలనలో ఎంతోమంది కార్యకర్తలను చంపారు, అంతకుముందు పరిటాల రవిని కూడా హతమార్చారు. ఎన్నికష్టాలు ఎదురైనా మీరు పార్టీకి అండగా నిలబడ్డారు. అందుకే టిడిపిలో కార్యకర్తే అధినేత. కష్టపడి కేడర్ ను గుర్తించేందుకే టెక్నాలజీతో అనుసంధానం చేస్తున్నాం. సామాన్య కార్యకర్తను పొలిట్ బ్యూరోకి తీసుకెళ్లిన ఘనత తెలుగుదేశం పార్టీది. మండల పార్టీ అధ్యక్షురాలు, క్లస్టర్ ఇన్ చార్జిని పొలిట్ బ్యూరో సభ్యులను చేశాం. ఇంకా చేయాల్సింది చాలా ఉంది" అని పేర్కొన్నారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం రాజీలేని పోరాటం

"తెలుగుదేశం పార్టీ కోటిమంది సభ్యులు గల అతిపెద్ద కుటుంబం. ఇంత పెద్ద ఫ్యామిలీలో సమస్యలు ఉంటాయి. పార్టీలో సంస్కరణలు తేవడానికి నాకు రెండు సంవత్సరాలు పట్టింది. నమ్మిన సిద్ధాంతం కోసం నేను రాజీలేని పోరాటం చేస్తా. మనపార్టీలో కోవిడ్ కన్నా ప్రమాదకరమైన జబ్బుపేరు అలక. కోపమొస్తే మనం వేరే నాయకుడుకి జైకొట్టం, అలిగి ఇంట్లో పడికుంటాం. దానివల్ల పార్టీ నష్టపోతుంది. అనుకున్నది సాధించుకోవడానికి ఒకటికి పదిసార్లు నాయకుల వద్దకు వెళ్లాలి. అలిగి ఇంటిలో పడుకోవద్దు. భారతదేశ చరిత్రలో ప్రమాదబీమా కింద రూ.5లక్షలు ఇచ్చే పార్టీ తెలుగుదేశం మాత్రమే. సామాన్య కార్యకర్తను పొలిట్ బ్యూరో చేసే ఘనత మనదే. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకే మై టిడిపి యాప్ తెచ్చాం. అందులో జల్లెడబట్టి ప్రతిభ కనబర్చిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం" అని ప్రకటించారు.

## గొడ్డలిపార్టీకి ఇంకా బుద్ధిరాలేదు

వైసీపీ వాళ్లకు తెలిసింది గొడ్డలి, రప్పారప్పా. ప్రజలను గాలికొదిలేసి గొడ్డలి పట్టుకోవడం వల్లే ప్రతిపక్ష హోదా కూడా రాకుండా పోయింది. వాళ్లకు ఎండ్ కార్డు వేసేది పసుపు సైన్యమే. ఇప్పటికీ వాళ్లు బూతులు తిడుతూనే ఉన్నారు, వారికి ఇంకా బుద్ధిరాలేదు. ఆ 11 కూడా వద్దనుకుంటున్నట్లుగా ఉన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారు. పాదయాత్ర సమయంలో రెడ్ బుక్ పట్టుకుని ఊరూరా తిరగా. చట్టాలు ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదు. డౌట్ కార్యకర్తకు అవసరం లేదు. అధికారం ఉంది కదా అని అహంకారం వద్దు, దానివల్లే గొడ్డలిపార్టీకి 151 సీట్లు 11 అయ్యాయి. ప్రజలు ప్రతి అడుగు గమనిస్తూనే ఉంటారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అనునిత్యం ప్రజలమధ్య ఉండాలి, సమస్యలు ఉంటే నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవాలి. కార్యకర్తలు,

- (మిగతా వివరాలు 7లో)








# పొదుపు మంత్రం..
# తక్షణ అవసరం


ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్

పశ్చిమాసియాలో రగులుతున్న సంఘర్షణ జ్వాలలు కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కావడం లేదు.వాటి వేడి ప్రపంచ చమురు మార్కెట్లను కుదిపేస్తోంది.ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలు, హూతీల దాడులు, పర్షియన్ గల్ఫ్‌లో పెరుగుతున్న అస్థిరత.. ఇవన్నీ కలిసి ముడి చమురు సరఫరాపై తీవ్ర నీడలు పరుస్తున్నాయి. చమురు దిగుమతుల్లో 85 శాతానికి పైగా విదేశాలపై ఆధారపడే భారత్‌కు ఈ సంక్షోభం సూటిగా తాకుతుంది.అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ధర పెరిగిన ప్రతిసారీ మన దేశ ఆర్థిక వ్యవస్థపై భారం పెరుగుతుంది, సామాన్య ప్రజల జేబులు నిండుకుంటాయి. ఈ సవాలును గుర్తించిన ప్రధాని నరేంద్ర మోదీ పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని దేశవ్యాప్తంగా పిలుపునిచ్చారు. ఆ పిలుపు కేవలం ప్రజలకు మాత్రమే కాదు.. పాలకులకూ వర్తిస్తుందని స్పష్టం చేశారు. పాలనా యంత్రాంగం ముందుగా ఆదర్శం చూపాలన్న సందేశం అందులో స్పష్టంగా ధ్వనించింది. ఆ పిలుపునకు తక్షణ స్పందన ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చింది -మాటల్లో కాదు, చేతల్లో. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జెడ్ ప్లస్ భద్రత కింద సాగే తమ కాన్వాయ్‌లో 11నుంచి 12 వాహనాలు ఉండేచోట.. కేవలం నాలుగు కార్లకే పరిమితం చేశారు. ఉండవల్లి నివాసం నుంచి సచివాలయానికి ఆ నాలుగు కార్ల వాహన శ్రేణితోనే బయలుదేరిన సీఎం దృశ్యం రాష్ట్ర ప్రజలకు శక్తివంతమైన సందేశ మిచ్చింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం జెడ్ కేటగిరీ భద్రత ఉన్నప్పటికీ.. తన కాన్వాయ్‌లో 50శాతం వాహనాలను తగ్గించాలని భద్రతాధికారు లకు స్పష్టంగా నిర్దేశించారు. మంత్రి నారా లోకేష్ కూడా..ప్రధాని పిలుపుమార్గంలో నడిచి తన కాన్వాయ్‌ని రెండు వాహనాలకు కుదించారు. సంకీర్ణ ప్రభుత్వంలో భిన్న పార్టీలకు చెందిన నేతలు ఒకే గళంతో, ఒకే సంకల్పంతో పొదుపు సూత్రాన్ని అమలు పరచడం -ఇది కేవలం చమురు ఆదా మాత్రమే కాదు, పాలనాదక్షతకు నిదర్శనం!

పొదుపు అనేది కేవలం సంక్షోభ సమయంలో చేసే పని కాదు. అది ప్రతి పాలకుని నిత్య ధర్మం. ప్రభుత్వ వ్యయంలో అనవసర ఆర్భాటాలను తగ్గించడం, వనరులను సమర్థంగా వినియోగించడం.. ఇవి సుపరిపాలనకు మూలసూత్రాలు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం నేడు చూపిన ఈ తక్షణ ఆచరణ రాష్ట్రంలోని అన్నిస్థాయిల అధికారులకు, ప్రజాప్రతినిధులకు స్ఫూర్తినివ్వాలి. కాన్వాయ్ కుదింపుతో మొదలైన ఈ పొదుపు స్ఫూర్తి విద్యుత్ వాడకం, ప్రభుత్వ వాహనాల నిర్వహణ, అధికారిక వేడుకలువంటి అన్ని రంగాలకూ విస్తరించాలి. పశ్చిమాసియా సంక్షోభం మనకొక హెచ్చరిక. శక్తి వనరుల విషయంలో స్వావలంబన సాధించే వరకు పొదుపే మన రక్ష! పొదుపే మన బలం!!


ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాన్వాయ్


మంత్రి నారా లోకేష్ కాన్వాయ్

## సీఎం చంద్రబాబు
## వాహన శ్రేణి కుదింపు

అమరావతి (చైతన్య రథం): ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన వాహన శ్రేణిని కుదించుకున్నారు. మొత్తం 12 వాహనాల కాన్వాయ్‌ను 4 వాహనాలకు తగ్గించుకున్నారు. ఇవాల్టినుంచే ఈ వాహన శ్రేణి కుదింపును అమల్లోకి తీసుకురావాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఈమేరకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి సచివాలయంలో జరిగే కేబినెట్ సమావేశానికి కేవలం నాలుగు వాహనాల కాన్వాయ్‌తోనే సీఎం చేరుకున్నారు. ఇకనుంచి ఈ నాలుగు వాహన కాన్వాయ్ శ్రేణితోనే ప్రయాణించాలని సీఎం నిర్ణయించారు. అటు మంత్రులు, ప్రజాప్రతినిధులు సైతం ఈమేరకు వాహన శ్రేణిని తగ్గించుకుని ఇంధనాన్ని ఆదా చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంత్రులు సైతం కాన్వాయ్‌లోని వాహనాలను తగ్గించుకుంటున్నారు.

### ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు: లోకేష్

నాకోసం ట్రాఫిక్ ఎందుకు ఆపారంటూ పోలీసుల్ని మంత్రి నారా లోకేష్ నిలదీశారు. 'నాకోసం ట్రాఫిక్ ఆపి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు ప్లీజ్' అంటూ పోలీసులకు లోకేష్ సూచించారు. మంత్రి నారా లోకేష్ భద్రతా చర్యల్లో భాగంగా ట్రాఫిక్‌కు నిలిపివేసిన విజయవాడ ట్రాఫిక్ పోలీసులకు ఈమేరకు మంత్రినుంచి సూచనలు వెళ్లాయి. లోకేష్ వచ్చే సమయంలో విజయవాడ మహానాడు కూడలిలో పోలీసులు ట్రాఫిక్‌ను నిలిపివేసి, మంత్రి కాన్వాయ్‌కి రూట్ క్లియర్ చేశారు. దీంతో వాహనాలు బారులు తీరటాన్ని తన వాహనం నుంచే గమనించిన లోకేష్.. కారు దిగి పోలీసు అధికారుల్ని పిలిచి మాట్లాడారు. తన కోసం ట్రాఫిక్ ఆపొద్దని మంత్రి స్పష్టం చేస్తూ.. ఈ విషయంలో మరోసారి ప్రజల్ని ఇబ్బంది పెట్టొద్దని డైరెక్షన్ ఇచ్చారు.

# కేడర్‌ను గుండెల్లో పెట్టుకోవాల్సింది ఎమ్మెల్యేనే!

*(6వ పేజీ తరువాయి)*

నాయకుల నడుక ఆత్మీయ కలయిక ఉండాలి. క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలు దశలవారీగా తెలుసుకొని పరిష్కరించే దిశగా పనిచేయాలి" అని దిశానిర్దేశం చేశారు.

### సూపర్ -6 హామీలు నెరవేర్చేందుకు కష్టపడుతున్నాం

"గత ప్రభుత్వం అప్పులు చేసి,అభివృద్ధిని గాలికొదిలేసింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ - 6 హామీలు నిలబెట్టుకునేందుకు ఆర్థికమంత్రి అహర్నిశలు కష్టపడుతున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 4వేల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఇంట్లో ఉన్న పిల్లలందరికీ తల్లికి వందనం ఇస్తున్నాం. మహిళలకు ఉచిత బస్. మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇదివరకెన్నడూ లేనివిధంగా 16వేల టీచర్ పోస్టులు,6వేల కానిస్టేబుళ్ల భర్తీచేశాం. జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. ఇదంతా ప్రజలకు తెలియజేయాలి. చేసిన పని చెప్పుకోకపోతే పార్టీకి అన్యాయం చేసిన వారవుతారు.2019లో కియా పెనుగొండకు తెస్తే అక్కడ కూడా ఓడాం. చేసింది చెప్పుకోక పోవడం వల్లే ఓటమి పాలయ్యాం.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యతకార్యకర్తలపై ఉంది"అని పిలుపునిచ్చారు.

### అనంతపురానికి ఫైటర్ జెట్లు రాబోతున్నాయి

"అనంతపురానికి కార్లే కాదు... ఫైటర్ జెట్లు రాబోతున్నాయి. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతాం. ఏపీలో నమో జోడి ఉంది. నమో అంటే నాయుడు, మోడీజీ. ఎన్డీఏలో కీలకపాత్ర వహించడం వల్లే విశాఖ ఉక్కు కాపాడుకున్నాం. రైల్వే జోన్ తెచ్చుకోగలిగాం. అమరావతి, పోలవరం పనులు శరవేగంతో సాగుతున్నాయి. రాయలసీమకు హైకోర్టు బెంచి రాబోతోంది. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న వాళ్లందరం మిసైల్ లాంటివాళ్లం. మమ్మల్ని నడిపించే జీపీఎస్ పేరు చంద్రబాబునాయుడు. ఆయనకు అనుభవం ఉంది. ఆయన నుంచి చాలా నేర్చుకున్నాం. అన్ని విషయల్లో ఏకీభవించం. నాలుగు గోడల మధ్య చర్చించి, బయటకు వచ్చాక ఒకేమాటపై నిలుస్తాం" అని లోకేష్ పేర్కొన్నారు.

### మోడీజీ పిలుపును అంతా పాటిద్దాం

"ప్రధాని నరేంద్ర మోడీ నా దేశం నా బాధ్యత అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ప్రస్తుతం అమెరికా - ఇరాన్ మధ్య యుద్ధం జరుగుతోంది. స్ట్రైట్ ఆఫ్ హోర్ముజ్ నుంచి మనకు క్రూడాయిల్ వస్తుంది.యుద్ధం మొదలయ్యాక ఇరాన్ దానిని మూసేసింది.దానివల్ల ధరలు పెరిగాయి. అంతర్జాతీయ పరిణామాల వల్ల బంగారం ధరలు కూడా పెరిగాయి. ప్రధానమంత్రి పిలుపును బాధ్యతగా తీసుకొని అందరూ పొదుపు పాటించాలి. 2 కార్లు వాడేవారు ఒకటి వాడాలి. నేను రెండు కార్లు మాత్రమే వాడుతున్నా. బంగారు కొనుగోలు తగ్గించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో పొదుపుచాలా అవసరం.ఇందుకోసమే ప్రధాని 7 అంశాలతో పిలుపునిచ్చారు. మనమంతా పాటించాలి. సింగపూర్ ప్రధాని మాట్లాడుతూ హోర్ముజ్ తెరిచినా సంవత్సరం ఇబ్బంది పడతామని చెప్పారు. ప్రధాని ముందుచూపుతో దేశప్రజలను అప్రమత్తం చేశారు. దీనిపై ఒక కార్యక్రమం చేపట్టబోతున్నాం, త్వరలో వివరాలు తెలియజేస్తాం. అందరూ కలిసి కట్టుగా కూటమి బలోపేతం కోసం పనిచేయాలి" అని పిలుపునిచ్చారు.



### అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అవసరం

"అనుకున్న అభటవృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అవసరం. గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ఒకే పార్టీ అధికారంలో ఉండటంవల్ల ఎంతో అభివృద్ధి చెందాయి. గత ప్రభుత్వంలో రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదు. ఆనాటి ముఖ్యమంత్రి రోడ్డుపై వస్తుంటే పరదాలు కట్టారు. దేవాలయం లాంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడిచేశారు. అధికారం వచ్చింది కదా అని ఐదేళ్లలో పడిన కష్టాలను మర్చిపోకూడదు. ప్రతిపక్షంలో ఉన్నపుడు కొంతమంది మనలను ఇబ్బంది పెట్టారు. అటువంటి వారిని వదిలేది లేదు. నాడు నేడు ఎప్పుడూ కార్యకర్తలు, ప్రజలకు అండగా నిలబడతా.ఈరోజు ధర్మవరంలో ఆర్ డిటి ఆసుపత్రిని చూశా, మాంచో గారిని కలిశాం. 2020నుంచి వారు లైసెన్సు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఆ సమస్యను పరిష్కరించాం. ఆర్‌డిటికి అండగా నిలబడ్డాం" అని యువనేత లోకేష్ ఉద్ఘాటించారు.



సమావేశం అనంతరం దాదాపు 1500మంది కార్యకర్తలతో యువనేత లోకేష్ ఫోటోలు దిగారు. పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలను కలిసి అర్జీలు స్వీకరించారు. ఇంటర్మీడియట్‌లో కంటిచూపు సమస్యతో బాధపడుతున్న విద్యార్థులకు సైన్సు కోర్సులు చదివేందుకు జీఓ నెం.35 విడుదలచేయడంతో వారు లోకేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. యువగళం పాదయాత్ర సందర్భంగా తమకు ఇచ్చిన హామీ నెరవేర్చారని ఆనందం వ్యక్తంచేశారు. సమావేశంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం పార్లమెంటు అధ్యక్షుడు పూల నాగరాజు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్,అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జోనల్ కో ఆర్డినేటర్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్లమెంటు జనరల్ సెక్రటరీ జి.శ్రీధర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం



# ధర్మవరంలో జన ప్రభంజనం



















## యువగళం నుంచి ఇండస్ట్రియల్ రివల్యూషన్ వరకు

# లోకేష్ అడుగులు

- ఎంఎస్ఎంఈలపై ప్రత్యేక దృష్టి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ప్రభుత్వం

రెండేళ్ల క్రితం యువగళం పాదయాత్రలో నారా లోకేష్ చెప్పిన "20 లక్షల ఉద్యోగాలు" అనే మాటను వైసీపీ వాళ్లు ఎగతాళి చేశారు. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు. "ఇది సాధ్యమా?" అని ప్రశ్నించారు. కానీ ఈ రోజు అదే లక్ష్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దిక్సూచిగా మారింది. మాటలు చెప్పడం కాదు... లక్ష్యాన్ని పెట్టుకుని, దానికి సరిపోయే విధానాలు తీసుకొచ్చి పెట్టుబడులను నేల మీదకు దించి ఉద్యోగాలను సృష్టించడం ఎలా ఉంటుందో ఈ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చూపించింది.

నెలకు సగటున లక్ష కోట్ల పెట్టుబడులు అంటే సాధారణ విషయం కాదు. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 24 లక్షల ఉద్యోగాలకు దారితీసే 800 ఒప్పందాలు అంటే అది కేవలం ప్రభుత్వ గణాంకం కాదు... యువత భవిష్యత్తుపై ఏర్పడిన నమ్మకం. ఐదేళ్లలో సాధించాలని పెట్టుకున్న టార్గెట్‌ను రెండేళ్లలోనే చేరుకోవడం వెనుక ఒక విజన్ ఉంది... ఒక పట్టుదల ఉంది... ముఖ్యంగా యువత కోసం ఆలోచించే నాయకత్వం ఉంది. ఆ నాయకత్వం పేరే నారా లోకేష్.

యువగళం పాదయాత్రలో ఆయన వేల కిలోమీటర్లు నడిచింది రాజకీయాల కోసం కాదు... ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న యువత బాధను అర్థం చేసుకోవడానికి. పెనుగొండలో కియా కంపెనీ వద్ద పని చేస్తున్న పద్మావతి అనే మహిళ కథ ఆయన చెప్పినప్పుడు, అది ఒక వ్యక్తి కథలా అనిపించలేదు. ఒక పరిశ్రమ వస్తే ఒక కుటుంబం ఎలా మారుతుందో, ఒక ఉద్యోగం ఒక ఇంట్లో ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంచుతుందో చెప్పే ఉదాహరణగా కనిపించింది. అదే ఆలోచన నుంచి "20 లక్షల ఉద్యోగాలు" అనే లక్ష్యం పుట్టింది.

### ఇప్పుడది కేవలం నినాదం కాదు... కార్యాచరణ

గూగుల్ వంటి ప్రపంచ దిగ్గజం విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి రావడం చిన్న విషయం కాదు. దాని వెంటనే క్యారియర్ వంటి కంపెనీలు రావడం... డేటా సెంటర్‌కు అవసరమైన కూలింగ్ ఎకో సిస్టమ్ కోసం రాయలసీమలో పెట్టుబడులు పెట్టడం... ఇదే మల్టిప్లయర్ ఎఫెక్ట్ అని లోకేష్ చెప్పిన మాటల్లో నిజమైన ఆర్థిక దృష్టి కనిపిస్తుంది. ఒక పెద్ద కంపెనీ వస్తే దాని చుట్టూ ఎన్నో అనుబంధ పరిశ్రమలు, వేలాది ఉద్యోగాలు ఏర్పడతాయి. గత ప్రభుత్వంలో పరిశ్రమలు పారిపోయాయి... ఇప్పుడు పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. ఇదే పాలనలో తేడా. రాయల్ ఎన్‌ఫీల్డ్ వస్తోంది. టీసీఎస్ వస్తోంది. కాగ్నిజెంట్ వస్తోంది. ఆర్సెలార్ మిట్టల్ భారీ ప్లాంట్ నిర్మిస్తోంది. పుట్టపర్తిలో AMCA ఫైటర్ జెట్ ప్రాజెక్ట్ రాబోతోంది. ఇవన్నీ ఒక్కరోజులో వచ్చిన పెట్టుబడులు కావు. రాష్ట్రంపై మళ్లీ నమ్మకం ఏర్పడినప్పుడు మాత్రమే ప్రపంచ స్థాయి కంపెనీలు ముందుకు వస్తాయి. ఆ నమ్మకాన్ని తిరిగి తీసుకొచ్చింది చంద్రబాబు అనుభవం అయితే... యువత భాషలో, భవిష్యత్ ఆలోచనలతో పెట్టుబడిదారులను కనెక్ట్ చేసిన వ్యక్తి నారా లోకేష్. ఈ రోజు ఏపీ గురించి దేశం మాట్లాడుతోంది. ఒకప్పుడు "పరిశ్రమలు వెళ్లిపోతున్న రాష్ట్రం" అని చెప్పిన వాళ్లు... ఇప్పుడు "పెట్టుబడులకు బెస్ట్ డెస్టినేషన్" అని చెబుతున్నారు. ఎందుకంటే ప్రభుత్వం Ease of Doing Business దగ్గర ఆగిపోలేదు... Speed of Doing Business వైపు అడుగులు వేసింది. అనుమతులు, రాయితీలు, పాలసీలు అన్నీ వేగంగా అమలు అయ్యేలా మార్పులు చేసింది. ఒక యువ పారిశ్రామికవేత్త ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగకుండా ఆన్‌లైన్‌లోనే అనుమతులు పొందే విధానం తీసుకొచ్చింది.

### ప్రతి నియోజకవర్గంలోనూ MSME పార్కుల ఏర్పాటు

ఇక్కడ ముఖ్యంగా గుర్తించాల్సింది MSMEలపై లోకేష్ దృష్టి. గూగుల్ ఎంత ముఖ్యమో... రూ.50లక్షలతో ప్రారంభమయ్యే చిన్న పరిశ్రమ కూడా అంతే ముఖ్యమని ఆయన చెప్పడం చాలా గొప్ప విషయం. ఎందుకంటే ఉద్యోగాల అసలు బలం MSMEల నుంచే వస్తుంది. చిన్న పరిశ్రమ పెరిగితే ఒక కుటుంబం కాదు... ఒక ఊరు మారుతుంది. అందుకే ప్రతి నియోజకవర్గంలోనూ MSME పార్కులు ఏర్పాటు చేస్తున్నారు. మూడు నెలల్లో 100 కంపెనీలు NSEలో లిస్ట్ కావాలని లక్ష్యం పెట్టడం చూస్తే... చిన్న వ్యాపారాలను కూడా ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలనే ఆలోచన ఎంత స్పష్టంగా ఉందో అర్థమవుతుంది. అభివృద్ధి కూడా సమానంగా జరగాలి అన్న దానిపై ఈ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాయలసీమలో ఆటోమొబైల్, రిన్యూవబుల్ ఎనర్జీ క్లస్టర్లు... ఉత్తరాంధ్రలో డేటా సెంటర్లు, ఫార్మా... కోస్తాంధ్రలో ఆక్వా, CBG ప్లాంట్లు... అమరావతిలో క్వాంటం టెక్నాలజీ. ఇది కేవలం పెట్టుబడుల మ్యాప్ కాదు... భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు.

### నిరాశ నుంచి ఆత్మవిశ్వాసం వైపు...

ఈ రోజు యువతలో మళ్లీ ఆశ కనిపిస్తోంది. "చదివితే ఉద్యోగం దొరుకుతుందా?" అనే నిరాశ నుంచి... "నేను కూడా ఏదో సాధించగలను" అనే నమ్మకానికి మార్పు వచ్చింది. అదే అసలు నాయకత్వం విజయం. ఉద్యోగం ఇవ్వడం అంటే కేవలం జీతం కాదు... ఒక కుటుంబానికి గౌరవం ఇవ్వడం. ఒక యువకుడికి ఆత్మవిశ్వాసం ఇవ్వడం. ఒక రాష్ట్రానికి భవిష్యత్తు నిర్మించడం.

రాజకీయాల్లో విమర్శలు చేయడం సులువే. కానీ లక్ష్యాన్ని పెట్టుకుని దాన్ని కార్యరూపంలో చూపించడం చాలా కష్టం. ఈ రెండేళ్లలో నారా లోకేష్ అదే చేసి చూపించారు. యువగళం సమయంలో యువతతో కలిసి నడిచిన నాయకుడు... ఇప్పుడు వారి భవిష్యత్తు కోసం పరిశ్రమలను తీసుకొస్తున్న నాయకుడిగా నిలిచారు. అందుకే ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా కనిపిస్తోంది...

ఇది కేవలం పెట్టుబడుల ప్రభుత్వం కాదు...
ఇది యువత కలలను నిజం చేసే ప్రభుత్వం.
ఇది కేవలం అభివృద్ధి కాదు...
ఇది కొత్త ఆంధ్రప్రదేశ్ నిర్మాణం.

మరి ఈ మార్పు వెనుక నిలిచిన యువ నాయకత్వానికి పేరు ఒక్కటే - నారా లోకేష్

**దుత్తలూరి శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు








# సీఎం మార్గనిర్దేశంలో పొదుపు చర్యలకు శ్రీకారం

- నా దేశం- నా బాధ్యతలో భాగస్వాములు కావాలి
- ప్రజా ప్రతినిధులు, అధికారులు మోడల్‌గా నిలవాలి
- ఇందన పొదుపులో భాగంగా తక్షణమే చర్యలు
- అవసరమైన విభాగాల్లో వర్క్ ఫ్రం హోంపై సమాలోచన
- బంగారం కొనుగోళ్లపై స్వీయ నియంత్రణ పాటించాలి
- దేశీయ పర్యాటక ప్రాంతాల సందర్శనకు పెద్దపీట
- విదేశీ మారక నిల్వలు తగ్గకుండా కాపాడుకుందాం
- విద్యాసంస్థలు ఆన్‌లైన్ క్లాసులపై ఆలోచించాలి
- వారంలో రెండురోజులు నో వెహికిల్ డే పాటించాలి
- సమాచార మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి (చైతన్యరథం): యుద్ధ వాతావరణ నేపథ్యంలో ప్రధాని మోదీ పిలుపులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు స్వయం పొదుపు చర్యలు పాటించనున్నామని సమాచార మంత్రి కొలుసు పార్థసార థి తెలిపారు. సచివాలయంలోని ప్రచార విభాగంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి వివరాలు వెల్లడించారు. నాదేశం నా బాధ్యతలో భాగంగా ప్రతిఒక్కరూ పొదుపు చర్యలు పాటించాలని పిలుపునిచ్చారు. క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పొదుపు చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ వాహణ శ్రేణిలో వాహనాల సంఖ్యను స్వచ్ఛందంగా తగ్గించడం, సమావే శాలను ఆన్‌లైన్‌లో వర్చువల్‌గా నిర్వహించడం, వారానికి ఒక సారి నో వెహికల్ ఫ్రైడే పాటించడం తదితర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ప్రజలు సైతం స్వచ్ఛందంగా పొదుపు చర్యలు తీసుకోవాలని కోరారు. యుద్ధ వాతావరణ నేపథ్యంలో ఇందన అవసరాల తగ్గింపు, విదేశీ మారక నిల్వల పరిరక్షణ, రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు, అలాగే ఆయిల్, గ్యాస్, యూరియా తదితర దిగుమతుల తగ్గింపుతో నియంత్రణ పాటించడం వల్ల మేలు జరుగుతుందన్నారు. అరటి, ధాన్యం, వ్యవసాయ, ఉద్యానవన పంటల ఎగుమతులపై యుద్ధ ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయన్నారు. అందుకే ప్రజా ప్రతినిధులు, అధికారులు పొదుపు చర్యల్లో ప్రజలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు.



### ఇందన పొదుపుపై విస్తృత ప్రచారం

రాష్ట్రంలోని ప్రతి శాఖలోనూ గతంలో వాహనాలకు వినియో గించే ఆయిల్ పరిమితిని సాధ్యమైనంత తక్కువ ఉండేలా చూడ టం, ప్రభుత్వం నూతన వాహనాలను కొనుగోలు చేయాలంటే ఈవీ వాహనాలనే కొనుగోలు చేయడం వంటి చర్యలతో పాటు ప్రజలను చైతన్య పరిచేలా విస్తృత ప్రచారం నిర్వహించనున్నా మని వివరించారు. ప్రజలు వాకింగ్, సైక్లింగ్ తదితర పర్యా వరణ హితమైన చర్యలు పాటించాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యటనల సమయంలో దగ్గర దూరాన్ని పాద యాత్రగా చేయాలని సూచించారు. వారానికి ఒకరోజు మంత్రు లు, అధికారులు సైకిళ్లపై ఏపీ సచివాలయానికి వస్తే ఖచ్చితంగా అది ప్రజలపై ప్రభావం చూపి వారు సైతం అదే బాట పడతా రని తెలిపారు.

### నో వెహికిల్ డే పాటించాలి

రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో వారానికి రెండురోజులు నో వెహికల్ డే లుగా పాటించాలని సూచించారు. రాష్ట్రంలో ఈవీ స్టేషన్‌ల పెంపులో భాగంగా ఆయా సంస్థలకు ప్రోత్సాహకాలను అందిస్తామని తెలిపారు. ట్రాఫిక్‌లో సైతం ఎక్కువ సేపు వాహ నాలు నిలవకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించా రు. అలాగే ఆర్టీసీ సంస్థ తీసుకుంటున్న పొదుపు చర్యలపై సమీక్షిస్తామని వివరించారు. కేంద్రం రాష్ట్రానికి అందించనున్న ఈవీ బస్సులు త్వరగా రాష్ట్రానికి వచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే పెద్ద పెద్ద విద్యాసంస్థలు, విశ్వవిద్యా లయాలు కూడా పొదుపులో భాగంగా ఆన్‌లైన్ క్లాస్‌ల నిర్వ హణపై సమాలోచన చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన విభాగాల్లో వారానికి రెండురోజులు వర్క్ ఫ్రం హోమ్ నిర్వహణపై పరిశీలన చేస్తున్నామని వివరించారు.

### స్వదేశీ టూరిజం, స్వదేశీ ప్రొడక్ట్స్

స్వదేశీ టూరిజం, స్వదేశీ ప్రొడక్ట్స్‌పై ప్రజలు అవగాహన పెంచుకోవాలి. మన దేశంలోనే అద్భుతమైన పర్యాటక ప్రాంతా లు ఉన్నాయి. విదేశీ ప్రయాణాలు తగ్గించుకుని వేసవితో పాటు ఇతర సెలవు రోజుల్లో దేశంలోని ఆయా ప్రాంతాలకు వెళ్లాలి. అలాగే విదేశీ వస్తువుల కొనుగోళ్లను తగ్గించి స్వదేశీ తయారీ ఉత్పత్తులను ఎక్కువగా వాడాలని కోరారు. బంగారం కొనుగో ళ్లపై నియంత్రణ పాటించాలి.

మన దేశంలో వందల టన్నుల్లో బంగారం దిగుమతి చేసుకుంటున్నాం. దీంతో విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా బంగారం కొనుగోళ్లు తగ్గించాలని కోరారు. ఎనర్జీ ఉత్పత్తిలో భాగంగా సూర్యఘర్ పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ను బిగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని వేగంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రైతులు కూడా ఎరువుల వాడకం తగ్గించాలని, నానో ఎరువులు, సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

## రవాణా రంగ అభివృద్ధికి సహకరించాలి

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి - ఏపీ బస్ ఆపరేటర్స్‌కు అభినందనలు**



తాడేపల్లి(చైతన్యరథం): రవాణా రంగ అభివృద్ధికి సహకరిం చాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బస్ ఆపరేటర్లకు సూచించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రిని ఏపీ బస్ ఆపరేటర్స్ నూతన కార్యవర్గ సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సమావేశం అనంతరం ప్రెసిడెంట్ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ నాని, కార్యదర్శి రాంబాబు, ట్రెజరర్ సందీప్‌తో పాటు కార్యవర్గ సభ్యులు మంత్రిని కలిసి పలు అంశాలపై చర్చించారు. వారికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ రవాణా రంగ అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలని ఆకాంక్షించారు.

## యార్నగూడెం వద్ద రోడ్డు ప్రమాదం

**సకాలంలో స్పందించి పది మంది ప్రాణాలను కాపాడిన 108 సేవలు**




దేవరపల్లి (చైతన్యరథం): తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యార్నగూడెం వద్ద జాతీయ రహదారిపై రాజాం నుంచి విజయవాడ వెళ్తున్న ప్రైవేట్ బస్సును లారీ ఢీకొన్న ఘటనలో 108 భవ్య హెల్త్ సర్వీస్ అత్యవసర సేవలు ప్రాణదాతగా నిలిచాయి. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న 108 సిబ్బంది అత్యంత వేగంగా స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన పది మంది బాధితులకు అత్యంత కీలకమైన 'గోల్డెన్ అవర్'లో ప్రాథమిక చికిత్స అందించి సకాలంలో ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించగలిగారు. క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనాల్లో గోపాలపురం, రాజమహేంద్రవరం ఆసుపత్రులకు సురక్షితంగా తరలించారు. ఆపద సమయంలో 108 సిబ్బంది చూపిన అంకితభావం, సమయస్ఫూర్తిని స్థానికులు, బాధితుల కుటుంబసభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

## సీబీఎన్ బ్రాండ్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు

- ఓర్వకల్లుకు రూ.3600 కోట్లు తీసుకొచ్చాం
- అభివృద్ధి చూడలేక జోకర్ బైరెడ్డి ఆరోపణలు
- ఆయనపై పరువు నష్టం దావా: మంత్రి టీజీ భరత్



అమరావతి(చైతన్యరథం): సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వెల్లువెత్తుతున్నాయని పరిశ్రమల మంత్రి టి.జి.భరత్ తెలిపారు. ఏపీ సచివాలయం ప్రచార విభాగంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత రెండేళ్లుగా ప్రభుత్వం పెట్టుబడిదారుల ఆకర్షణలో గణనీయ మైన ప్రగతి సాధించింది. పెట్టుబడుల రాకలో దేశంలో 25 శాతానికి పైగా మన రాష్ట్రానికి వస్తున్నాయి. ఇది హర్షణీయం. అందుకు అనుగుణంగానే మంత్రివర్గం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. లక్షల కోట్ల పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావడం లో సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నా రు. గత ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను తరిమికొట్టడంతో మొదట్లో కొంత ఇబ్బంది తలెత్తినా ముఖ్యమంత్రి దిశానిర్దేశంలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నామన్నారు. రిలయన్స్ కంపెనీ మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతో కష్టపడ్డామని తెలిపారు. ఈ రోజు కూడా కర్నూలు జిల్లా ఓర్వకల్లులో రూ.3600 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామన్నారు. అయితే ఇది ఓర్వలేని ఒక పార్టీ నాయకు లు జోకర్, స్టాండింగ్ కమెడియన్‌ల వలే నిరాధార ఆరోపణలు చేస్తూ మా మైండ్ డైవర్ట్ చేయాలన్న కుయుక్తులు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై కోర్టులో పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. మా కుటుంబం దశాబ్ధాలుగా రాజకీయంలో ఉందని, ఏ రోజు కూడా ప్రత్యర్థులు సైతం మాపై అక్రమాలు, అన్యాయాలకు పాల్పడ్డారని ఆరోపణలు చేయలేదు.. అటువంటి చరిత్ర మా కుటుంబానిది. ఎన్నికల సమయంలో సైతం ప్రత్యర్థులు తమపై ఇటువంటి ఆరోపణలు చేయలేదని గుర్తు చేశారు.

## ట్రాన్స్‌జెండర్స్‌కి సంక్షేమ పథకాలు

- ఆసుపత్రుల్లో టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు
- సెర్ప్, మెప్మా సహకారంతో స్వయం ఉపాది
- వారి కోసం ప్రత్యేక ప్రొటెక్షన్ సెల్, హెల్ప్‌లైన్
- గుర్తింపు కార్డులు, సింగిల్ రేషన్‌కార్డులు జారీ
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్యరథం): ట్రాన్స్‌జెండర్స్ సమాజంలో ఆత్మగౌరవంతో జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలో మంత్రి అధ్యక్షతన ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ట్రాన్స్ జెండర్స్ సమస్యల పరిష్కారం, సంక్షేమం, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి కల్పనపై చర్చించారు. ట్రాన్స్‌జెండర్స్‌కి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేలు పింఛను అందిస్తున్నాం. ఆసుపత్రుల్లో ప్రత్యేక ఓపీ సదుపా యం కల్పిస్తాం. బహిరంగ ప్రదేశాలు, ఆసుపత్రుల్లో ట్రాన్స్ జెండ ర్స్‌కి ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు చేస్తాం. సెర్ప్, మెప్మా సహకా రంతో స్వయం ఉపాధి కల్పిస్తున్నాం. విశాఖలో ఈ ఆటోలు అందించాం. మరికొంత మందిని జీవీఎంసీలో శానిటేషన్ సిబ్బం దిగా నియమించాం. తిరుపతిలో గరీమా గృహం ఏర్పాటు చేసి నిరాశ్రయులైన వారికి ఆసరా కల్పిస్తున్నాం. ట్రాన్స్‌జెండర్స్‌కి ఇప్పటికే 676 మందికి గృహాలు కేటాయించాం. ట్రాన్స్‌జెండర్స్ రక్షణ కోసం సీఐడీ కేంద్ర కార్యాలయంలో స్వాభిమాన్ పేరుతో ప్రత్యేక ప్రొటెక్షన్ సెల్, హెల్ప్‌లైన్ (1091) ఏర్పాటు చేశాం. ట్రాన్స్‌జెండర్లకి గుర్తింపు కార్డులు, సింగిల్ రేషన్‌కార్డులు జారీ చేస్తున్నాం. మనమిత్ర వాట్సప్ యాప్, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా ట్రాన్స్‌జెండర్స్ ప్రభుత్వ సేవలు వినియోగించుకోవాలి. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభు త్వం కట్టుబడి ఉందని తెలిపారు.

చైతన్యరథం

# ప్రజల చెంతకు వేగంగా న్యాయసేవలు



- కొత్త కోర్టులు త్వరగా పనిచేసేలా చూడండి
- ఖాళీ జీపీ, ఏజీపీల పోస్టులు భర్తీ చేయండి
- న్యాయ శాఖ సమీక్షలో మంత్రి ఎన్ఎండి ఫరూక్
- న్యాయ శాఖ అధికారులకు మంత్రి ఆదేశం

అమరావతి (చైతన్యరథం): న్యాయవ్యవస్థ సేవలు మరింత వేగంగా ప్రజలు పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవ డంలో భాగంగా చట్టాలపై, వాటిని వినియోగించడంపై ప్రజలలో చైతన్యం, అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతి వెలగపూడి సచివాలయంలో న్యాయ, మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీలో న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, అధికారులతో సమీక్ష నిర్వహించారు. న్యాయసేవలను క్షేత్ర స్థాయికి చేర్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాలు, సదస్సులను విస్తృ తంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అర్హులందరికీ లీగల్ ఎయిడ్ సమకూర్చడానికి కృషి చేయాలని సూచించారు. సత్వర న్యాయం, పెండింగ్ కేసుల తగ్గింపు కోసం రాష్ట్రవ్యాప్తంగా 2026 -27లో 96 కొత్త అదనపు కోర్టుల ఏర్పాటును కూటమి ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే కొత్త కోర్టుల ప్రారంభోత్సవాలు జరిగాయని, వాటిని త్వరగా వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ న్యాయస్థానాల్లో ఖాళీగా ఉన్న జీపీ, ఏజీపీల పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలని న్యాయశాఖ కార్యదర్శి, ముఖ్య అధికారులకు సూచించారు. జీపీ, ఏజీపీల పనితీరును ప్రతి మూడునెలలకు ఒక్కసారి సమీక్షించి ప్రభుత్వ ఇంట్రెస్ట్‌ను కాపాడే లా జాప్యం లేకుండా సత్వరంగా న్యాయం జరిగేందుకు చూడాలని కోరారు. ఏపీ స్టేట్ పబ్లిక్ లిటిగేషన్ పాలసీని రూపొందించేందుకు జీవోఎం సమావేశాలు సకాలంలో నిర్వహించి సూచనల మేరకు త్వరగా రూపొందించాలని ఆదేశించారు. జ్యుడిషియల్ ఇన్‌ఫ్రాస్ట్ర క్చర్ పథకం కింద ఎక్కువగా కేంద్ర నిధులు రాబట్టడానికి అన్ని చర్యలు చేపట్టి కార్యాచరణబద్ధంగా ముందుకుసాగాలని ఆదేశించారు.

# విజయవాడ అన్న క్యాంటీన్‌లో ఆకస్మిక తనిఖీలు

### నాణ్యతను పరిశీలించిన మంత్రి నారాయణ - రూ.5 చెల్లించి లబ్ధిదారులతో కలిసి భోజనం

విజయవాడ(చైతన్యరథం): రాణిగారితోట సాయిబాబా గుడి వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పురపాలక మంత్రి పొంగూరు నారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. అన్న క్యాంటీన్‌లో సదుపా యాలను పరిశీలించారు. రూ.5 చెల్లించి టోకెన్ తీసుకుని లబ్ధిదా రులతో కలిసి భోజనం చేశారు. ప్లేట్లు శుభ్రపరుస్తున్న విధానం, ఆహారం వడ్డించే ప్రాంతాల్లో పరిశుభ్రత, తాగునీటి ఏర్పాట్లు ఎలా ఉన్నాయో స్వయంగా పరిశీలించి తెలుసుకున్నారు. లబ్ధిదారులను భోజనం నాణ్యతను అడిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అన్న క్యాంటీన్‌లో ఆహారం పరిశుభ్రమైన వాతావరణంలో ఎంతో రుచికరంగా ఉంది. క్యాంటీన్‌లో మినరల్ వాటర్, కూల ర్లు, దోమ తెరలు, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. అన్న క్యాంటీన్లు కొనసాగించమని ఎంత కోరినా గత ప్రభుత్వం మూసి వేసింది. పేదవాడు ఆకలితో బాధపడకూడదని, వారికి నాణ్యమైన ఆహారం అందించాలని సీఎం చంద్రబాబు ఆశయం. వారంలో




ఒకరోజు మున్సిపల్ కమిషనర్లు అన్న క్యాంటీన్‌లలో భోజనం చేసి నాణ్యత పరిశీలించాలని ఆదేశించినట్లు చెప్పారు. ఇటీవల కొత్తగా రూరల్ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్‌లు ప్రారంభించామని తెలిపా రు. ప్రతిరోజూ 3.5 లక్షల మంది అన్న క్యాంటీన్‌లలో ఆహారం తీసుకుంటున్నారని వివరించారు.

# మండుతున్న భానుడు.. అల్లాడుతున్న ఏపీ

### నేడు, రేపు వడగాలుల తీవ్రత పెరిగే అవకాశం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పెరుగుతున్న ఎండ తీవ్రత, వడగాలులు మరోవైపు ఉరుములతో కూడిన పిడుగుపాటు వర్షాల పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. గురువారం నంద్యాల జిల్లా సంజామలలో 43.3 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైందని తెలిపారు. 28 జిల్లాలకు 17 జిల్లాల పరిధిలోని 126 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్టు ఆయన వెల్లడించారు. శుక్రవారం రాష్ట్రంలో 43-44 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు నేడు వడగాలులు వీచే అవకాశం ఉన్న మండలాలు... అల్లూరి జిల్లా జీకే మండలం, పోలవరం జిల్లా చింతూరు, గంగవరం, కూనవరం, రంపచోడవరం, కోనసీమ జిల్లా ఆత్రేయపురం, తూర్పు గోదావరి జిల్లా చాగల్లు, గోకవరం, కోరుకొండ, కొవ్వూరు, రాజమహేంద్రవరం అర్బన్, రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం, సీతానగరం, తాళ్లపూడి, ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు, ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, అనంతపురం జిల్లా అనంతపురం రూరల్, బుక్కరాయ సముద్రం. శనివారం 26 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు.

మరోవైపు నైరుతి, ఆనుకుని ఉన్న పశ్చిమ




మధ్య బంగాళాఖాతంలోని అల్పపీడన కేంద్రం నుంచి తమిళనాడు, రాయలసీమ, కర్ణాటక మీదుగా మహారాష్ట్ర వరకు ద్రోణి విస్తరించి ఉందని ఏపీఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో శుక్రవారం అల్లూరి, పోలవరం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములతో వర్షం పడేటప్పుడు పొలాల్లో పనిచేసే రైతులు, పశువులకాపరులు చెట్ల కింద నిలుచోరాదని, వెంటనే సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని సూచించారు.

గురువారం నంద్యాల జిల్లా సంజామలలో 43.3, కర్నూలు జిల్లా కౌతాళంలో 42.9, అనంతపురం జిల్లా తెరన్నపల్లిలో 42.8, చిత్తూరు జిల్లా రాయలపేట, వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగుల్లో 42.2, ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 42, మర్కాపురం జిల్లా కంభంలో 41.9, మన్యం జిల్లా పాచిపెంటలో 41.4, పల్నాడు జిల్లా గురజాల, శ్రీసత్యసాయి జిల్లా దాడితోటల్లో 41.3, విజయనగరం జిల్లా రామభద్రాపురంలో 41.2, నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 41 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

## పర్యాటకంలో భారత్-అమెరికా బంధం బలోపేతం

- మంత్రి కందుల దుర్గేశ్
- స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్‌తో భేటీ




*అమరావతి (చైతన్యరథం): పర్యాటక రంగంలో భారత్ - అమె రికా బంధం బలోపేతమవుతోందని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు అమెరికా పర్యాటక పెట్టుబడులే లక్ష్యంగా సచివాలయంలో మంత్రి దుర్గేశ్‌తో 'యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్' భేటీ గురువారం జరిగింది. రాష్ట్ర పర్యాటక సంస్కరణలపై ప్రశంసలు - అమెరికా ఇన్వెస్టర్ల దృష్టికి ఏపీ పర్యాటక రంగం విధానాలను తీసుకెళతామని వెల్లడించారు. ఏపీని గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చే ప్రక్రియలో ఇలాంటి భాగ స్వామ్యాలు ఎంతో కీలకమని ప్రకటించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేతృత్వంలో విదేశీ పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం భారత్ - అమెరికా 75 ఏళ్ల మైత్రిపై మంత్రి దుర్గేశ్‌కి ప్రత్యేక పుస్తకం అందజేశారు.*

## 18న అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం

- విజయవాడలో ఘనంగా నిర్వహిస్తాం
- బాపు మ్యూజియం కేంద్రంగా కార్యక్రమం
- విక్టోరియా హాల్‌లో లేజర్ షోకు ఏర్పాట్లు
- ప్రజలకు ఉచిత ప్రవేశం: కలెక్టర్ లక్ష్మీశ



విజయవాడ (చైతన్యరథం): అంతర్జాతీయ మ్యూజియం దినోత్స వాన్ని పురస్కరించుకుని ఈ నెల 18న విజయవాడలో వైభవంగా వేడుకలు నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. నగరంలోని చరిత్రాత్మక బాపు మ్యూజియం కేంద్రంగా ఆ రోజున ఎన్టీఆర్ జిల్లా టూరిజం కౌన్సిల్, ఆర్కియాలజీ విభాగం, ఆంధ్రప్రదేశ్ టూరిజం, విజయవాడ ఉత్సవ కమిటీ సంయుక్తంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

1887లో స్థాపించిన బాపు మ్యూజియం స్వాతంత్ర్యోద్యమ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమని పేర్కొన్నారు. భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంక య్య.. మహాత్మా గాంధీకి జాతీయ పతాకాన్ని అందించిన చారిత్రక ప్రదేశంగా ఈ మ్యూజియానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా బాపు మ్యూజియంలోని విక్టోరియా హాల్‌లో నిర్వహించే లేజర్ షోకు ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 'సాంకేతికత, డిజిటలైజేషన్, మ్యూజియంల భవిష్యత్తు' అనే అంశంపై నిపుణులతో ప్రత్యేక చర్చా కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

విద్యార్థులతో సంగీత, వోకల్ ప్రదర్శనలు ఆకట్టుకునేలా ఉంటాయని తెలిపారు. సాయంత్రం మున్సిపల్ స్టేడియం వద్ద భారీ స్థాయిలో 'లైవ్ మ్యూజికల్ కాన్సర్ట్' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 14మ్యూజియాల్లో కూడా అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# గోబెల్స్ ప్రచారంలో జగన్ సిద్ధహస్తుడు

- ఆక్వా రైతుల పేరుతో డ్రామాలు
- వైసీపీ పాలనలో ఆక్వా రంగం కుదేలైంది
- ఫీడ్ ధరలు పెరిగితే గంటల్లోనే స్పందించాం
- తయారీ కంపెనీలు పెంచబోమని చెప్పారు
- రెచ్చగొట్టి రాజకీయం చేయాలనుకున్నారు
- వారి ప్రయోజనాలకు భంగం కలిగిస్తే ఉక్కుపాదం
- వైసీపీ పాలనలో కమీషన్లు తీసుకున్న చరిత్ర మీది
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజం



అమరావతి (చైతన్యరథం): ఆక్వా రైతుల సమస్యలపై నిజాలను పక్కనపెట్టి ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం, రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీయడం, గోబెల్స్‌లా తప్పుడు ప్రచారం చేయడం జగన్‌కు అలవాటుగా మారిందని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆక్వా రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందని, ఫీడ్ కంపెనీలతో కుమ్మక్కై రైతులను నష్ట పరుస్తోందని జగన్ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. రైతుల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే వాస్తవాలు మాట్లాడాలని, కానీ రాజకీయ లాభాల కోసం అబద్ధాలను ప్రచారం చేస్తూ రైతు లను మానసిక ఆందోళనకు గురిచేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. రైతుల పేరుతో రాజకీయ నాటకాలు ఆడటం మానేసి ముందు వైసీపీ పాలనలో ఆక్వా రంగాన్ని ఎలా నష్టపరిచారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఫైర్ అయ్యారు గతంలో వైసీపీ పాలనలో ఫీడ్ తయారీ సంస్థల దగ్గర మీ ప్రభుత్వం ఎంత కమీషన్లు తీసుకున్నారో.. అలానే ఇప్పుడూ తీసుకుని ఉంటుందన్న భ్రమలో ఆయన ఉన్నారు..పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చ గానే కనిపిస్తుందని ఘాటుగా స్పందించారు.

**ధరలు పెంచితే నోటీసులు ఇచ్చాం..వెనక్కు తగ్గారు**

ఆక్వా ఫీడ్ ధరల పెంపు విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని మంత్రి స్పష్టం చేశారు. మత్స్యశాఖ కమి షనర్ ద్వారా వెంటనే నోటీసులు జారీ చేశాం. ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోందని తెలుసుకున్న ఫీడ్ కంపెనీలు వెనక్కి తగ్గుతూ ధరల పెంపును ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటన చేశాయి. రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఇవన్నీ కనిపించకుండా రాజకీయ డ్రామాలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. శుక్రవారం ఏపీఎస్ఏడీఏ చట్టంపై కీలక సమావేశం నిర్వహించి ఫీడ్ తయారీ సంస్థలు, రైతులు, అధికారులతో చర్చించి చట్ట ప్రకా రం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.

**గత పాలనలో ఆక్వా రైతులు నష్టపోయారు**

జగన్ పాలనలో ఆక్వా రంగం తీవ్రంగా దెబ్బతిన్నదని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీలు, డీజిల్ ధరలు, రవాణా వ్యయాలు, ఫీడ్ ధరలు పెరిగి రైతులు అప్పుల పాలయ్యారు. ఎన్నో కుటుం బాలు నష్టాలతో కుదేలయ్యాయి. చెరువులు మూతపడ్డాయి. ఎగుమతులు దెబ్బతిన్నాయి. ఫిషరీస్ శాఖను నిర్వీర్యం చేసింది మీ ప్రభుత్వమే అని విమర్శించారు. రూ.1.50లకు యూనిట్ విద్యుత్ ఇస్తామని చెప్పి '10 ఎకరాల పరిమితి', 'జోన్–నాన్ జోన్ వంటి నిబంధనలను పెట్టి ఏ రైతుని కూడా రైతులను ఇబ్బందులకు గురిచేశారు. మీ పాలనలో ఆక్వా రైతుల జీవితాలు బుగ్గిపాలు అయ్యాయని మండిపడ్డారు.

**జోన్ - నాన్ జోన్ విధానాన్ని తొలగించాం**

వైసీపీ ప్రభుత్వం పెట్టిన జోన్ – నాన్ జోన్ విధానాన్ని తొలగిం చి కూటమి ప్రభుత్వం జోన్, నాన్ జోన్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందించేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో ఏపీఎస్ఏడీఏ చట్టం ఉన్నప్పటికీ కేవలం 15 శాతం మాత్రమే రిజిస్ట్రేషన్లు జరిగాయని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలిగించే నిబంధనలను తొలగించి 83 శాతం పైగా రిజిస్ట్రేషన్లు సాధించిందని తెలిపారు. అదేవిధంగా 1.65 లక్షల ఎకరాలను ఆక్వా జోన్ పరిధిలోకి తీసుకువచ్చి రైతులకు సులభంగా లైసెన్సు లు లభించేలా చర్యలు చేపట్టామని వివరించారు. మేత ధరల నియంత్రణ, విద్యుత్ సబ్సిడీ, మార్కెట్ స్థిరీకరణ, కనీస మద్దతు ధరలు, ఆక్వా క్లస్టర్ల అభివృద్ధి, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పం దాల ద్వారా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తోందన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల వల్ల వచ్చిన సమస్యలను ప్రభుత్వం బాధ్యతగా ఎదుర్కొంటోంది. రైతులను రెచ్చగొట్టి రాజ కీయ పబ్బం గడుపుకోవాలని చూడటం మానేయాలని హితవుపలికారు.

# దాతృత్వానికి దక్కిన గౌరవం

- సెమెన్ సెంటర్‌కు కోయ్యాన అప్పారావు పేరు
- అధికారికంగా జీవో జారీ చేసిన ప్రభుత్వం
- 50 ఏళ్ల నిరీక్షణకు ఎట్టకేలకు తెర
- అచ్చెన్న చొరవతో నెరవేరిన కుటుంబ ఆశయం

శ్రీకాకుళం (చైతన్యరథం): దాతలు భూమి ఇస్తే వారి త్యాగాన్ని పది కాలాల పాటు గుర్తుంచుకోవడం ప్రభుత్వాల బాధ్యత. కానీ, ఆ గౌరవం దక్కడానికి ఒక కుటుంబం ఏకంగా ఐదు దశాబ్దాల పాటు నిరీక్షించాల్సి వచ్చింది. 1972లో జరిగిన ఆ మహాదానాని కి ఎట్టకేలకు ఇప్పుడు గుర్తింపు లభించింది.

వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో దశాబ్దాలుగా ఫైళ్లకే పరిమితమైన సమస్య కొలిక్కి వచ్చింది. 1972లో సామాజిక ప్రయోజనం కోసం కోయ్యాన అప్పారావు తనకున్న అత్యంత విలు వైన 1.40 ఎకరాల భూమిని ప్రభుత్వానికి (సెంట్రలైజ్డ్ సెమెన్ కలెక్షన్ సెంటర్ ఏర్పాటుకు) ఉచితంగా అందజేశారు. 1975లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఈ కేంద్రాన్ని ప్రారం భించారు. అయితే ఆ స్థలానికి దాత పేరు పెట్టాలన్న ప్రతిపాదన మాత్రం గత పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల దశాబ్దాలుగా పెండింగ్‌లోనే ఉండిపోయింది. తమ పూర్వీకుల త్యాగానికి గుర్తిం పు దక్కకపోవడంపై వారి కుటుంబసభ్యులు దశాబ్దాలుగా ఆవేదన చెందుతూనే ఉన్నారు.

**ఫైళ్ల దుమ్ము దులిపిన మంత్రి అచ్చెన్న**

ఈ విషయం మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి రాగానే ఆయన యుద్ధప్రాతిపదికన స్పందించారు. 50 ఏళ్ల నాటి పాత రికార్డుల ను, పత్రాలను అధికారుల ద్వారా తెప్పించి స్వయంగా పరిశీలిం చారు. అప్పారావు త్యాగం సామాన్యమైనది కాదని, అటువంటి వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని భావిం చి వెంటనే సంబంధిత శాఖలతో చర్చించారు. మంత్రి పట్టుదలతో ఆ కేంద్రాన్ని "కోయ్యాన అప్పారావు మెమోరియల్ ట్రస్ట్"గా మారు స్తూ ప్రభుత్వం అధికారిక జీవో జారీ చేసింది. తమ తాతల నాటి కల నేడు నెరవేరడంతో అప్పారావు వారసులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. అప్పటి మంత్రి ధర్మాన ప్రసాదరావుతో కాని పనిని రోజుల వ్యవధిలో పరిష్కరించి తమ కుటుంబానికి గౌరవం తెచ్చారని మంత్రి అచ్చెన్నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి దాత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెబుతున్నారు.

# బలిమెల నీటి వినియోగంపై సమీక్ష

- ఆంధ్రా, ఒడిశా అధికారుల సమావేశం
- జలాశయాల్లో నీటి పంపకాలపై ఒప్పందం

సీలేరు (చైతన్యరథం): ఆంధ్రా, ఒడిశా ఉమ్మడి నిర్వహణలో ఉన్న బలిమెల జలాశయం నీటి వినియోగంపై ఇరు రాష్ట్రాల అధి కారులు ఒడిశాలోని ఒనకఢిల్లీలో సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఇరు రాష్ట్రాలు 2025– 2026 నీటి సంవత్సరంలో బలిమెల జలాశయం నుంచి ఎంతె ంత నీటిని వినియోగించుకున్నాయో లెక్కించారు. ఈ నీటి సంవత్సరంలో ఏప్రిల్ 2026 నాటికి ఒడిశా 77.3178 టీఎంసీల నీటిని వినియోగించుకున్నట్టు, ఆంధ్రా తన వాటాగా ఏప్రిల్ 2026 నాటికి 57.7851 టీఎంసీల నీటిని వినియోగించుకున్నట్టు లెక్కలు కట్టారు. దీని ప్రకారం ఇప్పటి వరకు ఒడిశా.. ఆంధ్రా కంటే 19.5327 టీఎంసీల నీటిని అధికంగా వినియోగించుకున్నట్టు తేల్చారు. ప్రస్తుతం బలిమెలలో 37.27 టీఎంసీలు, జోలాపుట్టులో 6.6312 టీఎంసీల నిల్వలు ఉన్నాయి. ఈ నెలాఖరు నాటికి బలిమెలకు నదీ పరివాహక ప్రాంతం నుంచి ఒక టీఎంసీ నీటి నిల్వలు చేరతాయని, జోలా పుట్టుకు 0.90 టీఎంసీల నీటి నిల్వలు వచ్చి చేరతాయని, వీటన్నింటితో కలిపి బలిమెల, జోలాపుట్టుల్లో మొత్తంగా 45. 8012 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నట్టు లెక్కలు కట్టారు. ఇందులో ఏపీ వాటాగా 32.66695 టీఎంసీలు, ఒడిశా వాటాగా 13.13425 టీఎంసీలుగా పంపకాలు జరిపారు. ప్రస్తుతం విద్యు త్ డిమాండ్, ఇరిగేషన్ అవసరాల నిమిత్తం ఆంధ్రా ఆరు వేల క్యూసెక్కులు, ఒడిశా 3,100 క్యూసెక్కుల నీటిని వినియోగించు కోవడానికి ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య ఒప్పందం కుదిరింది.

# ఈ ఘనత మరిన్ని విజయాలకు ఆరంభం కావాలి



- కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- ప్రభుత్వ పాఠశాలల టెన్త్ టాపర్లకు సన్మానం

మంగళగిరి (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్త మ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో సన్మాన కార్యక్రమం జరిగింది. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలపాటి రాజంద్రప్రసాద్ హాజరయ్యారు. పెమ్మసాని మాట్లాడు తూ ప్రభుత్వ బడుల్లో చదివిన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని ఈ విజయాలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. విద్యారంగంలో మంత్రి లోకేష్ సంస్కరణలతో ఇది సాధ్యమైందని తెలిపారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్‌లో మొదటి 10 స్థానాల్లో నిలిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, హెచ్‌ఎంలను సన్మానించారు. 65 మందికి ఒక్కొక్కరికి రూ.5000 నగదు ప్రోత్సాహం, లెదర్ బ్యాగ్, పెన్ను, ప్రశంసాపత్రం అందజేశారు. ఉమ్మడి జిల్లాలో 100 శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల 62 మంది హెచ్‌ఎంలను సన్మానించారు. పరుచూరి అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, బత్తుల శ్రీనివాస రావు, ఎన్నారై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్‌బాబు, ఆర్జేడీ నాగమణి, ఆయా జిల్లాల డీఈవోలు పాల్గొన్నారు.

# శ్రీవాణి ట్రస్ట్‌లో వైసీపీ పాపాలను కడుగుతున్న కూటమి ప్రభుత్వం

- **దళారుల వ్యవస్థను గుర్తించి, అరికట్టింది కూడా కూటమి ప్రభుత్వమే**
- **వైసీపీ పెద్దలకు హిందూ మతంపై గౌరవం లేదు**
- **ఆలయాల ధ్వంసం తప్ప వైసీపీ ప్రభుత్వం ఒక్క కొత్త ఆలయాన్ని కూడా నిర్మించలేదు**
- **రాష్ట్రం ప్రశాంతంగా ఉండటం ఆ పార్టీకి నచ్చటం లేదు**
- **బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్**



మంగళగిరి (చైతన్యరథం): శ్రీవాణి ట్రస్ట్ పేరుతో గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న అవకతవకలను కూటమి ప్రభుత్వం బయటపెడుతోందని బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్ పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్, వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లు, ఇంజనీరింగ్ పనులు, ప్రసాదాల ముడి సరుకుల కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటు చేసి దాన్ని దోపిడీకి వేదికగా మార్చిందని ఆరోపించారు. ప్రైవేట్ వ్యక్తులు, ట్రావెల్ ఏజెన్సీలకు అనుమతులు ఇచ్చి భక్తుల విశ్వాసాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. రశీదులు లేకుండా వసూళ్లు జరిపి, స్వామివారి పేరుతో దోపిడీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాలు భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకలని, కానీ గత ప్రభుత్వం దేవుడి సొమ్మును దుర్వినియోగం చేస్తూ వ్యవస్థలను భ్రష్టుపట్టించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీవాణి ట్రస్ట్‌ను ఆన్‌లైన్ విధానంలోకి తీసుకువచ్చి పారదర్శకత తీసుకొచ్చిందని తెలిపారు. ఈ మార్పుల వల్లే అక్రమాలకు పాల్పడుతున్న ట్రావెల్ ఏజెన్సీలు, దళారులను గుర్తించి చర్యలు తీసుకోగలిగామని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలతో వైసీపీ హయాంలో పెరిగిపోయిన దళారుల వ్యవస్థ వెలుగులోకి వస్తోందన్నారు. గతంలో అధికార అండతో వ్యవహరించిన మధ్యవర్తులు ఇప్పుడు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ కాలంలో వీఐపీలకు ప్రాధాన్యం పెరిగి, సామాన్య భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉన్న సందర్భాల్లో కూటమి ప్రభుత్వం వీఐపీ దర్శనాలను తగ్గిస్తూ సామాన్య భక్తులకు అవకాశం కల్పిస్తోందన్నారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులతో కొత్తగా దేవాలయాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భక్తులు కోరిన ప్రాంతాల్లో ఆలయాలు నిర్మిస్తామని... ముఖ్యంగా బీసీ, ఎస్సీ కాలనీల్లో ఆలయాలను నిర్మించి వాటిని ఆధ్యాత్మిక కేంద్రాలుగా, విద్యా అవగాహన కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

**జగన్ మతంపై స్పష్టత ఇవ్వాలి**

వైసీపీ నాయకత్వానికి హిందూ ధర్మంపై గౌరవం లేదని బుచ్చి రాంప్రసాద్ విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తన సీబీఐ చార్జిషీట్‌లో క్రిస్టియన్‌గా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. వివాహ శుభలేఖలు, వైఎస్సార్ అంత్యక్రియలు కూడా క్రిస్టియన్ సంప్రదాయంలో జరిగాయన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం అన్ని మతాలను ఉపయోగించుకుంటూ బయట హిందూ వేషధారణతో కనిపిస్తూ లోపల హిందూ ధర్మంపై వ్యతిరేక భావన పెంచుతున్నారని ఆరోపించారు. జగన్ తన మతంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**భూ వివాదాలపై విచారణ**

వైసీపీ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కంటే ఆలయాల ధ్వంసానికి కారణమైందని విమర్శించారు. శ్రీవాణి ట్రస్ట్ నిధుల లెక్క చెప్పమంటే వైసీపీ నాయకులు ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. వైసీపీ హయాంలో తిరుపతిలో భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా కేటాయించిన తాజ్ హోటల్ స్థలాన్ని రద్దు చేసి ప్రత్యామ్నాయ స్థలం కేటాయించామని తెలిపారు. ఓరియన్ హోటల్, అన్నమయ్య సెంటర్ పరిసర ప్రాంతాల్లో జరిగిన భూ వివాదాలపై విచారణ కొనసాగుతోందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరుమల లడ్డూలో నెయ్యి కల్తీ వ్యవహారం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, దేవుడికి జరిగిన అపచారానికి ప్రజలే తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. దేవుడి సొమ్మును దుర్వినియోగం చేసిన వారికి భవిష్యత్తులో ప్రజలు మరింత గట్టిగా బుద్ధి చెప్తారన్నారు.

చంద్రబాబుకి వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉన్నాయని, అలిపిరి ఘటన నుంచి బయటపడ్డ తర్వాత ఆయన తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారని గుర్తు చేశారు. సర్వమత సమభావంతో కూటమి ప్రభుత్వం అన్ని మతాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తులకు జవాబుదారీతనంతో ముందుకు సాగుతోందని బుచ్చిరాంప్రసాద్ చెప్పారు.

# రికార్డులు మార్చి ఇంటి నుంచి గెంటేసింది

- **కోడలి బాగోతంపై గ్రీవెన్స్‌లో అత్త ఫిర్యాదు**
- **సాగు భూమిలో అక్రమార్కుల హల్చల్... అడ్డుకుంటే వేధింపులు**
- **లే-అవుట్ పర్మిషన్ల కోసం పాత బాట మూసివేత.. సర్వేయర్ల తీరుపై ఫిర్యాదు**
- **అర్జీలు స్వీకరించిన ఏపీ ఆయిల్‌ఫెడ్ చైర్మన్ గండి బాబ్జీ, ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట శివ ప్రసాద్**
- **సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**





మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజా వినతుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి ఏపీ ఆయిల్‌ఫెడ్ చైర్మన్ గండి బాబ్జీ, ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట శివప్రసాద్ వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

ఏలూరు జిల్లా కుక్కనూరు మండలం ముత్యాలపాడుకు చెందిన పిడియాల సూరమ్మ అర్జీ... ఇరవై ఏళ్ల క్రితమే డబ్బులతో పుట్టింటికి వెళ్లిపోయిన నా కోడలు (దుర్గ) నా కుమారుడు 2017లో మరణించినప్పుడు కేవలం ఇన్సూరెన్స్ డబ్బుల కోసం వచ్చింది. శవం ముందు ధర్నా చేసి కనీసం కర్మకాండలు కూడా నిర్వహించకుండా వెళ్లిపోయింది. 45 ఏళ్ల క్రితం నిర్మించుకున్న ఇంటికి నాకు తెలియకుండానే మరో నంబరుతో ఇంటి పన్ను రికార్డులు సృష్టించింది. 2023 అక్టోబర్‌లో నన్ను కొట్టి ఇంటి నుంచి గెంటేసింది. ఈ అన్యాయంపై ఆర్డీవో కోర్టులో కేసు వేయగా విచారణ జరిపి రిపోర్ట్ ఇవ్వాలని తహసీల్దారుని ఆదేశించినా ఏడాది కాలం తాత్సారం చేశారు. చివరకు కలెక్టర్ జోక్యం చేసుకుని అడిగితే తప్ప రిపోర్ట్ ఇవ్వలేదు. తహసీల్దారు క్షేత్రస్థాయి వాస్తవాలను దాచిపెట్టి కోడలు దుర్గకు అనుకూలంగా తప్పుడు పత్రాలను సృష్టించి రిపోర్ట్ ఇచ్చారు. నాకు న్యాయం చేయడంలో ఆర్డీవో కూడా విఫలమయ్యారు. కావున చర్యలు తీసుకోని సమస్యను పరిష్కరించాలని విన్నవించాడు.

వైఎస్సార్ కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం లింగాలదిన్నెపల్లి గ్రామానికి చెందిన నాగేశ్వరి వినతి... మల్లెపల్లె పొలాల పరిధిలోని సర్వే నెం.445/2లో నాకు 4.07 ఎకరాల సాగు భూమి ఉంది. తెలుగు గంగ ఎడమ కాలువ నుంచి వెళ్లే ఈ పురాతన సాగుబాటను భూమారెడ్డి రవీంద్ర, నరసింహారెడ్డి, ఇతరులు కలిసి ఆక్రమించుకున్నారు. పొలం గుండా నిబంధన లకు విరుద్ధంగా అనేక కొత్తదారులు తీసి అక్రమంగా వాహనాలు నడుపుతున్నారు. ఈ సమస్యపై గతంలో కలెక్టర్, ఆర్డీవోలకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. స్థానిక అధికారులు, పోలీసులు అక్రమార్కులకే కొమ్ముకాస్తున్నారు. మా ఫిర్యాదులను ఏమాత్రం పట్టించుకోవట్లేదు.

నంద్యాల జిల్లా పెద్దకొట్టాలకు చెందిన రామోజీరావు విన్నపం...బిల్లాలాపురం గ్రామ పరిధిలోని సర్వే నెం.15, 16 మీదుగా సుమారు 60 సంవత్సరాలకు పైగా రైతులకు రాకపోకల కోసం రస్తా అందుబాటులో ఉంది. సదరు సర్వే నెంబర్లలో లే-అవుట్ అనుమతులు మంజూరైన నేపథ్యంలో రైతులు పొలాలకు వెళ్లే ఈ పాత బాటను మూసివేస్తూ అడ్డంగా కంచె నిర్మించారు. దీంతో సాగు పనులకు వెళ్లే రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించకుండా సర్వేయర్లు బాటను తొలగించేలా వ్యవహరించారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. మూసివేసిన కంచెను తక్షణం తొలగించి సాగుబాటను పునరుద్ధరించాలని, సరిహద్దులను స్పష్టంగా నిర్ణయించి రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరాడు.

మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలం దేవరాజుగట్టుకి చెందిన శ్రీనివాసరావు అర్జీ... మా గ్రామంలో నాకు సర్వే నెం.105/2లో 1.62 సెంట్లు భూమి ఉంది. దీనిని తహసీల్దారు, వీఆర్వో లింగాల అబ్రహాం పేరు మీద ఆన్‌లైన్ చేశారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలూ లేవు.

నంద్యాల జిల్లా గోస్పాడు మండలం చింతకుంటకు చెందిన చిన్న ఉసేనయ్య అర్జీ... మా గ్రామం నుంచి జూలైపల్లె వరకు ఉన్న పాత పీడబ్ల్యుడీ సాగునీటి కాలువను కొందరు స్వార్థపరులు పూడ్చివేశారు. దీంతో వేల ఎకరాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. కాలువ నీరు రాకపోవడంతో రైతులు గత్యంతరం లేక మోటార్ల ద్వారా నీటిని తోడుకుంటున్నారు. అవి కూడా సరిగా పనిచేయకపోవడంతో చేతికి అందాల్సిన జొన్న వంటి పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయి. సర్వే నెం.19/1, 19/3 పరిధిలోని 2.54 ఎకరాలు, 3.06 ఎకరాల విస్తీర్ణంలోని భూములకు నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సమస్యపై గతంలో అనేకసార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఎవరూ స్పందించట్లేదు. సర్వే చేస్తామని చెప్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవట్లేదు.

పై వాటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరారు. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని ఇంకొందరు అభ్యర్థనలు అందించారు.

# దివ్యాంగుల సిట్టింగ్ వాలీబాల్‌లో స్వర్ణం

**జాతీయ స్థాయి పోటీల్లో ఘనత - జట్లను అభినందించిన మంత్రి దుర్గేష్**



అమరావతి (చైతన్యరథం): ఉత్తర్ ప్రదేశ్‌లోని మీరట్ వేదికగా ఫిబ్రవరి 25 నుంచి 28వ తేదీ వరకు జరిగిన దివ్యాంగుల సిట్టింగ్ వాలీబాల్ జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో సంబంధిత టీం మంత్రి కందుల దుర్గేష్‌ను వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్‌లోని పేషీలో గురువారం కలిసింది.

పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఐదేళ్ల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ ఛాంపియన్ షిప్‌గా నిలిచిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పురుషులు, మహిళల జట్లను మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. PVAAP ప్రెసిడెంట్ బోడపాటి శివదత్ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైకల్యాన్ని జయించి క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర కీర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేస్తున్న క్రీడాకారుల కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బోడపాటి శివదత్, ఇతర అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పత్రికలో చిన్నోడి ఘనత




**నోబుల్ వరల్డ్ రికార్డ్ ధృవీకరణ**

నల్లజర్ల(చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా ఘంటావారి గూడెంకు చెందిన రెండున్నరేళ్ల చిన్నోడు మౌర్య వీరబత్తిన సాధించిన "నోబుల్ వరల్డ్ రికార్డు"ను ధృవీకరిస్తూ నోబుల్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. ఈ మేరకు సంస్థ అధికారిక అంతర్జాతీయ పత్రిక "నాన్-ఒలింపిక్ టైమ్స్"లో మౌర్య ఫొటోతో సహా రికార్డు వివరాలను ప్రచురించింది. ఈ అధికారిక ప్రకటనలోని అంశాలను గురించి మౌర్య తల్లి రాణీ గురువారం మీడియాకు వివరించింది. కేవలం 57 సెకన్లలో భారత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో సహా ఉత్తర, దక్షిణ అమెరికా దేశాల పేర్లను వల్లె వేయడం ద్వారా ఈ ప్రపంచ రికార్డు తన కుమారుడు మౌర్యకు దక్కిందని గర్వంగా చెప్పారు. కాగా నోబుల్ సంస్థ విడుదల చేసిన అధికారిక ఫొటోల్లో గోపా లపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మౌర్య వీరబత్తినకి వరల్డ్ రికార్డు సర్టిఫికెట్, మెడల్ అందజేస్తున్న దృశ్యాలు ఉన్నాయి. కుటుంబ సభ్యులు, ప్రముఖులతో కలిసి మౌర్య దిగిన గ్రూప్ ఫొటోలను కూడా నాన్ ఒలంపిక్స్ టైమ్స్ అంతర్జాతీయ పత్రికలో నోబుల్ సంస్థ ప్రచురించింది.



# 8 గంటల్లోనే 80 వేల మంది దర్శనం

**- కమాండ్ కంట్రోల్‌తో భక్తుల రద్దీ నియంత్రణ**

**- ఆధునిక సాంకేతికతో మెరుగైన వ్యవస్థ**

తిరుపతి (చైతన్యరథం): వేసవి సెలవుల కారణంగా తిరుమల కొండ భక్తులతో కిక్కిరిసిపోతోంది. కానీ, గతంలోలా కిలోమీటర్ల మేర క్యూలైన్లు లేవు. కారణం టీటీడీకి అందిన ఆధునిక సాంకేతికత. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కేంద్రంగా సాగుతున్న పర్యవేక్షణతో శ్రీవారి దర్శన వ్యవస్థలో మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో 80 వేలమంది భక్తులు ఉన్నప్పుడు సర్వదర్శనానికి కనీసం 18-24 గంటలకు పైగా సమయం పట్టేది. ఇప్పుడు అదే సంఖ్యలో భక్తులు ఉన్నా 8 గంటల్లోనే దర్శనం పూర్తవుతోంది. ఈ నెల 2న 91,005 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా వారందరికీ 12 గంటల్లోనే దర్శనం కల్పించారు. దాదాపు 65 శాతం మంది భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించిన 3-4 గంటల్లోనే దర్శనం పూర్తిచేసుకుని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దర్శనం త్వరగా పూర్తవడంతో భక్తులు వెంటనే గదులు ఖాళీ చేస్తున్నారు. దీంతో కొత్తగా వచ్చే భక్తులకు గదుల లభ్యత పెరిగింది. అన్నప్రసాదం, విద్యుత్, తాగునీరు వంటి వనరుల వినియోగంపై భారం తగ్గింది.

# తెలుగు నేల భాగ్యవిధాత!!

## 1803 మే 15న జల శిల్పి సర్ ఆర్థర్ కాటన్ జయంతి సందర్భంగా..

సర్ ఆర్థర్ కాటన్ సాగునీటి రంగ పితామహుడిగా, ముఖ్యంగా గోదావరి-కృష్ణా డెల్టాల సృష్టికర్తగా చిరస్మరణీయుడు. ప్రకృతి ప్రసాదించిన జలధారలకు అడ్డుకట్ట వేసి ఎడారిలా మారిన నేలను పచ్చని పైరులతో కళకళలాడించిన అపర భగీరథుడు. అలుపెరగని అన్వేషి. అసాధారణ ఇంజనీరింగ్ నైపుణ్యం కలగలసిన అద్భుతం. ఆయన నిర్మించిన ఆనకట్టలు కేవలం రాళ్లు, ఇసుకతో కట్టిన కట్టడాలు కావు -కోట్లాది రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆలయాలు. తెలుగు నేల గుండె చప్పుడై, గోదావరి-కృష్ణా డెల్టాలలో పండుతున్న ప్రతి గింజపైనా తన సంతకాన్ని ముద్రించిన జల శిల్పి కాటన్.

సర్ ఆర్థర్ కాటన్ 1803 మే 15న ఇంగ్లాండ్‌లో జన్మించారు. అడిస్‌కాంబ్ మిలిటరీ కాలేజీలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి, 18 ఏళ్ల వయసులోనే మద్రాస్ ఇంజనీర్‌గా చేరారు. 1821లో భారతదేశానికి వచ్చి, ఇక్కడి నదుల తీరును, వ్యవసాయ దుస్థితిని లోతుగా పరిశీలించారు. 1830 ప్రాంతంనాటికి అతివృష్టి, అనావృష్టి, వరదలు, తుఫాన్లతో గోదావరి ప్రాంతాలలో తీవ్ర దుర్భిక్షం తాండవిస్తున్న రోజులలో -ఇందుకు నీటి కొరత కాదు, నీటి నిర్వహణ లోపమే కారణమని గుర్తించి ఆయన జల విప్లవ ఆలోచనలకు శ్రీకారం చుట్టారు. గోదావరి నదినుంచి ప్రతి ఏడాది లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలిసిపోతుందని గమనించిన కాటన్, గోదావరిపై ఆనకట్ట నిర్మాణ ప్రతిపాదన చేసి వ్యవసాయ విప్లవానికి నాంది పలికారు. బ్రిటీష్ పాలనలో ఉన్నప్పటికీ భారత రైతు గుండె చప్పుడు విన్న మహానుభావుడు ఆయన. జీవనదులపై ఆనకట్టలు కట్టి జనజీవన సౌభాగ్యానికి వినియోగించడం ప్రభుత్వ ధర్మమని బ్రిటీష్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించిన మహోన్నత ఇంజనీర్. కరువు కాటకాల జీవన్మరణ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో లాభనష్టాలు బేరీజు వేయడం తగదని హెచ్చరించిన మానవతావాది కాటన్ దొర.

1789లో ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారి టోపింగ్ గోదావరి తీర ప్రాంతాన్ని సర్వే చేసి ఆనకట్ట నిర్మాణాన్ని ప్రతిపాదించాడు. ఆ ప్రతిపాదన బుట్టదాఖలైంది. తర్వాత 1844లో ఆ ప్రాంత పరిశీలనకు స్పెషల్ కమిషనర్ హెన్రీ మాంట్‌గొమెరీని పంపింది ప్రభుత్వం. ఆయన సమగ్ర పరిశీలన జరిపి గోదావరి నదిపై ఆనకట్ట నిర్మాణమే పరిష్కార మార్గమని సూచించారు. ఆ నిర్మాణానికి సమర్థుడైన ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ అని నివేదికలో పేర్కొన్నారు. ప్రెసిడెన్సీ ప్రభుత్వం అనేక తర్జనభర్జనల తర్వాత మాంట్‌గొమెరీ సిఫారసే మేలని భావించి, సర్ ఆర్థర్ కాటన్‌ను గోదావరిపై ఆనకట్ట నిర్మాణానికి నియమించింది. సర్ ఆర్థర్ కాటన్ పాపికొండల దగ్గరినుంచి సాగర సంగమం వరకు నదీ తీరాన్ని, ప్రవాహ పరిస్థితులను సర్వే చేశారు. ఈ పని అంతా గుర్రంపై ప్రయాణం చేసి రెండేళ్లలో పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ప్రెసిడెన్సీ ప్రభుత్వం ఆ నివేదికను పరిశీలించి, ఇంజనీరింగ్, రెవెన్యూ, ఆర్థిక శాఖల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత లండన్‌లోని ఈస్ట్ ఇండియా కంపెనీ కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్‌కు పంపింది. వారు ఆనకట్ట నిర్మాణానికి ఆమోదం తెలిపారు.

1847 జనవరిలో కాటన్ ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మాణాన్ని ప్రారంభించి రాత్రింబగళ్లు శ్రమించారు. అశ్వం వాహనంగా, అరటి పళ్లు ఆహారంగా తీసుకుంటూ, గోదావరి పరీవాహక ప్రాంతాల నదీగర్భంలోని వైవిధ్య స్థితిగతులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆనకట్టకు రూపకల్పన చేశారు. ఆ రోజులలో మౌలిక సదుపాయాలు లేవు. సిమెంటు-స్టీలు వంటి నిర్మాణ సామగ్రి లేదు. అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులూ లేరు. అలాంటి పరిస్థితుల్లో తరచూ వరదలొచ్చే నీటిలో నాలుగు నదీ పాయలపై బండరాళ్లు పేర్చి ఆనకట్ట కట్టాల్సిన సవాలు ఎదుర్కొన్నారు. రాళ్లు రవాణా చేయడానికి నదిలో పని ప్రాంతాలకు చేర్చేందుకు పడవలను తయారు చేయించారు.

కేవలం ఐదేళ్లలో.. అత్యంత తక్కువ ఖర్చుతో మహానిర్మాణాన్ని పూర్తి చేశారు. 10,000 మంది శ్రామికులు, 500 మంది వడ్రంగులు, 500 మంది కమ్మరులు, ఎందరో కష్టపడే ఉద్యోగులు -ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ రాత్రింబగళ్లు శ్రమించారు. ఆధునిక పరికరాలు, వసతులు, రవాణా, కనీస భోజన ఏర్పాట్లు లేని ఆ రోజులలో గుర్రంపై మైళ్లకొద్దీ తిరుగుతూ శక్తివంచన లేకుండా కష్టపడిన త్యాగధనుడు కాటన్. ధవళేశ్వరం బ్యారేజ్ నిర్మాణంతో లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చి గోదావరి డెల్టా సస్యశ్యామలమైంది. రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడింది. ఆంధ్రప్రదేశ్ "అన్నపూర్ణ"గా గుర్తింపు పొందింది.

గోదావరి నదిపై ధవళేశ్వరం ఆనకట్ట విజయంతో ఆగిపోకుండా కృష్ణా నదిపై కూడా ఆనకట్ట నిర్మాణానికి ఆయన మార్గనిర్దేశం చేశారు. 1832-33 సంవత్సరాలలో వచ్చిన నందన కరువు (దీన్నే గుంటూరు కరువు అంటారు) విపరీత ప్రకృతి వైపరీత్యంతో తెలుగు ప్రజలను అతలాకుతలం చేసింది. ఘోరమైన కరువు కాటకాలతో, త్రాగునీరు కూడా లేక 3 లక్షలమంది ప్రజలు, 2 లక్షలకు పైగా పశువులు మృత్యువాతపడ్డాయి. నాటి కృష్ణా, గుంటూరు జిల్లాలు పీనుగుల కుప్పలుగా మారాయి. 1852లో ధవళేశ్వరం ఆనకట్ట పూర్తయిన వెంటనే కాటన్ కృష్ణా నదిపై ఆనకట్టకు ప్రణాళికలు సిద్ధం చేశారు. 1852-1855 మధ్య కాటన్ పర్యవేక్షణలో కృష్ణా ఆనకట్ట నిర్మించబడింది. 1952లో పాత ఆనకట్ట కొట్టుకుపోవడంతో, దాని స్థానంలో ప్రస్తుతమున్న ప్రకాశం బ్యారేజీని 1957లో నిర్మించారు. దీనికి ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు పేరు పెట్టారు. దీని ద్వారా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల్లో సుమారు 13 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది.

సర్ ఆర్థర్ కాటన్ కేవలం ఒక అధికారిగా మాత్రమే కాకుండా ఈ ప్రాంత ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించారు. ఆయన నిర్మించిన ఆనకట్టలు నేటికీ చెక్కుచెదరకుండా ఉండి ఆధునిక ఇంజనీర్లకు పాఠాలు నేర్పుతున్నాయి. ఒక విదేశీయుడై ఉండి కూడా తెలుగు నేలపై ఇంతటి మమకారం చూపిన సర్ ఆర్థర్ కాటన్ తెలుగు ప్రజల పాలిట జల దైవం. గోదావరి జిల్లాల్లో ఇప్పటికీ ఆయనను దేవుడిలా పూజిస్తారు. ఆయన నిర్మించినవి ఆనకట్టలు కావు - అవి రైతుల ఆశల ఆలయాలు. తెలుగు నేలను కరువు రక్కసి నుంచి కాపాడి, వ్యవసాయ సంపదతో కళకళలాడే అన్నపూర్ణగా మార్చిన ఆ మహనీయుడికి శతకోటి వందనాలు. గోదావరి గలగలల్లో, పచ్చని పల్లెసీమల్లో, అన్నదాతల ఆనందంలో సర్ ఆర్థర్ కాటన్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. అందుకే తెలుగు ప్రజలు ఆయనను తెలుగు నేల భాగ్యవిధాతగా గౌరవిస్తారు.

- నీరుకొండ ప్రసాద్

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి



విజయనగరం (చైతన్యరథం): నియోజకవర్గానికి చెందిన ఏడు మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు కాబడిన రూ.3,92,775 విలువైన చెక్కులను గురువారం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు వారి క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ... ఆరోగ్య రీత్యా ఎదుర్కొంటున్న మా కష్టాలను ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు దృష్టికి తీసుకురాగానే వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మాకు ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యేకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.



# పేదల పాలిట వరం సీఎంఆర్ఎఫ్

● లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గణబాబు



విశాఖపట్నం (చైతన్యరథం): అత్యవస సమయంలో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకునే పేదలకు ముఖ్యమంత్రి సహయనిధి నుంచి లభించే సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో ఊరటను కలిగిస్తున్నాయని విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు వ్యాఖ్యానించారు. గురువారం స్థానిక వార్డులో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యమని, అనారోగ్యం పాలైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కష్టకాలంలో ఆదుకుంటానని ఇచ్చిన మాట ప్రకారం, ఒక 'పెద్దకొడుకు'గా ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే గణబాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ పెంటకోట అజయ్ బాబు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులను సన్మానించిన గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు



విజయనగరం (చైతన్యరథం): మండలం ద్వారపూడి గ్రామం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ఫలితాలలో మొదటి స్థానం పొందిన విద్యార్థి పతివాడ జస్వంత్ (555 మార్కులు), రెండవ స్థానం వచ్చిన మూడడ్ల యుగంధర్, కర్రోతు ధనుష్ (582 మార్కులు( లను గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు అభినందించారు. జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ బొద్దుల నర్సింగరావు సదరు పాఠశాలలలో పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో ఇచ్చిన మాట ప్రకారం ముగ్గురు విద్యార్థులను గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజుని కలవడానికి గోవా 13వ తేదీన విమానంలో తీసుకువెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ముగ్గురు విద్యార్థులను పూసపాటి అశోక్ గజపతి రాజు అభినందించారు. విజయనగరం రాజసాహెబ్ పీవీజీ రాజు చరిత్ర పుస్తకాలపై సంతకాలు చేసి విద్యార్థులకు బహుమతిగా ఇచ్చారు. లోక్‌భవన్‌ను విద్యార్థులకు దగ్గరుండి చూపించారు. ఇటీవల విద్య శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా విద్యార్థి కర్రోతు ధనుష్ వ్యవహరించారని తెలుసుకుని విద్యార్థిని అభినందించారు. నారా లోకేష్ చేసిన ఈ ప్రయత్నం బాగుందని, విద్యార్థులు అన్ని విషయాలను బాగా తెలుసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. సదరు విద్యార్థులతో గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు, ఆయన సతీమణి సునీల గజపతి రాజుతో కలిసి లోక్‌భవన్‌లో మధ్యాహ్నం భోజనం చేశారు.

# ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హెూమ్... వారికి మాత్రమేనా?



అమరావతి (చైతన్యరథం): దేశ ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు మంత్రం పాటించాల్సిందే అంటున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం తప్పదని.. ప్రజలు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బంగారం కొనుగోలు, ఇంధనం పొదుపు, వర్క్ ఫ్రం హోమ్ విధానం సహా కొన్ని సూచనలు చేశారు. ప్రధాని మోదీ వ్యాఖ్యల తర్వాత దేశవ్యాప్తంగా మళ్లీ వర్క్ ఫ్రం హోమ్ అంశం తెరపైకి వచ్చింది. కరోనా సమయంలో వినిపించిన ఈ వర్క్ ఫ్రం హోమ్ విధానం.. మళ్లీ పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా వినాల్సి వచ్చింది. ప్రధాని మోదీ సూచనల తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా వర్క్ ఫ్రం అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని చంద్రబాబు ప్రస్తావించారు. ఈ వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని ప్రభుత్వ రంగంలోనూ అమలు చేస్తామన్నారు. త్వరలోనే ప్రపంచం మొత్తం ఇంట్లో కూర్చొని పనిచేసే పరిస్థితి రాబోతోందన్నారు. స్థానికంగా ఉన్న ప్రతి అవకాశాన్నీ అందిపుచ్చుకునేలా ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు పరోక్షంగా ఇంధన సంక్షోభం నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్, హైబ్రిడ్ విధానం అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. అలాగే టెలీ, వీడియో కాన్ఫరెన్స్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలంటున్నారు. దీంతో ఏపీలో వర్క్ ఫ్రం హోమ్ అంశం తెరపైకి వచ్చింది. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్‌ను అమలు చేసే ప్రతిపాదనల్ని పరిశీలిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. త్వరలోనే మార్గదర్శకాలను రూపొందించే అవకాశం ఉందంటున్నారు. ఇంటి నుంచి పనిచేసేందుకు వీలున్న ఉద్యోగులు, కచ్చితంగా ప్రభుత్వ కార్యాలయాలకు రావాల్సిన వారిని విభజించే అవకాశం ఉందంటున్నారు. వీలున్న ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్‌తో పాటుగా హైబ్రిడ్ విధానంలో ఒకరోజు ఇంట్లో, మరో రోజు ఆఫీసుకు వచ్చి పనిచేసే అంశాలను కూడా పరిశీలిస్తున్నారని తెలుస్తోంది. గురువారం జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి.. త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటారనే చర్చ జరుగుతోంది. ప్రధాని మోదీ పిలుపుతో చంద్రబాబు స్వయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ బాటలో సీఎం చంద్రబాబు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా తన కాన్వాయ్‌ను సగానికి కుదిస్తున్నట్లు చెప్పారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వాహనాలను సగానికి తగ్గించాలని చంద్రబాబు సూచించారు.

# ఏపీలో మరో కొత్త రైల్వే లైన్‌కు మోక్షం... మచిలీపట్నం టు రేపల్లెకు లైన్



మచిలీపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వే ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా పట్టాలెక్కుతున్నాయి.. ఎన్నో ఏళ్లుగా పేపర్లకు పరిమితమైన ప్రాజెక్టులకు కూడా మోక్షం కలుగుతోంది. దశాబ్దాలుగా కలగా మిగిలిన మచిలీపట్నం-రేపల్లె కొత్త రైల్వేలైన్ నిజం కాబోతోంది.. రూ.2,816 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. మచిలీపట్నం-రేపల్లె కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే రైల్వే బోర్డు అనుమతితో ఫైనల్ లోకేషన్ సర్వేతో పాటుగా డీపీఆర్‌ను కేంద్రానికి అందించారు. కేంద్ర కేబినెట్ త్వరలోనే ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలపనుంది. ఇప్పటికే మచిలీపట్నం- రేపల్లె రైల్వేలైనుకు సంబంధించి సర్వే పూర్తిచేసి డీపీఆర్‌ను రైల్వే బోర్డు ఆమోదానికి పంపినట్లు మచిలీపట్నం ఎంపీ బాలశౌరి తెలిపారు. త్వరలోనే కేంద్ర కేబినెట్ ఆమోదం తెలియజేయగానే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇప్పటికే రైల్వేశాఖ అట్లాస్‌లో సర్వే రూట్ మ్యాప్‌ను అధికారికంగా అప్‌లోడ్ చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ఆమోదించేందుకు సహకరించని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రైల్వే అధికారులకు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ ప్రాజెక్టు కోసం ఈ రూట్‌లోని ప్రజలు ఎదురు చూస్తున్నారు. మచిలీపట్నం ఎంపీ బాలశౌరి లోక్‌సభలో ఈ రైల్వే లైన్ అంశాన్ని ప్రస్తావించారు.. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కూడా కలిసి పనులు చేపట్టాలని కోరారు. మొత్తానికి కొత్త రైల్వే లైన్ పట్టాలెక్కబోతోంది. మచిలీపట్నం టు రేపల్లె మొత్తం 47.60 కిలోమీటర్లు రైల్వే లైన్ ప్లాన్ చేశారు.. అలాగే మొత్తం 70 బ్రిడ్జిలు, 24 అండర్ బ్రిడ్జిలు నిర్మించనున్నారు. కొత్త రైల్వే లైన్‌లో పెనుమూడి, అవనిగడ్డ, మోపిదేవి, చల్లపల్లి, మాజేరు, రుద్రవరం సహా మొత్తం ఆరు రైల్వే స్టేషన్లను ప్రతిపాదించారు. నాలుగేళ్లలో ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త రైల్వే లైన్ మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తయ్యేలోపు అందుబాటులోకి వస్తే చాలా ఉపయోగంగా ఉంటుందని చెబుతున్నారు. ఈ రైల్వే లైన్‌లో సరుకు రవాణా కూడా సులభతరం అవుతుందంటున్నారు. అలాగే విజయవాడ జంక్షన్‌పై చాలా వరకు భారం తగ్గుతుందని చెబుతున్నారు. ఈ రైల్వే లైన్ పూర్తిచేస్తే కోల్‌కతా-చెనై రూట్‌లో నడిచే రైళ్లు మచిలీపట్నం మీదుగా వెళితే 55 కిలోమీటర్ల దూరం తగ్గడంతో పాటుగా విజయవాడ జంక్షన్‌పై భారం తగ్గుతుంది అంటున్నారు. ముఖ్యంగా తీర ప్రాంతంలో కీలకమైన లైనుగా మారనుంది. మొత్తం మీద మచిలీపట్నం-రేపల్లె కొత్త రైల్వే లైన్ త్వరలోనే పట్టాలెక్కబోతుందని స్థానికులు ఆనందంలో ఉన్నారు.

# పిడుగుపాటుతో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే శిరీషాదేవి

● పిడుగులతో కూడిన వర్షాలుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రంపచోడవరం (చైతన్యరథం): పిడుగులు ద్వారా సంభవించే ప్రమాదాలు మన్యంలో పెరుగుతుండటం బాధా కరమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. మారేడుమిల్లి మండలం ఇవ్వంపల్లి గ్రామానికి చెందిన కత్తుల రవి తేజేశ్వర రెడ్డి (8) పిడుగుపడి గురువారం మృతిచెందాడు. మృతుని రంప చోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. సదరు సంఘటన తెలుసుకున్న ఆమె హుటాహుటీన రంప చోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. సంతాపం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ చిన్నారి పిడుగు పడి మృతి చెందటం కుటుంబానికి తీరని లోటన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. ఒకానొక సమయంలో ఆమె చిన్న బాలుడి మృతదేహం చూసి కన్నీరు పెట్టుకున్నారు. కుటుంబానికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆలాగే అడ్డతీగల మండలం డి.రామవరంలో ఉపాధ్యాయుడు సుమర్ల సద్గుణ రావు పిడుగుపాటుకు మృతి చెందటం పై సంతాపం వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో పిడుగులతో కూడిన వర్షాలు వలన ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఆనే విషయం సంబంధిత అధికారులు చైతన్యం చేయాలని ఆదేశించారు.

అలాగే పిడుగుపాటు వలన స్రృహ కోల్పోయి చికిత్స పొందుతున్న కత్తుల సత్యనారాయణ రెడ్డి (15) ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన్ని ఆమె దగ్గరుండి రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేయించి అంబులెన్స్‌లో ఎక్కించారు. రాజమండ్రి వైద్యులతో చరవాణిలో మాట్లాడి సత్వర వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, రంప చోడవరం తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, రంప చోడవరం ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు పాల్గొన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## విశ్వాసానికి, సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీకలు... మన దేవాలయాలు

●ఆలయాల అభివృద్ధి, ధార్మిక సేవలే లక్ష్యంగా పనిచేయాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



నందివాడ (చైతన్యరథం): మన దేవాలయాలంటే కేవలం రాళ్లు, గోడలు కాదనీ...అవి ప్రజల విశ్వాసానికి, సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీకలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. భగవంతుని సేవకులుగా ధర్మకర్తల కమిటీ సభ్యులు ఆలయాల అభివృద్ధికి నిస్వార్థంగా పనిచేయాలన్నారు. నందివాడ మండలం తమిరిశ గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయాలు, గ్రామంలోని ధర్మ చెరువు మరియు సత్రం ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో బుధవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ముందుగా దేవదాయ శాఖ అధికారులు, వేద పండితులు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులకు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రాము స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయాల ధర్మకర్తల కమిటీ చైర్మన్‌గా తోట నాగాంజనేయులు, సత్రం-ధర్మ చెరువు కమిటీల చైర్మన్‌గా యుగంధర్‌తో పాటు ధర్మకర్తల కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు కూటమి నాయకులు సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ శ్రీ వేణుగోపాలస్వామి, ఆంజనేయస్వామి వారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలనీ ఆకాంక్షించారు. ధర్మకర్తలుగా బాధ్యతలు స్వీకరించిన వారంతా భగవంతుని సేవకులుగా, నిస్వార్థంగా, నిబద్ధతతో ఆలయ అభివృద్ధికి, ధార్మిక కార్యక్రమాలకు పాటుపడాలన్నారు. ధర్మ చెరువు, సత్రం లాంటివి మన పూర్వీకులు ప్రజాసేవ కోసం ఏర్పాటు చేసిన పుణ్యక్షేత్రాలనీ, వాటి పవిత్రతను కాపాడుతూ, భక్తులకు అన్ని సౌకర్యాలు అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో భక్తిభావం పెంపొందించే కార్యక్రమాలు విరివిగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం తరపున ఆలయాల అభివృద్ధికి నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నూతన కమిటీ సభ్యులకు స్వామివార్ల ఆశీస్సులు మెండుగా ఉండాలని ఎమ్మెల్యే రాము అన్నారు.

## అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాల్లో కొత్త ఆశలు నింపిన సీఎం చంద్రబాబు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా బాధిత కుటుంబాల్లో కొత్త ఆశలు నింపిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం నగరం మరియు పరిసర ప్రాంతాల్లో వేలాది కుటుంబాలు అగ్రిగోల్డ్ మోసానికి గురై తీవ్రంగా నష్టపోయాయని ఎమ్మెల్యే వాసు గుర్తుచేశారు. తమ జీవితకాల పొదుపులను పెట్టుబడిగా పెట్టిన మధ్యతరగతి, పేద కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్నాయని అన్నారు. అగ్రిగోల్డ్ వ్యవహారంలో బాధితులకు న్యాయం చేయడానికి ఆరు నెలల్లో స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. బాధితుల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి పరిష్కారం చూపేందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయడం బాధితుల్లో విశ్వాసాన్ని పెంచిందన్నారు. రాష్ట్రంలోనే 11.5 లక్షల మందికి పైగా, దేశంలోని మరో 8 రాష్ట్రాల్లో దాదాపు 20 లక్షల మంది ఈ మోసానికి గురయ్యారని పేర్కొంటూ, ఇంత పెద్ద స్థాయిలో జరిగిన ఆర్థిక మోసంలో గత ప్రభుత్వ హయాంలో సరైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. సీఐడీ అధికారులపైనా ఆరోపణలు రావడం వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం బాధితుల పక్షాన నిలబడి వారి కష్టార్జిత సొమ్ము తిరిగి అందించే దిశగా చిత్తశుద్ధితో పని చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం ప్రాంతంలోని అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు తాను కూడా వారి తరపున నిరంతరం పోరాడుతానని తెలిపారు. "అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాల కన్నీళ్లు తుడవడమే మా ప్రభుత్వ ధ్యేయం... రాజమహేంద్రవరం సహా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## కార్యకర్తలు నాయకులు అందరి కలయికే మహానాడు

●నందిగామ నియోజకవర్గ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపిన మినీ మహానాడు



నందిగామ (చైతన్యరథం): నందిగామ నియోజకవర్గంలో మినీ మహానాడు కార్యక్రమం కార్యకర్తల కోలాహలంతో జరిగింది. మహానాడు కార్యక్రమం అంటే టీడీపీ కార్యకర్తల పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ... నేను స్థానిక ఎమ్మెల్యే భారీ మెజారిటీతో గెలవడానికి కారణం నందిగామ నియోజకవర్గం ప్రజలే టీడీపీలో నాయకులు వస్తు పోతు వుంటారు కానీ శాశ్వతంగా పార్టీని అంటిపెట్టుకుని వుంది కేవలం కార్యకర్తలే. కోటి మంది కుటుంబ సభ్యులు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం. ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక ఎన్నికల్లో మన సత్తా నిరూపిద్దాం. అధికారం వున్నప్పుడు ప్రజా పరిష్కారం చేస్తాం అధికారంలో లేనప్పుడు ప్రజా సమస్యలపై పోరాటమే టీడీపీకి తెలుసు. పార్టీ కూడా కొత్త వారికీ అవకాశాలు కల్పిస్తుంది. ప్రతి కార్యకర్తకి రాజకీయ శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నాం. కార్యకర్తల భద్రతపై కూడా లోకేష్ దృష్టి సాధిస్తున్నారు.

## పల్లెబాట 2.0 మీ కోసం - మీ ఎమ్మెల్యే

●మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పామర్రు ఎమ్మెల్యే వర్ల

●పామర్రు టౌన్‌లో సైకిల్ పర్యటన... ప్రజా సమస్యల తెలుసుకున్న ప్రజాప్రతినిధి

● 24/7 అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు



పామర్రు (చైతన్యరథం): "పల్లెబాట 2.0 మీ కోసం – మీ ఎమ్మెల్యే" అనే కార్యక్రమంలో భాగంగా గురువారం సైకిల్‌పై పర్యటించి పామర్రు టౌన్ వీరాంజనేయ కాలనీలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను త్వరగా, సమర్థవంతంగా పరిష్కరించేందుకు వర్ల కుమార్ రాజా... ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలు సులభంగా చెప్పగలిగేలా 24/7 అందుబాటులో ఉండేలా వాట్సాప్ టోల్ ఫ్రీ నెంబర్ 9908833636ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు స్వయంచాలకంగా రికార్డు అవుతాయి మరియు సంబంధిత అధికారులకు వెంటనే అందుతాయి. "నా నియోజకవర్గ ప్రజల సమస్యలు నా సమస్యలు. పల్లె పల్లెకు, గ్రామ గ్రామానికి చేరుకుని సేవ చేయాలని 'పల్లెబాట 2.0' కార్యక్రమం ద్వారా నిర్ధారిస్తున్నాను. సైకిల్‌పై పర్యటనలో నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు త్వరగా పరిష్కారాలు కల్పిస్తాను" అని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్లు, నీటి సమస్యలు, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి అంశాలపై ప్రధాన దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలు తమ సమస్యలు చెప్పడానికి ఈ వాట్సాప్ నెంబర్ 9908833636కు సంప్రదించవచ్చు అని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేనపార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, AMC చైర్మన్ జన్ను శోభన్‌బాబు, అధికారులు, సీనియర్ నాయకులు, తెలుగుయువత, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

● నూతనంగా ఏర్పడిన ఎన్జీవో ఉమెన్ వింగ్ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సూచన



జగ్గయ్యపేట (చైతన్యరథం): నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన ఎన్జీవో ఉమెన్ వింగ్ కమిటీ సభ్యులు జగ్గయ్యపేటలోని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ హృదయపూర్వకంగా అభినందించారు. ఎన్జీవోలకు మరియు మహిళలకు సంబంధించిన సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించేలా కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. మహిళల అభ్యున్నతి, ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు. ఏపీ ఎన్జీవో బిల్డింగ్‌కు మరమ్మత్తులు మరియు మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని కోరారు. బిల్డింగ్‌లో తలుపులు, కిటికీలు, బోరు మరియు ఇతర మౌలిక వసతుల లోపం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటి అభివృద్ధికి సుమారు రూ.15 లక్షలు అవసరమవుతాయని వివరించారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఉమెన్ వింగ్ కన్వీనర్‌గా ఎన్నికైన బి.ఉషారాణిని, కమిటీ కార్యదర్శి సభ్యురాలిగా ఎన్నికైన కాకాని శ్రీదేవిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్జీవోస్ అధ్యక్షులు ఆరేపల్లి కుమార్, బొమ్మినేని వెంకట్రావు,రాటకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా రుతుపవనాలు... బంగాళాఖాతంలో అల్పపీడనం

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం ఒక్కసారిగా మారబోతోంది. నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది చాలా చురుకుగా కదులుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు, ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు నమోదయ్యే అవకాశముందని విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. విశాఖ వాతావరణ శాఖ అధికారి జగన్నాథ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మే 16 నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్-నికోబార్ దీవుల ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాల పురోగతికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరోవైపు నైరుతి మరియు పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న బలమైన అల్పపీడన ప్రాంతం ప్రస్తుతం అదే ప్రాంతంలో స్థిరంగా కొనసాగుతోందని తెలిపారు. దీని ప్రభావంతో సముద్ర మట్టానికి దాదాపు 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించినట్లు వెల్లడించారు. ఈ అల్పపీడన కేంద్రం నుంచి ఉత్తర తమిళనాడు, రాయలసీమ, ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ మధ్య మహారాష్ట్ర వరకు ద్రోణి విస్తరించిందని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం ప్రాంతాల్లో ఈ రోజు, రేపు, ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే పరిస్థితులు కొనసాగనున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రైతులు, మత్స్యకారులు వాతావరణ హెచ్చరికలను గమనించాలని అధికారులు సూచిస్తున్నారు.



# కూటమి చేస్తున్న అభివృద్ధి చూసే అందరి చూపు టీడీపీ వైపు

**●పార్టీలో చేరేందుకు క్యూ కడుతున్న నేతలు**

**●వైసీపీ నుండి టీడీపీలోకి 100 మంది పైగా మైనారిటీ నేతలు**

**●కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఎన్టీఆర్ భవన్ పార్లమెంట్ కార్యాలయంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుండి 100 మంది మైనారిటీ నాయకులు వైసీపీ పార్టీని వీడు టీడీపీ కండువా కప్పుకోవడం జరిగింది. కూటమి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరడం శుభ పరిణామం అని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న అన్నారు. మైనారిటీల పక్షపాతి మైనారిటీల పెద్దదిక్కు ఈ రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం ఆలోచించేది కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమే అని నాయుడు నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా అన్నారు. వైసీపీ నుండి టీడీపీలోకి వచ్చిన నేతలను ఎంపీ చిన్ని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. పార్టీలో చేరేందుకు వివిధ పార్టీల నుండి ఇప్పటికే ఎంతోమంది ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని చూసి ఇంతమంది ఒక్కసారిగా పార్టీలో చేరాలనుకోవడం శుభపరిణామం అని ఎంపీ శివనాథ్ తెలియజేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేస్తున్నామని గ్రూపు రాజకీయాలకు ఎలాంటి అవకాశం లేదు అని తెలియపరిచారు. పార్టీ అభివృద్ధి ప్రభుత్వ పనితీరు చూసే ఇతర పార్టీ నుండి స్వచ్ఛందంగా టీడీపీ వైపు నేతలతో చూస్తున్నారని ఎంపీ వ్యాఖ్యానించారు.

**45 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరేలా ఇళ్ల పట్టాల పంపిణీ**

జీవో 30 ప్రకారం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని త్వరలో చేపడతామని సుమారు 45 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరాలని చర్యలు ముమ్మరం చేసినట్లు ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాలు చేపట్టేలా కార్యచరణ రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. విజయవాడ నగరానికి సంబంధించిన అనేక విషయాలు సమస్యలపై ముఖ్యమంత్రి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ప్రభుత్వం కూడా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సాధించిందని ఎంపీ అన్నారు.

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు విద్యానగర్ 1వ లైన్ నందు నిర్వహించిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 31వ హనుమాన్ జయంతి మహోత్సవములకు గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అలాగే మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.

# శాశ్వత తాగునీటి పరిష్కారానికి శ్రీకారం



నందిగామ (చైతన్యరథం): పట్టణంలోని రైతుపేట ప్రాంతంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా కీలక అడుగు పడింది. రూ.39 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో చేపట్టనున్న కీసర పంపింగ్ మెయిన్ పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుపేట ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ పనులకు నిధులు మంజూరు చేయించామని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే వివరించారు.

# ఇతర రాష్ట్రాలు ఈర్ష్యపడేలా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న సీఎం

**●సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు**

**●రూ.55 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడటం లేదని, ప్రజల సంతోషానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇతర రాష్ట్రాలు ఈర్ష్య పడేలా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, సంక్షేమం అమల్లో మార్గదర్శిగా నిలుస్తున్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని మూడు వార్డుల్లో రూ.55 లక్షలతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు ప్రత్తిపాటి గురువారం స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. 17వ వార్డులో రూ.26 లక్షలతో, అదే వార్డులో అంకమ్మ తల్లి దేవాలయం వద్ద రూ.17 లక్షలతో, 12వ వార్డులో రూ.8 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లకు, 14వ వార్డులో రూ.4 లక్షలతో నిర్మించే డ్రైన్లకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

**ఏఐ, క్వాంటమ్‌పై అవగాహనతోనే యువత భవిష్యత్‌కు భద్రత**

పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తల నమ్మకం, విశ్వాసం పొందడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయం సాధించారని, రాష్ట్రం స్వల్పకాలంలో రూ.25 లక్షల కోట్లపెట్టుబడులు సాధించడంలో మంత్రి లోకేశ్ ప్రధాన భూమిక పోషించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. యువనాయకుడి నేతృత్వంలోనే ప్రభుత్వం త్వరలో 25 లక్షల ఉద్యోగాల కల్పన హామీని నెరవేర్చబోతోందన్నారు. నిరుద్యోగుల ఆశలు, ఆకాంక్షల సాకారం దిశగా కూటమి ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోందన్నారు. రాష్ట్ర యువత ఏఐ, క్వాంటమ్ వంటి నూతన సాంకేతికాంశాలపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడే వారి భవిష్యత్‌కు మంచి భద్రత ఉంటుందని ప్రత్తిపాటి సూచించారు.

**4 నెలల్లో శ్మశాన వాటికల్లో అత్యాధునిక వసతులు**

పట్టణాభివృద్ధి కోసం మంత్రి నారాయణ రూ.5 కోట్ల నిధులు కేటాయించారని, వాటితో ప్రజల కనీస సౌకర్యాలు తీర్చడంతో పాటు, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్టు ప్రత్తిపాటి చెప్పారు. పట్టణంలోని మూడు ప్రధాన మతాల శ్మశానవాటికల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. మరుభూముల్ని సకల సౌకర్యాలతో అత్యాధునికంగా తీర్చిదిద్దడంతో పాటు, వాటి నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించే బాధ్యతలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

# టీడీపీ అంటే ప్రజల హృదయ స్పందన : ఎమ్మెల్యే నసీర్

**●గుంటూరు తూర్పు నియోజకవర్గ మినీ మహానాడులో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ కేవలం రాజకీయ పార్టీ కాదని ప్రతి వ్యక్తి హృదయ స్పందన అని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకర్గానికి సంబంధించి మహానాడు కార్యక్రమం స్థానిక శ్రీ కన్వెన్షన్‌లో వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ 40-45 సంవత్సరాలుగా దేశంలో నిలకడగా కొనసాగుతున్న ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికీ రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకువస్తూ యువతకు అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు దేశంలో వస్తున్న పెట్టుబడుల్లో దాదాపు 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు రావడం గర్వకారణమని అన్నారు. కార్యకర్తలు పదవులు, గుర్తింపు కోరుకోవడం సహజమని, అభివృద్ధి ప్రయోజనం ప్రతి కార్యకర్త కుటుంబానికీ చేరుతుందని తెలిపారు. కార్యకర్తలకు అవసరమైనప్పుడు పార్టీ అండగా నిలుస్తుందన్నారు. గుంటూరులోనూ రాబోయే రోజుల్లో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని, గుంటూరును అమెరికాలోని ఒక ఆధునిక నగరంలా తీర్చిదిద్దాలనేదే లక్ష్యమని తెలిపారు.

**గుంటూరు తూర్పు రూపురేఖలు మార్చేశాం: ఎమ్మెల్యే నసీర్**

ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్‌తో సూపర్ హిట్ కొట్టాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ వంటి పథకాలు ప్రజల జీవన స్థితిగతులను మార్చే కార్యక్రమాలుగా నిలిచాయన్నారు. వందల కోట్ల రూపాయలతో వీధివీధికీ అభివృద్ధి తోరణాలు కట్టామని, మురుగుతో ముక్కు మూసుకునే కాలనీలను సైతం అద్దంలా మార్చామని తెలిపారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో నందివెలుగు బ్రిడ్జిని పూర్తి చేస్తున్నామని, పీపీపీ మోడ్‌లో మానస సరోవరాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు, ఏపీఐఐసీసీ చైర్మన్ దేగల ప్రభాకర్, భాష్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# “చెప్పింది చేస్తా.. చేసేదే చెప్తా” చెప్పిన విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నా : యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): చెప్పింది చేస్తా.. చేసేదే చెప్తా అని చెప్పిన విధంగా గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామం నుంచి నారయ్య అప్పారావుపేట వరకు రూ.1.12 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన రోడ్డును స్థానిక నాయకులతో కలిసి యార్లగడ్డ ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి రోడ్డును ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మీడియాతో మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా ఈ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో ఉండేదని, కనీసం కార్లు, ట్రాక్టర్లు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొనేదని గుర్తు చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పదేళ్లుగా ఈ రహదారి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిన్న గ్రామం అని వివక్ష చూపకుండా ఎన్ఆర్జీఎస్ నిధులతో రోడ్డును పూర్తి చేశామని తెలిపారు. పొట్టిపాడు గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.4.25 కోట్ల పనులు మంజూరు చేశామని ఆయన వెల్లడించారు. జిల్లా పరిషత్ నిధులతో రూ.25 లక్షల వ్యయంతో మరో రహదారి పనులు త్వరలో ప్రారంభమవుతాయని, వంతెన రైలింగ్ పనులు కూడా చేపడతామని హామీ ఇచ్చారు. చెరువుల తవ్వకాల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొలిసారిగా నెల్లూరుకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

## ఆత్మీయంగా ఆహ్వానం పలికిన జిల్లా నేతలు బీద, చేజెర్ల తదితరులు

నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తొలిసారి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. పల్లా శ్రీనివాసరావుకు టీడీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర,ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఎమ్మెల్యే, చైర్మన్లు ఘన స్వాగతం పలికారు. మహానాడు నిర్వహణ నేపథ్యంలో వివిధ కమిటీలతో పల్లా శ్రీనివాసరావు, బీద రవిచంద్ర భేటీ అయ్యారు. వచ్చే అతిధులకు ఏర్పాటు చేయాల్సిన వసతులు ఇతర సౌకర్యాలపై సుదీర్ఘ చర్చ, కమిటీలకు నేతలు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు అబ్దుల్ అజీజ్,. శివప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గంగోడు నాగేశ్వర రావు, బొమ్మి సురేంద్ర, వేనాటి సతీష్ రెడ్డి, బూదాటి రాధయ్య, వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, చెంచల్ బాబు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.







# సీఎం చంద్రబాబు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## ఎమ్మెల్యే దగుమాటితో కలిసి సమీక్షించిన కలెక్టర్ హిమాంశు శుక్లా

కావలి (చైతన్యరథం): ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తుమ్మలపెంట పర్యటనకు ఎక్కడా లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో ఈనెల 19న సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19న కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించే “మత్స్యకారుల సేవలో” కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, ఇక్కడ నుంచి మత్స్యకారుల బ్యాంకు ఖాతాలకు ఆర్థిక సహాయం నగదును జమ చేస్తారని చెప్పారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. తుమ్మలపెంట వద్ద హెలిప్యాడ్, బహిరంగ సభ, పార్కింగ్, సీఎం కాన్వాయ్ రాకపోకలు, బందోబస్తు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సౌకర్యం, మొదలైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సీఎం బహిరంగ సభ ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారిగా ముఖ్యమంత్రి గారు కావలి నియోజకవర్గానికి విచ్చేస్తున్నారని, ఇది తమ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. సముద్రంలో ప్రాణాలను పణంగా పెట్టి మత్స్యకారులు మత్స్య సంపద సేకరించి జీవనం గడుపుతారని, అటువంటి మత్స్యకారులకు ప్రభుత్వం అండగా తోడుగా ఉంటుందని భరోసా కల్పించేందుకే స్వయంగా ముఖ్యమంత్రి తుమ్మలపెంట గ్రామానికి విచ్చేసి మత్స్యకార సేవలో కార్యక్రమంలో పాల్గొంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రాక కోసం ఈ ప్రాంత మత్స్యకారులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని, సీఎం రాక వాళ్లకు ఒక పండగ రోజుగా భావిస్తూ సీఎం పర్యటన ఏర్పాట్లలో వారు కూడా భాగస్వాములు అవుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. జిల్లా యంత్రాంగం అందరూ సీఎం పర్యటనను విజయవంతం చేసి జిల్లా కలెక్టర్‌కు, తనకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, మత్స్యకారులను ప్రేమతో సీఎం సభకు ఆహ్వానించి, అంతే ప్రేమతో వారిని తిరిగి పంపే వరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఏఎస్పీ సౌజన్య, ఫిషరీస్ జెడి డాక్టర్ శాంతి, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు ఎలీషా, పావని, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, డీపీవో వసుమతి, విద్యుత్ శాఖ ఎస్ఈ రాఘవేంద్రన్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, పోలీసు, రెవెన్యూ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు సభకు భారీగా తరలి రావాలి

## మత్స్యకార కుటుంబాల ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆహ్వానం



కావలి (చైతన్యరథం): ఈనెల 19వ తేదీన కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించనున్న “మత్స్యకార సేవలో” కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయనున్న నేపథ్యంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గ్రామాల్లో పర్యటిస్తూ మత్స్యకార కుటుంబాలను ఆహ్వానిస్తున్నారు. అన్నగారిపాలెం పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరపురం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే, మత్స్యకార కుటుంబాలను స్వయంగా కలుసుకుని సీఎం సభలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి స్వయంగా తుమ్మలపెంటకు రావడం మత్స్యకారులకు శుభపరిణామమని తెలిపారు. ఎమ్మెల్యే స్వయంగా గ్రామానికి వచ్చి ఆహ్వానించడం పట్ల మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. సీఎం సభను విజయవంతం చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# టీడీపీ బలోపేతానికి మరింత చురుకుగా పని చేయాలి

## ముఖ్య నాయకులు, కార్యకర్తలతో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమీక్ష



గిద్దలూరు (చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న మినీ మహానాడు ఏర్పాట్లపై గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి మహానాడు అనేది కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం అని, పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తల త్యాగాలు, కృషి, నిబద్ధతతోనే పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. మహానాడు కార్యక్రమం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే మహత్తర వేదిక అని, ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి మండలం నుంచి కార్యకర్తలు భారీగా పాల్గొనేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల నమ్మకాన్ని మరింత పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, ప్రజలకు మరింత చేరువయ్యే కార్యక్రమాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

# టీడీపీకి మాలేపాటి సేవలు మరువలేనివి

## టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

దగదర్తి (చైతన్యరథం): 44 సంవత్సరాల తెలుగుదేశం పార్టీకి విశేష సేవలందించిన సుబ్బానాయుడు కుటుంబానికి అండగా ఉండటం తమ నైతిన బాధ్యత. అని ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా వైద్య శిబిరం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వైద్య శిబిరం సందర్భంగా మిత్రుడిని స్మరించుకునే అవకాశం దక్కిందన్నారు. మాలేపాటి సుబ్బానాయుడు జయంతి సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి సుబ్బానాయుడు చిత్ర పటానికి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీలో సుధీర్ఘ కాలం రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో సేవలందించిన మాలేపాటి సుబ్బానాయుడు 61వ జయంతిని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఎవరూ ఊహించని విధంగా సుబ్బానాయుడును కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. స్వర్గీయ మాలేపాటి రామానాయుడు హయాం నుంచి దగదర్తి మండలంలో ప్రజల కోసం, తెలుగుదేశం పార్టీ కోసం వారి కుటుంబ సభ్యులు నిరంతరం పనిచేస్తున్నారన్నారు.



దాదాపు ఈ కుటుంబంతో నాకు 35 ఏళ్ల అనుబంధం ఉందన్నారు. సుబ్బానాయుడు, భానుచంద్ర ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉన్నారని, అలాంటి వారిని కోల్పోవడం మనందరి దురదృష్టమని పేర్కొన్నారు. వారి కుటుంబానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, పల్లా శ్రీనివాస్ , జిల్లా నాయకత్వం అండగా ఉందన్నారు. సుబ్బానాయుడు జయంతిని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు ఆర్థోపెడిక్ డాక్టర్ పెంచలయ్య, చిన్నపిల్లల డాక్టర్, న్యూరాలజీ డాక్టర్ వైష్ణవి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేద కుటుంబాల విద్య, వైద్యం కోసం పనిచేస్తామని ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు.

# ఘనంగా బొమ్మనహాల్ టీడీపీ అధ్యక్షుడి ప్రమాణస్వీకారం



బొమ్మనహాళ్ (చైతన్యరథం): మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా కురుబ మల్లెన్న ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై కురుబ మల్లెన్నకు అభినందనలు తెలిపారు. అనంతరం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కూడా పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు.



# తాగునీటి సమస్యలపై దృష్టి పెట్టండి

## అధికారులకు కలెక్టర్ రాజకుమారి పిలుపు

నంద్యాల (చైతన్యరథం): వేసవి కాలంలో తాగునీటి సమస్యపై మండల, గ్రామస్థాయి స్పెషల్, సంబంధిత శాఖల అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. గురు వారం కలెక్టరేట్లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ప్రజాభిప్రాయ సర్వేలు, మరుగుదొడ్ల నిర్మాణం, ప్రభుత్వ పథకాల అమలుపై సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నీటి వనరులు, ఓవర్ హెడ్ ట్యాంకులు, బోర్ వెల్స్, పైప్‌లైన్ల పరిస్థితిని తనిఖీ చేయాలన్నారు. ప్రతి మూడో శనివారం నిర్వహించే 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర'లో అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. పీఎంఎవై కింద జిల్లాలో దాదాపు 36వేల ఇళ్లు పూర్తయినా అందులో సుమారు 4,500ఇళ్లకు మరుగు దొడ్లు లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావ డం అభినందనీయమని కలెక్టర్ రాజకుమారి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కళాశాల బాలుర హాస్టల్-1, 2లకు నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల కాంప్లెక్స్‌ను ఆమె ప్రారంభించారు. ది రామ్ కో సిమెంట్?స్ లిమిటెడ్, కొలిమిగుండ్ల యూనిట్ రూ. 14.53 లక్షల వ్యయంతో ఈమరుగుదొడ్ల సముదాయాన్ని నిర్మించినట్లు తెలిపారు. రామ్‌కో సిమెంట్స్ కొలిమిగుండ్ల యూనిట్ హెడ్ మీనాక్షి సుందరం, ప్రెసిడెంట్ రామరాజ్, జనరల్ మేనేజర్ ప్రభాకర్, ఏజీఎం శోభన్‌కుమార్, కార్పొరేట్ సోష్ రెస్పాన్సిబిలిటీ మేనేజర్ శ్రీనాగరాజు, జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారిత అధికారిణి చింతామణి, కళాశాల వసతిగృహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలను దెబ్బతీయడానికి కుట్రలు

## కుడా చైర్మన్ సామిశెట్టి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఎదుట టీడీపీ ఆధ్వర్యంలో నిరసన




కర్నూలు (చైతన్యరథం): మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ బాటలో వైసీపీ నాయకులు ఎస్వీ మోహన్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ప్రయాణిస్తూ ప్రశాంతంగా ఉన్న కర్నూ లు నగరంలో కుట్రలు పన్నుతున్నారని కుడా చైర్మన్ సామిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కలెక్టరేట్ ఎదుట తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి నగరాజుయాదవ్, నగర అధ్యక్షుడు కొర కంచి రవి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించి వైసీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనం తరం సోమిశెట్టి మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ కర్నూలు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నార నీ, ఏ రోజూ కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడలేదని, అలాంటి వ్యక్తిపై వైసీపీ నాయ కులు ఆరోపణలు చేయడం తగదని అన్నారు. గతంలో అధికార మదంతో వైసీపీ నాయకులు చేసిన త ప్పులకు నేడు పోలీసులు చర్యలు తీసుకుంటుంటే ఆ పాపాన్ని టీజీ భరత్‌కు అంటగట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. వైసీపీ అ?ధినేత జగన్మోహన్‌రెడ్డి మార్గంలో ఈ నాయకులు ప్రయానిస్తూ కుట్ర రాజకీయాలు చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ తెలు గుదేశం ప్రభుత్వంలో చట్టం తన పని తాను చేసుకపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు అబ్బాస్, కార్పొరేటర్ కురువ పరమేశ్, టూరిజం శాఖ డైరెక్టర్ ముంతాజ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కైపా పద్మలతారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమిశెట్టి నవీన్ పాల్గొన్నారు.



# చురుగ్గా హంద్రీనీవా పనులు

అనంతపురం (చైతన్యరథం): హంద్రీ-నీవా సర్కిల్‌లోని 90 కి.మీ., మదనపల్లె సర్కిల్‌లో 70 కి.మీ. మేర ప్రధాన కాలువ అక్కడక్కడ మట్టి పనులు, ఇతర కాంక్రీటు నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయి. వచ్చే సీజన్ నాటికి ఈ పనులు పూర్తి చేసి రెండు రిజర్వాయర్లకు అక్కడి నుంచి నీవా బ్రాంచి కెనాల్‌ను పూర్తి చేసి చిత్తూరుకు తాగునీరు సరఫరా చేయాలని ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా ప్రధాన కాలువ రెండు ప్యాకేజీలు, అడవిపల్లె నుంచి ప్రారంభమయ్యే నీవా బ్రాంచీ కెనాల్‌ను 120 కి.మీ.ను మూడు ప్యాకేజీలుగా నిర్ణయించారు. ఈ అయిదు ప్యాకేజీలను పూర్తి చేయడానికి రెండు విధానాల్లో ప్రభుత్వానికి నివేదిక పంపించారు.






# మహానాడుకు సిద్ధమవుతున్న టీడీపీ యంత్రాంగం

ఒంగోలు (చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు పండుగకు శ్రేణులు సన్నద్ధమవు తున్నారు. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని ఆపార్టీ మూడు రోజులపాటు మహానాడును నిర్వహిస్తోంది. ఆలోపు అన్ని నియోజకవర్గాలు, జిల్లా లేదా పార్లమెంట్ స్థాయిలో మినీమహానాడులు కూడా ఏర్పాటు చేస్తోంది. ఆ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, స్థానికంగా ప్రజా సమస్యలు, దీర్ఘకాలిక అభివృద్ధి అంశాలపై చర్చించి తీర్మానాలు చేస్తారు. వాటిని పార్టీ మహానాడుకు పంపిస్తారు. ఈసారి కూడా అలాగే చేయాలని అధిష్ఠానం ఆదేశించింది. ఈసారి మహానాడు కార్యక్రమం ఈనెల 27 నుంచి 29 వరకు పొరుగున ఉన్న నెల్లూరు సమీపంలోని ఇఫ్కో సెజ్ భూముల్లో జరగనుంది. ఆ కార్యక్రమానికి జిల్లా నుంచి భారీగానే తెలుగు తమ్ముళు వెళ్లనున్నారు. తొలి రెండు రోజులు జరిగే ప్రతినిధుల సభకు ముఖ్యనేతలు అన్ని నియోజకవర్గాల నుంచి హాజరుకానున్నారు. 29న జరిగే బహిరంగ సభకు వేలాదిగా పార్టీ శ్రేణులు తరలనున్నారు. నెల్లూరు మహానాడుకు ముందుగా రాష్ట్రవ్యా ప్తంగా అన్ని అసెంబ్లీ, పార్లమెంట్‌స్థాయి మినీ మహానాడుల నిర్వహణకు అధిష్ఠానం ఇప్పటికే షెడ్యూల్ ఇచ్చింది. ఆ ప్రకారం ఈనెల 18 నుంచి 20 వరకు మూడు రోజులపాటు ఒక్కో రోజు ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలోనూ, 23 లేదా 24తేదీల్లో పార్లమెంట్ స్థాయిలో నిర్వహిం చాల్సి ఉంది. తదనుగుణంగా స్థానిక నేతలు సన్నాహాలు చేస్తున్నారు. ఎస్ఎన్‌పాడు మినీ మహానాడు నిర్వహణ, నెల్లూరు మహానాడుకు జనసమీకరణపై ఎమ్మెల్యే విజయకుమార్ బుధవారం మండలస్థాయి నేతలతో చర్చించారు. నగరంలోని మంగమూరురోడ్డులోని తన కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 18న ఒంగోలులోని విష్ణుప్రియ ఫంక్షన్ హాలులో నియోజకవర్గ మినీమహానాడును నిర్వహించాలని నిర్ణయించారు. ఇతర నియోజకవర్గాలు, పార్లమెంట్ స్థాయి మినీ మహానాడుల నిర్వహణపై రెండు రోజుల్లో స్పష్టతరానుంది. మరోవైపు నెల్లూరు మహానాడు నిర్వహణకు సంబంధించిన వివిధ కమిటీల్లో జిల్లాకు చెందిన పలువురు నేతలను అధిష్ఠానం నియమించింది. ఆ సభ్యులతో ఇఫ్కోసెజ్‌లోని మహానాడు నిర్వహణ ప్రాంగణంలో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ సమావేశం జరగ్గా జిల్లా నుంచి రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపు నిర్వహణ కమిటీ కన్వీనరైన మంత్రి డాక్టర్ డీఎస్‌బివి స్వామి, ఇతర కమిటీల్లో సభ్యులుగా ఉన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తదితరులు హాజరయ్యారు.







# ఏపీలో ఉబర్ విస్తరణపై చర్చ

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లతో సీఈవో దారా ఖోస్రోషాహి భేటీ

**అమరావతి (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాత రవాణా సేవల సంస్థ ఉబర్ (Uber) గ్లోబల్ సీఈవో దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లతో భేటీ అయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో రాష్ట్రంలో పెట్టుబడులు, సాంకేతిక అభివృద్ధిపై లోతైన చర్చలు జరిగాయి.

**ముఖ్యాంశాలు:**

వైజాగ్ కో-ఎక్స్‌లెన్స్ సెంటర్ విస్తరణ: విశాఖపట్నంలోని ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE)ను మరింత విస్తరించాలని ఉబర్ భావిస్తోంది. ఏపీలో ఉన్న అపారమైన ప్రతిభను (Talent Pool) తమ గ్లోబల్ కార్యకలాపాలకు కీలకంగా వాడుకోవాలనుకుంటోంది.

**అమరావతి క్వాంటం ఎకో సిస్టమ్:** అమరావతిలో అభివృద్ధి చెందుతున్న క్వాంటం టెక్నాలజీ ఎకో సిస్టమ్‌పై ఉబర్ సీఈవో ఆసక్తి కనబరిచారు. అత్యాధునిక లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ అల్గారిథమ్‌ల అభివృద్ధికి ఈ వ్యవస్థను ఉపయోగించుకోవాలని చర్చించారు.

**నైపుణ్యాభివృద్ధి & ఉపాధి:** రాష్ట్ర యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ (Skilling) ఇచ్చి, రవాణా రంగంలో వినూత్న మార్పులు తీసుకురావడంపై చర్చలు జరిగాయి.

**భవిష్యత్తు రవాణా:** పట్టణ రవాణా (Urban Transportation), మొబిలిటీ, టెక్నాలజీ రంగాల్లో వస్తున్న మార్పులను ఏపీలో ఎలా అమలు చేయవచ్చనే అంశంపై బృంద సభ్యులతో మంత్రి లోకేష్ తన ఆలోచనలను పంచుకున్నారు.

**మంత్రి లోకేష్ స్పందన:**

ఈ భేటీపై మంత్రి నారా లోకేష్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ... "ఉబర్ గ్లోబల్ నాయకత్వ బృందంతో గడిపిన సమయం చాలా అద్భుతంగా అనిపించింది. టెక్నాలజీ నుంచి పట్టణ రవాణా భవిష్యత్తు వరకు అనేక అంశాలపై ఆసక్తికరమైన చర్చలు జరిగాయి. ప్రపంచ గ్లోబల్ లీడర్లతో ఇలాంటి ఆలోచనలు పంచుకోవడం ఎల్లప్పుడూ ఒక గొప్ప అనుభూతి" అని పేర్కొన్నారు. ఆయన #ChooseSpeedChooseAP అనే హాష్‌ట్యాగ్‌తో ఏపీ అభివృద్ధిపై తన నిబద్ధతను చాటారు.

# అంబరాన్నంటిన ఉగాది వేడుకలు




**డెలావేర్ వ్యాలీ:** తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ డెలావేర్ వ్యాలీ (టీఏజీడీవీ) ఆధ్వర్యంలో 'శ్రీ పరాభవ' నామ సంవత్సర ఉగాది వేడుకలు డౌనింగ్ టౌన్ హైస్కూల్ ఈస్ట్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. సంస్థ 53 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో వెయ్యి మందికి పైగా హాజరైన ఈ వేడుక అత్యంత చిరస్మరణీయమైనదిగా నిలిచింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సుమారు ఆరు గంటల పాటు నిర్విరామంగా సాగిన ఉత్సవాల్లో శాస్త్రీయ, జానపద, సినీ నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. 'తార ఆర్ట్స్ అకాడమీ' వారి ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. సుప్రసిద్ధ గాయకులు శ్రీకాంత్ సందుగు, మనీషా ఈరబత్తినీల 'బెఫికర' బ్యాండ్ మ్యూజికల్ షో ప్రేక్షకుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.
ఈ కార్యక్రమానికి సాహితీ వింజమూరి, శ్వేత కొమ్మోజీ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఉచిత ప్రవేశం, రుచికరమైన విందు భోజనం టీఏజీడీవీ సేవా నిరతికి అద్దంపట్టాయి. ప్రముఖ ఆస్కార్ అవార్డు గ్రహీత, గీత రచయిత చంద్రబోస్ ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన తన ఆస్కార్ ప్రయాణంలోని మధుర జ్ఞాపకాలను, వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. ప్రేక్షకుల కోరిక మేరకు ఆయన ఆలపించిన గీతాలు, ముఖాముఖి కార్యక్రమం వేడుకలకే హైలైట్‌గా నిలిచాయి. కార్యక్రమానికి సహ-నిర్వాహకులుగా వ్యవహరించిన మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాటా)కు టీఏజీడీవీ ధన్యవాదాలు తెలిపింది. జూన్ 19, 20 తేదీల్లో ఫిలడెల్ఫియాలో జరిగే 'మాటా' రెండో జాతీయ మహాసభలకు మందస్తు శుభాకాంక్షలు తెలియజేసింది.




# ఐటీ జాబ్ కన్నా... అమ్మ, నాన్నలే మిన్న

**ఐఐటీ గోల్డ్ మెడలిస్ట్ వివేక్ శర్మ స్ఫూర్తిదాయక గాథ**

**నేను IIT బాంబేలో కంప్యూటర్ సైన్స్ గోల్డ్ మెడలిస్ట్‌ను. నా బీరువాలో ఇప్పటికీ ఒక ఆఫర్ లెటర్ భద్రంగా ఉంది. అది శాన్‌ఫ్రాన్సిస్కోకు చెందిన ఒక కంపెనీ ఇచ్చిన ఆహ్వానం. ఏడాదికి $240,000 (సుమారు రూ.1.6 కోట్లు) జీతం. ఆ ఉత్తరాన్ని నేను చింపలేదు... కానీ ఆ ఉద్యోగంలో ఎప్పుడూ చేరలేదు.**



నా పేరు వివేక్ శర్మ. వయస్సు 32 ఏళ్లు. ఎవరైనా "ఏం చేస్తారు?" అని అడిగితే, "ఒక చిన్న కిరాణా కొట్టు నడుపుతాను" అని బదులిస్తాను. నా సమాధానం విని చాలా మంది నవ్వుతారు. మరికొందరు ఆశ్చర్యపోతారు. ఎందుకంటే నా గురించి వారికి తెలిసిన ఇంకో నిజం ఒకటుంది.

**ఆరంభం: పేదరికం - కలల ప్రయాణం**

మాది కాన్పూర్‌లోని కిద్వాయ్ నగర్. రెండు గదుల చిన్న రేకుల ఇల్లు. నాన్న రైల్వే క్లర్క్, అమ్మ ట్యూషన్లు చెప్పేది. ఇద్దరి సంపాదన కలిపితే నెలకు రూ.10,000 వచ్చేది.మా నాన్న ఎప్పుడూ ఒకటే చెప్పేవారు: "నాన్నా, నువ్వు ఎంత చదవాలనుకుంటే అంత చదువు. డబ్బు గురించి చింతించకు." నేను కష్టపడి చదివాను. 10వ తరగతిలో 95%, ఇంటర్‌లో 97% సాధించాను. కోటాలో కోచింగ్ కోసం నాన్న తన ప్రావిడెంట్ ఫండ్ డబ్బు తీశారు, అమ్మ తన బంగారు గాజులు అమ్మేసింది. ఆ త్యాగాల ఫలితంగా నాకు IIT బాంబేలో సీటు వచ్చింది. ఆ రోజు మా నాన్న వీధి మొత్తం మిఠాయిలు పంచారు. అమ్మ కళ్ళల్లో నీళ్లు తిరుగుతుండగా, "నా కొడుకు అమెరికా వెళ్తాడు" అని మురిసిపోయింది.

**మలుపు: ఒక కఠినమైన ఛాలెంజ్**

IITలో చదువుతున్నప్పుడే గూగుల్ ఇంటర్న్‌షిప్ చేశాను. వచ్చిన మొదటి స్టైఫండ్‌తో అమ్మకు వాషింగ్ మెషీన్ కొన్నాను. ఫైనలియర్ ముగిసేసరికి అమెరికా కంపెనీలో భారీ జీతంతో ఉద్యోగం వచ్చింది. ఆగస్టు 2016లో నేను విమానం ఎక్కాలి. కానీ విధి మరోలా ఉంది. మార్చి నెలలో నాన్నకు గుండెపోటు వచ్చింది. ఆపరేషన్‌కి రూ.3లక్షలు ఖర్చయ్యాయి. మే నెలలో అమ్మకు రొమ్ము క్యాన్సర్ (స్టేజ్-2) అని తేలింది. ఉన్న డబ్బులన్నీ ఆసుపత్రులపాలయ్యాయి. ఇల్లు తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి.

ఒకవైపు నా చేతిలో ఆఫర్ లెటర్ ఉంది... మరోవైపు ఆసుపత్రి బిల్లులు ఉన్నాయి. విమానం ఎక్కి వెళ్లిపోతే నా కల నెరవేరుతుంది. కానీ వెనుక ఉన్న నా తల్లిదండ్రులను చూసుకునే వారు ఎవరు? ఆ రాత్రి మేడ మీద కూర్చుని ఆకాశంలో వెళ్తున్న విమానాలను చూస్తూ ఆలోచించాను.

మరుసటి రోజు నా వీసా ఇంటర్వ్యూను రద్దు చేసుకున్నాను. కంపెనీకి మెయిల్ ఇచ్చాను: "కుటుంబ ఆరోగ్య కారణాల వల్ల నేను రాలేకపోతున్నాను." స్నేహితులు నన్ను పిచ్చోడు అన్నారు. పెద్ద జీతాన్ని వదులుకున్నందుకు తిట్టారు.

**కిరాణా కొట్టు - కొత్త జీవితం**

కాన్పూర్‌లోనే నెలకు రూ.35వేలు జీతంతో ఒక చిన్న ఉద్యోగంలో చేరాను. పగలు ఆఫీసు, సాయంత్రం ఆసుపత్రి. అమ్మ కీమోథెరపీ వల్ల జుట్టు కోల్పోతుంటే చూసి తట్టుకోలేక పోయేవాడిని. రెండేళ్లు గడిచాక అమ్మ కోలుకుంది, నాన్న ఆరోగ్యం కుదుటపడింది. కానీ మా కంపెనీ మూతపడటంతో నా ఉద్యోగం పోయింది. బెంగళూరు నుంచి రూ.18 లక్షల ప్యాకేజీతో ఆఫర్ వచ్చింది. కానీ నా తల్లిదండ్రులను వదిలి వెళ్లడం నాకు ఇష్టం లేదు. అందుకే నా ఇంటి కిందే ఒక చిన్న షాపు తెరిచాను: "శర్మ జనరల్ స్టోర్."

**విజయం అంటే జీతం కాదు... సంతృప్తి!**

2022లో నేను నేర్పించిన ఒక విద్యార్థి నేషనల్ ఒలింపియాడ్ గెలిచాడు. "IIT గ్రాడ్యుయేట్ కిరాణా కొట్టు నడుపుతూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాడు" అనే వార్త వైరల్ అయ్యింది. అదే సమయంలో పాత అమెరికా కంపెనీ CTO నాకు మెయిల్ చేశారు. వారు ఇండియాలో ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మొదలుపెడుతున్నారని, నన్ను లీడ్ చేయమని అడిగారు.
ఇప్పుడు నా జీవితం ఇలా సాగుతోంది:
ఉదయం: కిరాణా షాపు
మధ్యాహ్నం: పిల్లలకు బోధన
సాయంత్రం: గ్లోబల్ టెక్ టీమ్‌తో పని
పోయిన నెలలో నాన్న 68వ పుట్టినరోజు వేడుక జరిగింది. ఆ రోజు నాన్న కన్నీళ్లతో ఇలా అన్నారు: "నా కొడుకు అమెరికా వెళ్లలేదు... కానీ అవసరమైనప్పుడు నా పక్కనే ఉన్నాడు.
అమ్మ ఒకసారి అడిగింది, "ఆ పాత ఆఫర్ లెటర్ ఇంకా ఎందుకు దాచావు?" అని. "నేను దేన్ని వదిలేసి వచ్చానో గుర్తుంచుకోవడానికి" అన్నాను నవ్వుతూ.
అమ్మ నవ్వి, నువ్వు దేన్ని వదలలేదు వివేక్... నువ్వు నీ బాధ్యతను ఎంచుకున్నావు అంది.
నాకు ఎటువంటి బాధ లేదు. ఎందుకంటే నా తల్లిదండ్రులకు ప్రతిరోజూ ఉదయం కాఫీ నేనే ఇస్తాను. అమ్మ ఆరోగ్యం నేను దగ్గరుండి చూసుకుంటాను. ఈ ఆనందాన్ని ఏ కోటి రూపాయల జీతమూ ఇవ్వలేదు.

# ఆహ్లాదంగా బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశం ప్రారంభం

**హాజరైన భారత ప్రధాని మోదీ, విదేశీ ప్రతినిధులకు కేంద్రమంత్రి సాదర స్వాగతం**



దేశ రాజధానిలో జరుగుతున్న బ్రిక్స్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. బ్రిక్స్ సభ్య దేశాల విదేశాంగ మంత్రులు, పరిశీలక దేశాల ప్రతినిధులను ప్రధాని మోదీ కలిశారు. ఈ సందర్భంగా వారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఉన్నత స్థాయి దౌత్య సమావేశంలో పాల్గొంటున్న సభ్య, భాగస్వామ్య దేశాల మంత్రులు, ప్రతినిధులతో ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోలు దిగారు. గురువారం నుంచి మే 15 వరకు బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశాలకు న్యూఢిల్లీ ఆతిథ్యం ఇస్తోంది. ప్రధాని మోదీ రావడానికి ముందు ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన వివిధ దేశాల విదేశాంగ మంత్రులు, ప్రతినిధులు, అలాగే పరిశీలక దేశాల విదేశాంగ మంత్రులు, ప్రతినిధులకు కేంద్ర మంత్రి జైశంకర్ స్వాగతం పలికారు. ఈ సదస్సుకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి, దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి రోనాల్డ్ లామోలా, బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వీరా, ఇండోనేషియా విదేశాంగ మంత్రి సుగియోనో, ఇథియోపియా మంత్రి గెడియన్ తిమోతేవోస్ హెస్సెబోన్, యూఏఈ విదేశాంగ శాఖ సహాయ మంత్రి ఖలీఫా షహీన్ అల్ మరార్ హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఆర్థిక సహకారం, వాణిజ్యం, అభివృద్ధి, ప్రపంచ, ప్రాంతీయ ప్రాముఖ్యత కలిగిన కీలక అంశాలపై చర్చించనున్నారు. కాగా, ఈ ఏడాది జనవరి 1 నుంచి బ్రిక్స్ కూటమికి భారతదేశం అధ్యక్షత వహిస్తోంది. ఈ కూటమికి భారత్ అధ్యక్షత వహించడం ఇది నాలుగోసారి. అలాగే 2012, 2016, 2021 సంవత్సరాల్లో కూడా బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు భారత్ ఆతిథ్యమిచ్చింది.

# యూపీలో తుపాను బీభత్సం



**దాదాపు 70 మంది మృతి, తీవ్రంగా స్పందించిన సీఎం ఆదిత్యనాథ్, శరవేగంగా సహాయక చర్యలు**

ఉత్తరప్రదేశ్‌లో భారీ తుపాను బీభత్సం సృష్టిస్తోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పిడుగులు, భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున ప్రాణనష్టం సంభవించింది. అందుతున్న సమాచారం ప్రకారం ఇప్పటివరకు దాదాపు 70 మంది మరణించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా పలువురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రయాగ్‌రాజ్, భదోహి, ఫతేపూర్, సోన్‌భద్ర వంటి జిల్లాల్లో చెట్లు, గోడలు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో భారీ నష్టం జరిగింది. ఈ ఘటనల మధ్య బరేలీ జిల్లాలో జరిగిన ఒక సంఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బమియానా గ్రామంలో తుపాను తీవ్రత ఎక్కువగా ఉండటంతో బలమైన గాలులు వీచాయి. ఆ సమయంలో బలమైన గాలుల కారణంగా ఒక రేకుల షెడ్‌తో పాటు ఓ వ్యక్తి కూడా గాలిలోకి ఎగిరిపోయినట్లు వీడియోలో కనిపిస్తోంది. అనంతరం ఆ వ్యక్తి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. అతనిని నన్హేగా గుర్తించారు. ఈ వీడియో చూస్తే తుపాను ఎంత తీవ్రంగా, ప్రమాదకరంగా ఉందో స్పష్టంగా అర్థమవుతోంది. తుపాన్ పరిస్థితిపై స్పందించిన ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బాధితులకు 24 గంటల్లోగా నష్టపరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సహాయక చర్యలను వేగంగా పూర్తి చేసి, ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# సీబీఐ దర్యాప్తు మరింత ముమ్మరం

**డొంకలు కదులుతున్న నీట్ పేపర్ లీక్ వ్యవహారం**

నీట్ 2026 పరీక్షల్లో పేపర్ లీక్ ఘటనపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ) చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న అధికారులు వారిని ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టులో నేడు హాజరుపరిచారు. ఈ పేపర్ లీక్ ఘటనపై గత మంగళవారం కేసు నమోదు చేసిన తర్వాత సీబీఐ అధికారులు దూకుడు పెంచి వీరిని అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నాసిక్(మహారాష్ట్ర)కు చెందిన శుభమ్ ఖైర్నార్, జైపూర్(రాజస్థాన్)కు చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్, వికాస్ బివాల్, గురుగ్రామ్ (హరియాణా)కు చెందిన యశ్ యాదవ్‌లను అరెస్టు చేశారు. ఈ కేసులో భాగంగా సంబంధిత ఇతర వ్యక్తులపైనా సీబీఐ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనను మల్టీస్టేట్ నెట్‌వర్క్‌గా భావిస్తున్న సీబీఐ.. కేసును ఛేదించేందుకు దర్యాప్తు ముమ్మరం చేసింది. విద్యార్థులు, పాఠశాలలు, విద్యాసంస్థల యాజమాన్యాల నుంచి వచ్చే సమాచారం సేకరించడం, వెబ్‌సైట్లు, సోషల్ మీడియా లింక్‌లను పరిశీలించడం తదితర మార్గాల ద్వారా లీక్ వ్యవస్థ పూర్వాపరాలను కనుగొనేందుకు యత్నిస్తున్నారు. అయితే ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.




# బాణా సంచా కర్మాగారంలో భారీ పేలుడు

**ఎనిమిది మంది కార్మికుల మృతి, ఎంపీలో ఎంపీలో ఘోరం**



మధ్యప్రదేశ్ దేవాస్ జిల్లాలో ఘోర విషాదం జరిగింది. జిల్లాలో టోంక్ కలాన్ ప్రాంతంలో బాణాసంచా తయారీ కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందగానే జిల్లా ఉన్నతాధికారులతోపాటు పోలీసులు బాణాంసంచా తయారీ కర్మాగారం వద్దకు చేరుకున్నారు. స్థానికుల సహాయంలో క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భారీ శబ్దంతో ఈ పేలుడు సంభవించిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ పేలుడు దాటికి పరిసర ప్రాంతాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

# ప్రధాని మోదీ ఇలా చెప్పారు...ఢిల్లీ సీఎం అలా అమల్లోకి తెచ్చేశారు!




**ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్**

ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, ఇంధన వినియోగాన్ని నియంత్రించడం లక్ష్యంగా ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగులకు వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రేపటి నుంచే అమల్లోకి వస్తుందని సీఎం రేఖా గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ఈ విధానం వల్ల ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనాల సంఖ్య తగ్గి, కాలుష్య నియంత్రణకు తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**సీఎం కాన్వాయ్‌లో వాహనాల సంఖ్య తగ్గింపు**

ప్రభుత్వ ఖర్చులు తగ్గించడంలో భాగంగా సీఎం కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను నాలుగుకు పరిమితం చేశారు. ఇందులో రెండు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.

**'నా భారతదేశం, నా కర్తవ్యం' ఉద్యమం ప్రారంభం**

పౌరుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో 'నా భారతదేశం, నా కర్తవ్యం' పేరుతో ప్రత్యేక ఉద్యమాన్ని ఢిల్లీ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగనుంది. ఇంధన పొదుపు, ప్రజా రవాణా వినియోగం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యం.

**ప్రతి సోమవారం 'మండే మెట్రో'**

ప్రభుత్వ ఉద్యోగులు, మంత్రులు, ఉన్నతాధికారులు ప్రతి సోమవారం తప్పనిసరిగా ఢిల్లీ మెట్రోలోనే ప్రయాణించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిని 'మండే మెట్రో' పేరుతో ప్రత్యేక కార్యక్రమంగా అమలు చేయనున్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజారవాణా వినియోగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, ట్రాఫిక్ రద్దీ తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది.

**నో వెహికిల్ డే నిర్వహణ..**

సామాన్య ప్రజలు కూడా వారంలో కనీసం ఒక రోజైనా 'నో వెహికిల్ డే' పాటించాలని ప్రభుత్వం సూచించింది. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, సైకిళ్లు, మెట్రో, బస్సులు వంటి పర్యావరణహిత రవాణా మార్గాలను వినియోగించాలని కోరింది.

**ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ పెంపు**

ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను 10 శాతం పెంచుతూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు తెలిపింది.

విదేశీ పర్యటనల రద్దు

ప్రభుత్వ వ్యయ నియంత్రణలో భాగంగా వచ్చే ఏడాది వరకు అన్ని విదేశీ అధికారిక పర్యటనలను పూర్తిగా రద్దు చేశారు. అత్యవసర పరిస్థితులు మినహా విదేశీ ప్రయాణాలకు అనుమతి ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**కొత్త వాహనాల కొనుగోళ్లపై నియంత్రణ**

ప్రభుత్వ శాఖలు వచ్చే ఆరు నెలల వరకు పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేయొద్దని ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైతే ఇప్పటికే ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇది ప్రభుత్వ ఖర్చులను తగ్గించడమే కాకుండా, వనరుల సమర్థ వినియోగానికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

**పర్యావరణ పరిరక్షణపై ఫోకస్..**

ఢిల్లీ ఇప్పటికే వాయు కాలుష్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పర్యావరణ పరిరక్షణకు కీలకంగా మారే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వర్క్ ఫ్రం హోమ్, మెట్రో వినియోగం, నో వెహికిల్ డే వంటి చర్యలతో వాహనాల సంఖ్య తగ్గి కాలుష్యం నియంత్రణలోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

చైతన్యరథం

# అంతర్జాతీయం



# ట్రంప్-జిన్‌పింగ్ భేటీ

## ఇరాన్ అణ్వాయుధాలపై ఉమ్మడి వ్యతిరేకత

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చైనా పర్యటన సందర్భంగా బీజింగ్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ఇరునేతలు పలు కీలకమైన అంశాలపై లోతైన చర్చలు జరిపారు. జిన్‌పింగ్ ఇచ్చిన విందులో ట్రంప్‌తోపాటు అమెరికా ప్రతినిధి బృందం మొత్తం పాల్గొంది. మరుసటిరోజు వైట్‌హౌస్ చేసిన ప్రకటనలో కీలకమైన విషయాలు వెల్లడయ్యాయి. ఇరాన్ అణ్వాయుధాలను కలిగి ఉండకూడదని అమెరికా, చైనా సంయుక్తంగా అంగీకరించాయి. ఇరు దేశాల నేతల మధ్య చర్చలు అత్యంత సానుకూలంగా జరిగాయని వైట్‌హౌస్ వెల్లడించింది. అయితే హర్మూజ్ జలసంధిలో సైనిక బలగాలను మోహరించడాన్ని, అక్కడ ప్రయాణించే ఇంధన నౌకలకు టోల్ వసూలు చేయాలనే ప్రతిపాదనను జిన్‌పింగ్ తీవ్రంగా వ్యతిరేకించారు. అదే సమయంలో హర్మూజ్ మార్గంపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించుకుంటామని, అమెరికానుంచి ఇంధనాన్ని పెద్ద మొత్తంలో కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా స్పష్టం చేసింది. సమావేశం అనంతరం ఇరువురు నేతలు చారిత్రక టెంపుల్ ఆఫ్ హెవెన్‌ను కలిసి సందర్శించారు. సుమారు 600 ఏళ్ల పురాతనమైన ఈ ఆలయం గురించి జిన్‌పింగ్ స్వయంగా



ట్రంప్‌కు వివరించారు. చైనా పరిపాలకులు ఒకప్పుడు దేశ శ్రేయస్సు కోసం, మంచి పంటల కోసం ఈ ఆలయంలో ప్రార్థనలు చేసేవారని తెలిపారు. ఆలయం చాలా ఆకట్టుకుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అమెరికా, చైనా రెండూ గొప్ప దేశాలని, ఇరు దేశాల ప్రజలు గొప్పవారని పొగిడారు. చివరగా జిన్‌పింగ్‌ను, ఆయన సతీమణి పెంగ్ లియాన్‌ను సెప్టెంబర్ 24న వైట్‌హౌస్‌కు రావాలని ట్రంప్ ఆహ్వానించారు.

## హంటా వ్యాక్సిన్‌కు నిధుల తంటా



క్రూజ్ నౌక హెుండియస్‌లో హంటావైరస్ వ్యాపించి ముగ్గురు మృతి చెందిన సంఘటన యావత్ ప్రపంచాన్ని కలవరపెట్టింది. శ్వాసకోశ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ఈ వైరస్‌కు ఇప్పటికీ వ్యాక్సిన్ అందుబాటులో లేదు. అయితే దశాబ్దం క్రితమే వ్యాక్సిన్ అభివృద్ధికి ఆశాజనకమైన ప్రయత్నాలు జరిగాయని, నిధుల కొరత కారణంగా అవి ఆగిపోయాయని ఇప్పుడు వెల్లడైంది. చిలీ శాస్త్రవేత్త మరియా జోస్ బరియా బృందం మనుషులనుంచి మనుషులకు వ్యాపించే ఆండిస్ రకం హంటావైరస్‌పై 2016లో జంతువులపై విజయవంతమైన పరీక్షలు నిర్వహించింది. అయితే హ్యూమన్ ట్రయల్స్ కోసం 7 మిలియన్ డాలర్ల నిధులు అవసరమని అంచనా వేయగా, పలు అంతర్జాతీయ సంస్థలను సంప్రదించినా అవసరమైన నిధులు అందలేదు. తర్వాత వచ్చిన కోవిడ్ మహమ్మారి పరిశోధనలను పూర్తిగా నిలిపివేసింది. 40 రకాలుగా విభజించబడిన హంటావైరస్‌లో మరణాల రేటు 40శాతంగా ఉంది. చిలీలో ఈ ఏడాది 39 కేసులు నమోదయ్యాయి, 13మంది మృతి చెందారు. దక్షిణ అర్జెంటీనాలో 42 కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ కారణంగా ఊపిరితిత్తుల్లో నీరు చేరడంతోపాటు పలు తీవ్రమైన సమస్యలు తలెత్తవచ్చు. ఇప్పుడు నిధులు అందినా వ్యాక్సిన్ అభివృద్ధికి 12నుంచి 24 నెలల సమయం పట్టవచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

## పాకిస్థాన్ ఫతహ్-4 క్రూయిజ్ క్షిపణి పరీక్ష విజయవంతం



పాకిస్థాన్ స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఫతహ్-4 క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. అధునాతన ఏవియానిక్స్, నేవిగేషన్ వ్యవస్థలతో నిర్మించిన ఈ క్షిపణి 750 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదు. పాక్ ఆర్మీకి చెందిన రాకెట్ ఫోర్స్ కమాండ్ ఈ పరీక్షను నిర్వహించింది. సైనిక బలగాల సమర్థతను మరింత పెంపొందించడమే ఈ పరీక్ష ముఖ్య లక్ష్యమని ఆర్మీ వెల్లడించింది. దేశాధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ ఈ విజయాన్ని ప్రశంసించారు. గత నెలలోనే పాక్ రాకెట్ ఫోర్స్ ఫతహ్-2 మిస్సైల్ సిస్టమ్‌ను కూడా పరీక్షించింది. 2025 సెప్టెంబర్‌లో ఫతహ్-4 ట్రైనింగ్ లాంచ్ కూడా విజయవంతంగా నిర్వహించారు. ఒక ఏడాది క్రితం ఫతహ్ సిరీస్‌లోని సర్ఫేస్ టు సర్ఫేస్ క్షిపణిని సైతం పరీక్షించారు. వరుస విజయవంతమైన పరీక్షలతో పాక్ క్షిపణి సామర్థ్యం క్రమంగా పెరుగుతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## హర్మూజ్‌ను దాటిన భారత్‌కు వెళ్తున్న ఇంధన నౌకలు



అమెరికా-ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలోనూ భారత్‌కు వంటగ్యాస్ తరలిస్తున్న రెండు నౌకలు కీలకమైన హర్మూజ్ జలసంధిని విజయవంతంగా దాటాయి. ఖతార్‌లోని రాస్ లఫాన్ పోర్టునుంచి గుజరాత్‌లోని కాండ్లాకు వెళు న్న 'సిమి' ఎల్‌పీజీ నౌక గురువారం ఓమన్ గల్ఫ్‌లోకి ప్రవేశించింది. భద్రతా కారణాల దృష్ట్యా ప్రయాణ సమయంలో తన ట్రాన్స్‌పాండర్‌ను తాత్కాలికంగా స్విచ్ ఆఫ్ చేసినట్టు తెలిసింది. అదేవిధంగా యూఏఈలోని రువాయిస్ రిఫైనరీనుంచి బయలుదేరిన 'ఎన్వీ సన్‌షైన' నౌక సైతం హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటి కర్ణాటకలోని మంగళూరువైపు ప్రయాణిస్తోంది. ఈ నౌక కూడా జలసంధి దాటిన వెంటనే సిగ్నల్స్ నిలిపివేసింది. ప్రపంచ ముడిచమురు, ఎల్‌ఎన్‌జీ రవాణాలో అత్యధిక భాగం హర్మూజ్ మార్గం ద్వారానే జరుగుతుంది. ముఖ్యంగా భారత్‌కు అవసరమైన ఇంధన సరఫరాకు ఈ మార్గం అత్యంత కీలకమైనది. ఇరాన్‌తో శాంతి చర్చలు 'లైఫ్ సపోర్ట్‌పై' ఉన్నాయని, అమెరికా ప్రతిపాదనలపై ఇరాన్ స్పందన అసంతృప్తికరంగా ఉందని ట్రంప్ హెచ్చరించారు.

## ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా కొత్త వ్యూహం

### -ఐఆర్‌జీసీ సమాచారానికి రూ.145 కోట్ల నగదు బహుమతి



అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు స్తబ్ధుగా మారిన నేపథ్యంలో అమెరికా విదేశాంగ శాఖ వినూత్న వ్యూహాన్ని అనుసరించింది. ఐఆర్‌జీసీకి నిధులు సమకూరుస్తున్న బినామీ కంపెనీలు, వ్యక్తులు, ఆర్థిక సంస్థలపై సమాచారం అందించినవారికి రూ.145 కోట్ల వరకు నగదు బహుమతి ఇస్తామని బహిరంగంగా ప్రకటించింది. వాషింగ్టన్ చేసిన శాంతి ప్రతిపాదనలను టెహ్రాన్ అంగీకరించకపోవడంతో ఒప్పందం మరింత జాప్యమవుతోంది. ఈ నేపథ్యంలో ఐఆర్‌జీసీని ఆర్థికంగా నిర్వీర్యం చేయడమే తమ వ్యూహమని అమెరికా స్పష్టం చేసింది. గల్ఫ్ దేశాలపై దాడులకు, అణు కార్యక్రమాలకు నిధులు సమకూర్చుకోకుండా ఇరాన్‌ను అడ్డుకోవడమే చర్యల అసలు లక్ష్యమని అమెరికా వెల్లడించింది.

## మెక్రాన్-నటి స్నేహం: చెంపదెబ్బతో ఫ్రాన్స్ ఫస్ట్ లేడీ ఆగ్రహం



ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌కు ఇరాన్ సంతతికి చెందిన నటి గోల్షిఫ్తే ఫరహానితో స్నేహపూర్వక సంబంధాలున్నాయని తాజాగా విడుదలైన 'యాన్ (ఆల్మోస్ట్) పర్ఫెక్ట్ కపుల్' పుస్తకంలో జర్నలిస్ట్ ఫ్లోరియన్ టార్డిఫ్ వెల్లడించారు. ఇరాన్ పాలనను తీవ్రంగా విమర్శించే ఈ నటికి మెక్రాన్ "మీరు నాకు చాలా అందంగా కనిపిస్తున్నారు" అని సందేశాలు పంపినట్టు రచయిత పేర్కొన్నారు. ఈ సందేశాల విషయం తెలియడంతో మెక్రాన్ సతీమణి బ్రిజట్ ఆయనకు చెంపదెబ్బ కొట్టారని పుస్తకంలో వివరించారు. గతంలో ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి కూడా. అయితే మెక్రాన్ ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు. "నేను ఒక టిష్యూ తీసుకున్నాను, ఒకరికి షేక్ హ్యాండ్ ఇచ్చాను, నా భార్యతో జోక్ చేశాను -ఇవి మా మధ్య సాధారణంగా జరిగేవే. వాటిని తప్పుగా అర్థం చేసుకోవడం సరికాదు" అని వివరణ ఇచ్చారు. ఈ వ్యవహారం చుట్టూ అనవసరంగా కథలు అల్లుతున్నారని మండిపడ్డారు.

## జ్ఞానేశ్వరి డబుల్ ధమాకా



గాంధీనగర్: ఆసియా సీనియర్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో చత్తీస్‌గఢ్ వెయిట్ లిఫ్టర్ జ్ఞానేశ్వరి యాదవ్ (53కి.) రెండు పతకాలు కొల్లగొట్టింది. బుధవారం జరిగిన ఈ పోటీల్లోని స్నాచ్‌లో రజతం, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్‌లో కలిపి మొత్తంగా 194కి., బరువెత్తి కాంస్యం సాధించింది. జిన్‌లాన్ (చైనా-216కి.) స్వర్ణం, హోయ్ హుయెంగ్ (వియత్నాం-195కి) రజతం దక్కించుకున్నారు. మరో భారత లిఫ్టర్ కోమల్ కోహర్ (48కి) కాంస్యం నెగ్గింది. 28 దేశాల నుంచి 178మందిలిఫ్టర్లు ఈ పోటీల్లో పాల్గొంటు న్నారు. ఈ ఏడాది జరిగే కామన్వెల్త్ క్రీడలకు ఈ చాంపియన్‌షిప్ అర్హత పోటీలు కావడం విశేషం.

## పురుషుల జట్టుకు మహిళా ఫీల్డింగ్ కోచ్



లండన్ : ఇంగ్లండ్ మాజీ వికెట్ కీపర్, బ్యాటర్ సారా టేలర్ ఆ దేశ పురుషుల టెస్ట్ జట్టు ఫీల్డింగ్ కోచ్‌గా నియమితురాలైంది. న్యూజిలాండ్‌తో సిరీస్ సందర్భంగా లారా ఆ బాధ్యతలు నిర్వర్తిం చనుందని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు బుధవారం వెల్లడించింది. పురుషుల జట్టుకు కోచ్‌గా నియమితురాలైన తొలి మహిళా క్రికెటర్‌గా టేలర్ చరిత్ర సృష్టించనుంది. 37 ఏళ్ల సారా మూడు ఫార్మాట్లలో 226 మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్‌కు ప్రాతినిధ్యం వహించింది.

## విదేశీ కోచ్‌పై అంత మక్కువేల ?



న్యూఢిల్లీ : కేవలం 17 నెలలకే జూనియర్ హాకీ జట్టు కోచ్ పదవి నుంచి తనను తప్పించడంపై మాజీ గోల్‌కీపర్ శ్రీజేష్ అసంతృప్తి వ్యక్తంచేశాడు. కొద్దికాలంలోనే కోచ్‌గా చక్కటి ఫలితాలు రాబట్టిన తన ను కాదని విదేశీయుడిపై హాకీ ఇండియా (హెచ్‌ఐ) మోజుపడడాన్ని నిలదీశాడు. 2024 పారిస్ ఒలింపిక్స్ తర్వాత ఆటకు శ్రీజేష్ వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. అనంతరం అతడిని హాకీ ఇండియా అదే ఏడాది ఆగస్టులో జూనియర్ జట్టు ప్రధాన కోచ్‌గా నియమించింది. శ్రీజేష్ పదవీకాలం గత డిసెంబరుతో ముగిసింది. అతడి ఆధ్వర్యంలో జూనియర్ జట్టు ఐదు టోర్నమెంట్లలో తలపడింది. అయిదింటి లోనూ పోడియం ఫినిష్ చేసింది. ఇందులో జూనియర్ ప్రపంచ కప్‌లో జట్టు కాంస్యం సొంతం చేసుకుంది. అయితే శ్రీజేష్ ఒప్పందాన్ని పొడిగించని హాకీ ఇండియా కొత్త వ్యక్తిని నియమిం చేందుకు ప్రకటన జారీ చేసింది. దాంతో శ్రీజేష్ ఆగ్రహోదగ్రు డయ్యాడు. కాగా. శ్రీజేష్‌ను 'డెవల్‌పమెంట్ జట్టు' కోచ్ బాధ్యతలు చేపట్టాలని కోరామని అందుకు అతడు నిరాకరించినట్టు హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కే వెల్లడించాడు.

# బోణీ కొట్టిన సింధు, శ్రీకాంత్, లక్ష్య



బ్యాంకాక్ : స్టార్ షట్లర్లు పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్, లక్ష్యసేన్ థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీ లో శుభారంభం చేశారు. బుధవారం జరిగిన మహిళల సింగి ల్స్ తొలి రౌండ్‌లో సింధు 21-9, 21-12తో టంగ్ టాంగ్ (తైపీ)పై వరుస గేముల్లో నెగ్గింది. శ్రీకాంత్ 21-14, 21-15తో లోకీన్ యూ (సింగపూర్)కు షాకివ్వగా, లక్ష్యసేన్ 21-16, 21-17తో జాసన్ (సింగపూర్)పై నెగ్గాడు. ఇతర మ్యాచ్‌ల్లో దేవికా సిహాగ్ 21-19, 13-21, 21-15తో నట్సుకి (జపాన్)పై, మాళవిక 13-21, 26-24, 21-13తో వెన్ ఝూంగ్ (కెనడా)పై గెలుపొంది రెండో రౌండ్‌లో అడుగుపెట్టారు. తన్వీ శర్మ 17-21, 8-21తో అకేచి (జపాన్) చేతిలో, ఉన్నతి 21-11, 17-21, 16-21తో చొచువాంగ్ (థాయ్‌లాండ్) చేతిలో, అన్మోల్ ఖరబ్ 21-19, 13-21, 18-21తో చెన్ యు ఫీ (చైనా) చేతిలో, ఆయుష్ 13-21, 21-17, 4-21తో నరోక (జపాన్) చేతిలో, తరుణ్ 12-21, 16-21తో కోకి వాటనాబే (జపాన్) చేతిలో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించారు. మిక్స్‌డ్ డబుల్స్ బరిలోకి దిగిన జట్లు తొలిరౌండ్‌లోనే ఇంటిబాట పట్టాయి.

# యువ బౌలర్‌కు క్షమాపణలు చెప్పిన విరాట్!



బెంగళూరు: ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దుమ్మురేపుతున్నాడు. బుధవారం రాయ్‌పూర్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ(105 నాటౌట్) సెంచరీతో చెలరేగి బెంగళూరు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని సెంచరీ ధాటికి ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో ఆర్సీబీ పాయింట్స్ టేబుల్‌లో మొదటి స్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ.. కేకేఆర్ అరంగేట్ర పేసర్ హర్ష్ దూబేకు క్షమాపణలు చెప్పాడు. బెంగళూరు ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఆఖరి బంతిని షార్ట్ ఫైన్ లెగ్ దిశగా ఆడిన కోహ్లీ.. పరుగులు తీసే క్రమంలో హర్ష్ దూబేను ఢీకొట్టాడు. సింగిల్ పూర్తి చేసిన వెంటనే.. హర్ష్‌దూబేకు క్షమాపణలు చెప్పాడు. హర్ష్ దూబే సైతం పర్వాలేదంటూ కోహ్లీని హగ్ చేసుకున్నాడు. కోహ్లీ చర్యకు అభిమానులు ఫిదా అవుతున్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం అంటే ఇదేనంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. యువ ప్లేయర్లకు కూడా కోహ్లీ క్షమాపణలు చెప్పాడంటే మాములు విషయం కాదని ప్రశంసిస్తున్నారు. అప్‌కమింగ్ క్రికెటర్లు విరాట్ కోహ్లీని చూసి నేర్చుకోవాలని హితవుపలుకుతున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 192 పరుగులు చేసింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, జోష్ హజెల్ వుడ్, రసిక్ సలామ్ తలో వికెట్ తీశారు. అనంతరం ఆర్సీబీ 19.1 ఓవర్లలో 4 వికెట్లకు 194 పరుగులు చేసి గెలుపొందింది. కోహ్లీతో పాటు దేవదత్ పడిక్కల్(39) రాణించాడు.

## చెఫ్‌గా మారిన సూర్యవంశీ



రాజస్థాన్: ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో బౌలర్లకు నిద్రలేని రాత్రులు గడిపేలా చేశాడు. అతడికి బౌలింగ్ చేయాలంటేనే సీనియర్ బౌలర్లకు సైతం వణుకు పుడుతుం దంటే అతిశయోక్తి కాదు. స్టార్ క్రికెటర్లకు సాధ్యం కానీ రికార్డులను సైతం ఈ 15 ఏళ్ల యువకుడు తన ఖాతాలో వేసుకున్నాడు. మైదానంలో బ్యాటుతో బౌండరీల వర్షం కురిపించే వైభవ్.. అకస్మాత్తుగా చెఫ్‌గా మారాడు. బ్యాటు పట్టే చేతితో గరిట పట్టుకున్నాడు. దీనికి సంబంధించి రాజస్థాన్ రాయల్స్ ఓ సరదా వీడియో షేర్ చేసింది. ఆ వీడియోలో వైభవ్ వంటగదిలో రొట్టెలు(పుల్కాలు) చేస్తూ కనిపించాడు. వైభవ్ ఉత్సాహంగా పిండిని కలిపి రొట్టెలు చేస్తూ కనిపించాడు. తాను చేసిన రొట్టెలను చూపిస్తూ... 'ఈ రొట్టె మా అమ్మ రొట్టెల కంటే గుండ్రంగా ఉంది' అని సందాగా వైభవ్ అన్నాడు. అంతేకాక అతడు రొట్టెలను గరిటపై తిప్పుతున్న క్రమంలో కింద కూడా పడిపోయాయి. అలా రెండు మూడు సార్లు జరగడంతో వైభవ్ చిరునవ్వు చిందించాడు.



## ఆసీస్ టూర్‌కు మహిళల హాకీ జట్టు

న్యూఢిల్లీ : భారత మహిళల హాకీ జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈనెల 21 నుంచి జూన్ మూడు వరకు జరిగే ఈ సిరీస్‌లో భాగంగా ఆతిథ్య జట్టుతో మన మహిళలు నాలుగు మ్యాచ్‌లు ఆడనున్నారు. వచ్చేనెల 15 నుంచి న్యూజిలాండ్ వేదికగా జరిగే కీలకమైన నేషన్స్ కప్ హాకీ టోర్నీకి సన్నాహకంగా ఆసీస్ పర్యటనను ఏర్పాటు చేశారు. కాగా.. ఆస్ట్రేలియాతో తొలి రెండు మ్యాచ్‌లు ఈనెల 26, 27 తేదీల్లో మిగిలిన రెండు 29, 30న జరుగుతాయి.

# కివీస్‌తో టెస్ట్ కోసం ఇంగ్లండ్ జట్టు




ఇంగ్లండ్: స్వదేశంలో న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌లో తలపడేందుకు ఇంగ్లండ్ పురుషుల క్రికెట్ జట్టు సిద్ధమైంది. జూన్ 4 నుంచి లార్డ్స్ వేదికగా తొలి టెస్టు ప్రారం భం కానుంది. ఈ మ్యాచ్ కోసం 15 మంది సభ్యులతో కూడిన తమ జట్టును ఇంగ్లండ్ క్రికెట్ బోరు బుధవారం ప్రకటించింది. జట్టులోకి ఒకేసారి ముగ్గురు కొత్త ఆటగాళ్లను సెలెక్టర్లు ఎంపిక చేశారు. బ్యాటర్ ఎమిలియో గే, ఫాస్ట్ బౌలర్ సోనీ బేకర్, వికెట్ కీపర్ బ్యాటర్ జేమ్స్ రూ తొలిసారి జాతీయ జట్టుకు ఎంపిక య్యారు. ఇదే సమయంలో ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతున్న వైస్ కెప్టెన్ ఓలీ పోప్, ఓపెనర్ జాక్ క్రాలీలపై వేటుపడింది. గాయం కారణంగా దాదాపు 3 నెలలుగా పోటీ క్రికెట్‌కు దూరమైన కెప్టెన్ బెన్ స్టోక్స్ జట్టులోకి తిరిగొచ్చాడు. ఫిబ్రవరిలో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో బంతి బలంగా తగలడంతో స్టోక్స్ దవడ ఎముక విరిగిన సంగతి తెలి సిందే. ఇటీవలే కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో దుర్హాం తరపున స్టోక్స్ బరిలోకి దిగి సత్తా చాటాడు. న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌లో వైస్ కెప్టెన్‌గా స్టార్ బ్యాటర్ హ్యేరీ బ్రూక్ వ్యహరించే అవకాశముంది. బెథెల్, రెహాన్ ఇద్దరూ తమ ఐపీఎల్ 2026 బాధ్యతలను పూర్తి చేసుకున్న తర్వాత తిరిగి జట్టులోకి రావచ్చని ఈసీబీ హామీ ఇచ్చింది. ఐపీఎల్ 2026 మే 31న ముగుస్తుంది. కాగా ఇంగ్లండ్ వర్సెస్ న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ జూన్ 4న ప్రారంభమవుతుంది. అలానే తొలి టెస్టు కోసం ప్రకటించిన జట్టులో జోఫ్రా ఆర్చర్‌కు చోటు దక్కలేదని ఈసీబీ పేర్కొంది. ఆర్చర్ ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్ 2026 ఆడుతున్నప్పటికీ, రెడ్-బాల్ క్రికెట్‌లోకి తిరిగి రావడానికి అతడు ఇంకా పూర్తిగా ఫిట్‌గా లేదని ఈసీబీ భావిస్తోంది.

**ఇంగ్లండ్ జట్టు:**

బెన్ స్టోక్స్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, గస్ అట్కిన్సన్, సోనీ బేకర్, షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బెన్ డకెట్, మాథ్యూ ఫిషర్, ఎమిలియో గే, జేమ్స్ రూ, ఓలీ రాబిన్సన్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్.

చైతన్య రథం
# సినిమా
శుక్రవారం 15 మే 2026 X



## మహంకాళిలో.. బాలీవుడ్ యాక్టర్

టాలీవుడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుండి రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'మహాకాళి' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. 'హను-మాన్'వంటి బిగ్గెస్ట్ హిట్ తర్వాత వస్తున్న సిరీస్‌తో ప్రశాంత్ వర్మ మరోసారి బాక్సాఫీస్‌ను షేక్ చేయడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చింది. బాలీవుడ్ యంగ్ యాక్టర్ రోహిత్ సరాఫ్ 'మహాకాళి' చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్టు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకు సంబంధించి హైదరాబాద్‌లో జరిగిన సుదీర్ఘమైన షూటింగ్ షెడ్యూల్‌ను రోహిత్ సరాఫ్ ఇటీవల పూర్తి చేసుకున్నాడు. సోషియో-ఫాంటసీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తన నటనతో రోహిత్ ప్రేక్షకులను మెప్పిస్తాడని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. దర్శకుడు ప్రశాంత్ వర్మ సృష్టించిన ఈ కాన్సెప్ట్ ఆధారంగా రూపొందుతున్న 'మహాకాళి'లో సీనియర్ నటుడు అక్షయ్‌ఖన్నా, భూమిశెట్టి ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఆర్‌కెడి స్టూడియోస్ బ్యానర్‌పై ఆర్‌కె దుగ్గల్, రివాజ్ దుగ్గల్ నిర్మిస్తున్న చిత్రంపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## కంటతడిపెట్టిన దర్శకుడు



తమిళ స్టార్ హీరో సూర్య నటించిన లేటెస్ట్ చిత్రం 'కరుప్పు' (తెలుగులో వీరభద్రుడు) గురువారం రిలీజ్ కావాల్సి ఉంది. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో రూపొందిన చిత్రం కొన్ని అడ్డంకులవల్ల చివరి నిమిషంలో షోలు క్యాన్సిల్ చేసుకుంది. నిర్మాతలకు సంబంధించిన పాత ఆర్థిక బకాయిలు సెటిల్ కాకపోవడంతో, సినిమా ప్రదర్శన నిలిచిపోయింది.దీనివల్ల ఉదయం మరియు మధ్యాహ్నం షోలు రద్దయ్యాయి. ఇది సూర్య అభిమానులకు తీరని నిరాశను మిగిల్చింది. ఈ క్రమంలో దర్శకుడు ఆర్జే బాలాజీ ఒక ఎమోషనల్ వీడియో మెసేజ్‌ను సోషల్ మీడియాలో రిలీజ్ చేశాడు. 'నేను నిజంగా క్షమాపణలు కోరుతున్నాను. ఇలా జరుగుతుందని నేను ఊహించలేదు. ఇబ్బందులన్నీ త్వరలోనే తొలగిపోయి, ఈరోజు సాయంత్రం 6 గంటలకల్లా సినిమా థియేటర్లలోకి వస్తుందని ఆశిస్తున్నాను' అంటూ ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. దర్శకుడి ఎమోషనల్ వీడియో చూసిన నెటిజన్లు ఆయనకు అండగా నిలుస్తూ సోషల్ మీడియాలో మద్దతు తెలుపుతున్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన చిత్రంలో త్రిష హీరోయిన్. గురువారం సాయంత్రానికైనా 'కరుప్పు' థియేటర్లలోకి వస్తుందో లేదో చూడాలి.

## ఓ రేంజ్‌లో ప్రమోషన్స్



రామ్‌చరణ్ హీరోగా నటించిన లేటెస్ట్ అవైటెడ్ స్పోర్ట్స్ డ్రామా చిత్రమే "పెద్ది". దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఈ బ్లాస్టింగ్ ప్రాజెక్ట్ ఇప్పుడు మరో రెండువారాల్లో థియేటర్స్‌లో సందడి చేయనుంది. అయితే పెద్ది ప్రమోషన్స్ లేవు అనుకుంటూ బాధపడుతున్న ఫ్యాన్స్‌కి కిక్ ఇచ్చేలా టీం తాలూకా ప్లానింగ్ టూర్ ఇపుడు వైరల్‌గా మారింది. ఈ 18 ముంబై ఈవెంట్ మొదలుకొని మొత్తం 8 ఈవెంట్స్‌ని దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో చేస్తున్నట్టుగా ఖరారు చేశారు. 18న ముంబై, 22న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో, 23 భోపాల్, 24 బెంగళూరు, 28 ఢిల్లీ, 30 చెన్నై, 1న విజయనగరం.. ఫైనల్‌గా జూన్ 2న హైదరాబాద్‌లో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్స్‌తో వరుసగా పెద్ది నాన్ స్టాప్ పవర్ ప్లే టూర్‌ని చేసుకోనున్నాడు. మరి వీటిని పర్ఫెక్ట్‌గా ప్లాన్ చేసి సక్సెస్ అయితే మాత్రం భారీ ఓపెనింగ్స్ గ్యారెంటీ అని చెప్పొచ్చు.



## 'జన నాయగన్' విడుదలకు వర్కౌట్స్

చివరి నిమిషంలో విడుదల ఆగిపోయిన 'జన నాయగన్'కు లైన్ క్లియర్ చేసే పనిపై తమిళనాడు సీఎం, అగ్ర కథానాయకుడు విజయ్ దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. 'జన నాయగన్' ప్రస్తుతం రివైజింగ్ కమిటీ దగ్గర ఉన్న విషయం తెలిసిందే. దీని విడుదలకు మార్గం సుగమంచేసే దిశగా అడుగులు పడుతున్నట్టు కోలీవుడ్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇందులోభాగంగానే ఫ్రాన్స్‌లో జరుగుతోన్న కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు వెళ్లిన నిర్మాతను విజయ్ చెన్నైకి రావాలని కోరినట్టు సమాచారం. విజయ్ చివరి చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, సెన్సార్ సర్టిఫికెట్ రానందున విడుదల వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్..ఈఅడ్డంకులను తొలగించి త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకులముందుకు తీసుకురావాలని భావిస్తున్నారట. ఈపనుల కోసమే కేన్స్‌కు వెళ్లిన కేవీఎన్ బ్యానర్ నిర్మాత వెంకట్‌ను అక్కడినుంచి వెనక్కిరావాలని కోరారు. విజయ్ పిలుపుతో నిర్మాత తన పర్యటనను మధ్యలోనే ముగించుకుని చెన్నై బయల్దేరినట్టు తెలుస్తోంది. దీంతో త్వరలోనే 'జన నాయగన్' విడుదల తేదీపై అధికారిక ప్రకటనవచ్చే అవకాశంఉందని సినీవర్గాలు పేర్కొంటున్నాయి. సీఎంగా ఒకవైపు సంచలన నిర్ణయాలు తీసుకుంటోన్న విజయ్.. తన ఆఖరి చిత్రాన్ని వీలైనంత త్వరగా విడుదల చేయాలని ప్రయత్నాలు చేయడంతో ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. దీనిపై నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.

## తారక్.. ఓ గిఫ్ట్‌లాంటోడు!

ఆకాశ వీధిలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఢిల్లీ యాక్టర్ రాహుల్ దేవ్. సింహాద్రి, సీతయ్య, మాస్, అతడు సినిమాలతో సూపర్ పాపులారిటీ సంపాదించాడు. జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి ఆంధ్రావాలా, సింహాద్రి, నరసింహుడు, దమ్ము సినిమాల్లో విలన్‌గా నటించాడు రాహుల్ దేవ్. తారక్ యాక్టింగ్‌పై రాహుల్ దేవ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు అభిమానుల్లో జోష్ నింపుతున్నాయి. తెలుగు యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ మనందరికీ ఓ గిఫ్ట్‌లాంటి వాడని, అతని స్క్రీన్ ప్రజెన్స్ అద్భుతంగా ఉంటుందన్నాడు. ఓ ఇంటర్వ్యూలో రాహుల్ దేవ్ మాట్లాడుతూ.. తారక్ ఎక్స్‌ప్రెషన్స్, సహజత్వం అద్భుతమైన కామిక్ టైమింగ్, ఎనర్జీ ఉన్న బాలీవుడ్ యాక్టర్ గోవిందాను గుర్తుకు తెస్తుంది. చాలామంది సమకాలీన యాక్టర్లలో అరుదైన జీనియస్ లెవల్ టాలెంట్ జూనియర్ ఎన్టీఆర్ సొంతమని ప్రశంసించాడు. రాహుల్ దేవ్ కామెంట్స్ చదివిన తారక్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆర్‌ఆర్‌ఆర్ స్టార్‌పై రాహుల్‌దేవ్ కామెంట్స్‌కు స్వాగతం పలికిన అభిమానులు నెట్టింట తెగ వైరల్ చేస్తున్నారు. పాన్ ఇండియా పాపులారిటీని ఎంజాయ్ చేస్తూనే బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడు తారక్. తెలుగులో చివరగా జాక్ సినిమాలో నటించిన రాహుల్ దేవ్ ప్రస్తుతం రెండు హిందీ సినిమాలతో బిజీగా ఉన్నాడు.



## 'మైసా' గొప్ప ధైర్యాన్నిచ్చింది

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన జీవితంలో అతిపెద్ద భయాన్ని అధిగమించినట్టు చెప్పింది. ఎత్తులంటే చాలా భయపడే రష్మిక -'మైసా' షూటింగ్ కోసం కొచ్చి అడవుల్లో గడిపిన రోజులు తనను పూర్తిగా మార్చేశాయని సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ట్రెక్కింగ్, జలపాతాలు, వర్షాలు, యాక్షన్ ట్రైనింగ్ -అన్నీ సవాళ్లే. అయినా ఒక్కో అడుగు ముందుకు వేసినట్టు పేర్కొంది. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం కోసం డూప్ లేకుండా 80



అడుగుల ఎత్తునుంచి దూకిందని దర్శకుడు ముందే వెల్లడించారు. గాయాలైనా, నొప్పైనా విరామం తీసుకోకుండా సెట్‌పై ఉండటం - రష్మిక ప్రొఫెషనలిజానికి నిదర్శనం. పళం పూరీల ప్రేమనుంచి ఎత్తుల భయాన్ని జయించడం వరకు -కొచ్చి అనుభవాలు తనకు కొత్త శక్తిని ఇచ్చాయని చెప్తోంది రష్మిక.

### విరోష్ జోడీ గ్లోబల్ రికార్డుల వర్షం కురిపిస్తోంది

ఒకవైపు రష్మిక పోస్ట్ వైరల్ అవుతుండగా -భర్త విజయ్ దేవరకొండతో కలిసి చేసిన వాణిజ్య ప్రకటన ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఇన్‌స్టాలో ఏకంగా 9.1 మిలియన్లకు పైగా లైక్స్ సాధించి ప్రపంచంలో అత్యధిక లైక్స్‌పొందిన రెండో ప్రకటనగా నిలిచింది. అంతకుముందు ఈ జాబితాలో మొదటి స్థానంలో కూడా ఇదే జోడీ ఉంది. వారి మరో యాడ్ 11.5 మిలియన్ల లైక్స్, 104 మిలియన్ల వ్యూస్‌తో గ్లోబల్ టాప్‌లో వెలిగిపోతోంది. టాప్ రెండు స్థానాలూ విరోష్ జోడీవే అంటే అభిమానుల క్రేజ్ అర్థమవుతోంది. ప్రస్తుతం వీరిద్దరూ 'రణబాలి' చిత్రంలో కలిసి నటిస్తున్నారు. ఆ సినిమాపై ఎంత అంచనాలు పెట్టుకున్నారో అభిమానులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.